





# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 111 | వెల : 4 | ఆదివారం 06 ఏప్రిల్ 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12





## గచ్చీబౌలి భూమలపై
# దుష్ప్రచారం

- కావాలనే ఫేక్ వీడియోల సృష్టి
- అటవీ జంతువులకు ప్రాణహాని జరగినట్లు చిత్రీకరణ
- ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్5:** హైదరాబాద్ యూని వర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియా నెట్ వర్క్ కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, టీ-జీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కంచె గచ్చిబౌలి లోని సర్వే నెంబర్ 25లో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్‌బీ తో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ-, ప్రైవేటు బిల్డింగ్‌లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ బిల్డింగ్ లను నిర్మించారు. వాటిని నిర్మించే టప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకు వచ్చారు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు కూడా లేవన్నారు. అలాంటప్పుడు అదే సర్వే నెంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందని సమావేశంలో చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు-, లేనివి ఉన్నట్లు-గా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం ప్రభుత్వానికి సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియో ల[...]ర్లకు

వివరాలు 2లో



# తుదిదశకు మావోయిస్టుల ఏరివేత

## - 2026 మార్చినాటికి పూర్తి చేస్తాం: అమిత్ షా

**రాయ్‌పూర్,ఏప్రిల్5:** 2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్టుల నుంచి విడిపిస్తామని మరోసారి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. బస్తర్ పాండు కార్యక్ర మంలో జరిగిన సభలో షా ప్రసంగిస్తూ.. బస్తర్ లో మావోయిజం అంతమయ్యే దశలో ఉందని, వచ్చే ఏడాది నాటికి భారతదేశంలో 'లాల్ ఆతంక్' పట్టు- నుంచి విముక్తి చేయడానికి బీజేపీ ప్రభుత్వం కట్టు-బడి ఉందని ఆయన చెప్పారు.గత మూడు నెలల్లో 521 మంది నక్సల్స్ లొంగిపోయారని, 2024లో మొత్తం 881 మంది నక్సల్స్ లొంగిపోయానని చెప్పారు. లొంగిపోయే వారికి జనజీవన స్రవంతిలోకి తీసుకుంటామని అమిత్ షా హామీ ఇచ్చారు. అదే విధంగా ఆయుధాలు చేతపట్టిన వారు భద్ర త దళాలను ఎదుర్కొంటారని

వివరాలు 2లో

# జగ్జీవన్‌రామ్ సేవలు ఎప్పటికీ అజరామరం

## ఆయన జీవితం అందరికీ ఆదర్శనం : చంద్రబాబునాయుడు



**అమరావతి, ఏప్రిల్5:** సమసమాజ స్థాపన కోసం భారత మాజీ ఉప ప్రధానమంత్రి జగ్జీవన్‌రామ్ ఎంతో కృషిచేశారని, ఆయన సేవలను ఎప్పటికీ మరువలేమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. శనివారం ఎన్టీఆర్ జిల్లాలోని ముప్పాళ్లలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ముప్పాళ్లలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాలొన్నారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పీ4లో 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కింద ఎంపికైన వారిని సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రజావేదికలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఏపీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అందరి ఆలోచనా విధానంలో మార్పు రావాలని సీఎం చంద్రబాబు సూచించారు. సమాజంలో అందరికీ అవకాశాలు కల్పించాలని సీఎం చంద్ర బాబు అన్నారు. మానవ

వివరాలు 2లో



## సమసమాజ దార్శనికుడు బాబుజగ్జీవన్‌రామ్ : కేసీఆర్

**హైదరాబాద్, ఏప్రిల్5:** స్వాతంత్ర్య సమరయోధునిగా, భారత ఉప ప్రధానిగా, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సమ సమాజ దార్శనికుడిగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు మహోన్న తమైనవని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. చిన్ననాటి నుంచే సామాజిక వివక్షను ఎదుర్కొన్న ఆయన, వర్ణ కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని తెలిపారు. దేశ స్వాతంత్ర పోరాటంలో క్రియాశీలకంగా పాల్గొన్న బాబు జగ్జీవన్

వివరాలు 2లో

## టీటీడీ చైర్మన్ బీఆర్‌నాయుడుకు బండిసంజయ్ లేఖ



**కరీంనగర్, ఏప్రిల్5:** కరీంన గర్‌లో టీటీడీ ఆలయ నిర్మాణం కోసం ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని, యుద్ధప్రాతిపదికను పనులు చేయించాలంటూ టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకు కేంద్రమంత్రి బండిసంజయ్ లేఖ రాశారు. దేశవ్యాప్తంగా ధర్మ ప్రచారంతో పాటు హిందూ దేవాలయాల నిర్మాణ అభివృద్ధి టీటీడీ చేస్తున్న కృషి భేష్ అని మెచ్చుకున్నారు. ధూప-దీప నైవేద్యాలకు నోచుకోని అనేక దేవాలయాలను ఆదుకోవడం చాలా గొప్ప

వివరాలు 2లో

# ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టిన వ్యాన్

## - ఐదుగురు మృతి.. పలువురికి గాయాలు




**బెంగళూరు,ఏప్రిల్ 05:** కర్ణా టక రాష్ట్రం కలబురగి జిల్లాలో ఆగి ఉన్న ట్రక్కును ఓ వ్యాను బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోగా.. అనేకమంది గాయాలపాలయ్యారు. కలబు రగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం తెల్లవారుజామున 3:30 గంటల ప్రాంతంలో జిల్లాలోని

వివరాలు 2లో



## హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్ లీజింగ్ క్షీణిస్తోంది:కెటిఆర్

**హైదరాబాద్,ఏప్రిల్5:** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్ లీజింగ్ క్షీణిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. జనవరి - మార్చి త్రైమాసికంలో ఇప్పటి వరకు నమోదైన లావాదేవీల ఆధారంగా రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ 'కొలియర్స్' నివేదికపై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త ఐటీ

వివరాలు 2లో

## రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు
# ప్రోత్సాహం

- పారిశ్రామికవేత్తల చూపు తెలంగాణ వైపు
- పారిశ్రామికవేత్తల సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,ఏప్రిల్5:** రాష్ట్రంలో పరిశ్ర మల ఏర్పాటుకు ఎన్నో అనుకూలతలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇండియా, లాటిన్ అమెరికా, కరేబియన్ ప్రతినిధుల సదస్సులో పార్క్ హయత్ లో పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. వీరితో పాటు శ్రీధర్ బాబు కూడా హాజరయ్యారు. ప్రభుత్వం తరపున పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తున్నామని

వివరాలు 2లో

# మల్కాజిగిరి సమస్యలు పరిష్కరించండి

- మంత్రి శ్రీధర్‌బాబును కోరిన ఈటెల



**హైదరాబాద్,ఏప్రిల్5:** మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో సమస్యలను పరిష్కరించాలని మంత్రి శ్రీధర్‌బాబును.. భాజపా ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును ఈటల రాజేందర్ కలిశారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో తాగునీటి సరఫరా, రోడ్లు సరిగా లేవని, చెరువులు మురికి కూపాలుగా మారాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైడ్రా పేరిట డబ్బులు వసూలు చేస్తున్న బ్లాక్‌మెయిలర్లపై దృష్టి సారించాలని కోరారు. చిన్న దేవాలయాలను కూడా దేవదాయశాఖ పరిధిలోకి తీసుకురావడంతో పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నగరానికి నాలుగు వైపులా డంప్ యార్డులు ఉండాలని.. చెత్తంతా బాలాజీనగర్‌కు పంపిస్తే అక్కడి ప్రజల ఆరోగ్యంపై దుష్ప్రభావం పడుతుందన్నారు. అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని శ్రీధర్‌బాబును కోరారు. సమస్యల పరిష్కారంపై మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారని ఈటల రాజేందర్ తెలిపారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# గచ్చీబౌలి భూమలపై దుష్ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు వివరించారు. వివిధ రంగాల్లో పేరొందిన ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందని అన్నారు. ఏకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యూయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మిర్జా, రవీనా టండన్ లాంటి వాళ్లందరూ ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టు చేసి సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారని సమావేశంలో చర్చ జరిగింది. ఈ భూములపై మొట్ట మొదటగా ఫేక్ వీడియో పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ జా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలిగించి క్షమాపణలు చెప్పారని, కానీ మిగతా ప్రముఖులెవరూ ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని అధికారులు అభిప్రాయపడ్డారు. కంచ గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందని ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఇదే తీరుగా ఇండో పాక్, ఇండో చైనా సరిహద్దుల్లాంటి వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే ప్రమాదముంటుందని చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్ ను మించిన మహమ్మారిలాంటివని ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కం-టె-ంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున కోర్టుకు విజ్ఞప్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏఐ ఫేక్ కంటెంట్ ను పసిగట్టేలా అవసరమైన అధునాతన ఫోరెన్సిక్ హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్ టూల్స్ను సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.వివాదాస్పదమైన హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల కేసులపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై అధికారులను ఆదేశించారు. చెట్లను నరికివేయడంతో అక్కడి వన్యప్రాణులు చెల్లాచెదురయ్యాయంటూ కొందరు ఏఐ వీడియోలు సృష్టించడాన్ని సీఎం తీవ్రంగా పరిగణించారు. దీనిపై విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏఐ ఫేక్ కంటెంట్‌ను పసిగట్టే ఫోరెన్సిక్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌టూల్స్‌ను సమకూర్చుకోవాలన్నారు.

## తుదిదశకు మావోయిస్టుల ఏరివేత

(మొదటి పేజీ తరువాయి)

హెచ్చరించారు. బస్తర్ ఇకపై భయానికి చిహ్నం కాదని, భవిష్యత్తుకు చిహ్నమని అన్నారు. గతంలో రాజకీయ నాయకులు ఈ ప్రాంతాన్ని సందర్శించకుండా, అభివృద్ధిని అడ్డుకున్నారని ఆయన విమర్శించారు. ఇక్కడ నాయకులు ప్రసంగాలు చేయకుండా ఆపేవారు, ముఖ్యమంత్రి వెళ్లవద్దని చెబుతారు, కానీ ఇప్పుడు మేము 50,000 మంది ఆదివాసీ సోదరులు, సోదరీమణులతో రామనవమి, అష్టమిని జరుపుకుంటు-న్నామని ఆయన చెప్పారు. అమిత్ షా పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉపముఖ్యమంత్రి విజయ్ వర్మ షా కూడా హాజరయ్యారు. క్యాబినెట్ మంత్రులు కేదార్ కశ్యప్, రాం విచార్ నేతమ్, బీజేపీ స్టేట్ ప్రెసిడెందట్ కిరణ్ సింగ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముందు అమిత్ షా దంతేవాడలోని మా దంతేశ్వరి ఆలయంలో ప్రార్థనలు చేశారు.

## సమసమాజ దార్శనికుడు బాబుజగ్జీవన్‌రామ్ : కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

రామ్, అనంతర స్వయంపాలనలో కేబినెట్ మంత్రిగా కార్మిక శాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని, టెలి కమ్యూనికేషన్స్, వ్యవసాయం, దేశ రక్షణ వంటి శాఖలకు వారు చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. దేశ ఉప ప్రధానిగా సేవలందించిన వారి సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. వివక్ష రహిత సమాజం కోసం, సామాజిక న్యాయం కోసం వారి సేవలను గుర్తించిన దేశ ప్రజలు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని సమతా దివస్‌గా జరుపుకోవడం, జాతి కోసం వారు చేసిన సేవలకు దర్పణంగా నిలుస్తుందని అన్నారు. వారి కార్యాచరణ నేటికీ ఆదర్శనీయమని, అంటరానితనం అనే దురాచారం, కులం పేరుతో కొనసాగుతున్న సామాజిక వివక్ష సంపూర్ణంగా సమసిపోయే దిశగా మనందరం పని చేసిననాడే, డాక్టర్ బాబు రామ్‌కి ఘనమైన నివాళి అర్పించిన వారమవుతామని కేసీఆర్ తెలిపారు.

## టీటీడీ చైర్మన్ బీఆర్‌నాయుడుకు బండిసంజయ్ లేఖ

(మొదటి పేజీ తరువాయి)

విషయమని కొనియాడారు. ప్రధాని మోదీ మద్దతుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాబోయే రోజుల్లో ఏపీ అభివృద్ధిని చూడబోతున్నామన్నారు. టీటీడీ చైర్మన్ నాయకత్వంలో భక్తులంతా భక్తిభావంతో కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామి ఆశీస్సులను పొందుతున్నారని తెలిపారు. తిరుమలలో చేపట్టిన చర్యలు భక్తుల నుంచి విశేషమైన ప్రశంసలు పొందుతున్నాయని చెప్పారు. కరీంనగర్‌లో చేపట్టిన టీటీడీ ఆలయ నిర్మాణానికి సహకరించాలన్నారు. 2023లోనే కరీంనగర్‌లో టీటీడీ ఆలయ నిర్మాణానికి అనుమతి లభించిందని తెలిపారు. ఇందులో కరీంనగర్ పద్మానగర్‌లో 10 ఎకరాల భూమిని కేటాయించారన్నారు. అదే ఏడాది మే 31న కరీంనగర్‌లోని 10 ఎకరాల స్థలంలో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధుల సమక్షంలో భూమి పూజ కూడా జరిగిందని చెప్పారు.

## 6వేల అప్పుకోసం మహిళ హత్య

**- హత్య కేసును ఛేదించిన పోలీసులు**

**వికారాబాద్,ఏప్రిల్5:** 6 వేల అప్పు తిరిగివ్వలేదని.. ప్రియుడితో కలిసి మహిళను హత్య చేసింది మరో మహిళ. వికారాబాద్ జిల్లాలో మహిళ దారుణ హత్యకు గురైంది. వికారాబాద్ జిల్లా పెద్దేముల్ లో జరిగిన హత్య మిస్టరీని పోలీసులు ఛేదించారు. నిందితులను పట్టు కున్న పోలీసులు.. బొంరాస్పేట్ మండలం చౌదర్పల్లికి చెందిన ఈర్లపల్లి యశోద హత్య కేసును పోలీసులు చేధించారు. పరిగి మండలం రామ్ రెడ్డి పల్లి తండాకు చెందిన అనిత, దోమ మండలం ఉట్పల్లికి చెందిన గోపాల్ హత్య చేసినట్లు- పోలీసులు గుర్తించారు. అనిత, గోపాల్ అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. అనిత గోపాల్ మధ్య కొంతకాలంగా అక్రమ సంబంధం కొనసాగుతున్నట్లు- పోలీసులు తెలిపారు.

## ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టిన వ్యాన్

(మొదటి పేజీ తరువాయి)

నెలోగి క్రాస్ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. సుమారు 10 మంది గాయపడ్డారు.

## రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మంత్రి అన్నారు. వివిధ దేశాల ఉత్పత్తులపై అమెరికా సుంకాలు విధిస్తోందని చెప్పారు. పలు దేశాల పారిశ్రామికవేత్తలు భారత్ వైపు చూస్తున్నారని, పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. తెలంగాణ ఎంఎస్‌ఎంఈలు ప్రపంచస్థాయిలో సత్తా చాటేలా ప్రత్యేక పాలసీ ఉందని పేర్కొన్నారు. జహీరాబాద్ నిమ్జ్ లో పెట్టుబడులకు 6 అంతర్జాతీయ కంపెనీలు ముందుకొచ్చాయని, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రోత్సహించి రైతులను వ్యాపారవేత్తలుగా మార్చుతామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటు-కు తెలంగాణలో ఉన్న అనుకూలతలను వివరించి, ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల అధికార ప్రతినిధులను ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు-కున్న అనుకూలతలు, ప్రభుత్వం తరఫున పారిశ్రామికవేత్తలకు అందించే ప్రోత్సాహకాలను వివరించారు. వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఒక రకంగా మనకు మేలే చేస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టు-బడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపే చూస్తున్నారన్నారు. ఈ పరిణామాన్ని అనుకూలంగా మార్చుకుని ఎక్కువ పెట్టు-బడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. తెలంగాణ ఎంఎస్‌ఎంఈలు ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటేలా ప్రత్యేక పాలసీని తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. జహీరాబాద్ నిమ్జ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు 6 అంతర్జాతీయ స్థాయి సంస్థలు ముందుకొచ్చాయని, వీటిలో మూడు కొరియా కంపెనీలున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు- చేసేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నట్లు- తెలిపారు. ఆగ్రో ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించి అన్నదాతలను వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దుతామని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్‌లది ఫెవికాల్ బంధం

- **అనేక సందర్భాల్లో బట్టబయలైన దోస్తీ**
- **బిజెపి ఎంపి లక్ష్మణ్ ఆరోపణ**

**హైదరాబాద్,ఏప్రిల్5:** తెలంగాణలో బీజేపీ ఒక్కటే ప్రజా సమస్యలపై పోరాటం చేస్తోందని, మిగతా పార్టీలన్నీ కాంగ్రెస్‌తో చేతులు కలిపాయని బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. పార్లమెంట్ వేదికగా ఆయా పార్టీల బంధం బయటపడిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ బయట తిట్టుకుంటూ ఎంఐఎంతో అంతర్గతంగా కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. చెన్నైలో ఆ రెండు పార్టీలూ ఒకే వేదిక పంచుకోవడంతోనే వారి మధ్య బంధం బయటపడిందని విమర్శనాస్త్రాలు సంధించారు. బీజేపీ అన్ని ఎన్నికల్లో విజయం సాధిస్తుండటంతో తమకు పుట్టగతులు ఉండవని కాంగ్రెస్, బీఆర్‌ఎస్ ఏకమవుతున్నాయని మండిపడ్డారు. గ్రాడ్యుయేట్, టీ-చర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ఇద్దరూ కలిసి కుట్రలు చేశారని సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ పోటీ- చేయకుండా పరోక్షంగా మజ్లిస్ గెలిచేందుకు తోడ్పాటు- అందించారని మండిపడ్డారు. ఈ మూడు పార్టీల కుట్రా రాజకీయాలను ప్రజలు తిప్పికొడతారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన అంశం పెద్దగా ప్రయోజనం ఇవ్వకపోవడంతో భాష పేరుతో వైషమ్యాలు సృష్టిస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. దానికి కుట్రదారులుగా సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కేటీ-ఆర్ పనిచేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ-రేసింగ్ విషయంలో ఆరోపణలు చేసి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ఆ అంశాలనే పక్కన పెట్టిందని ధ్వజమెత్తారు. వక్ఫ్ బోర్డు పేరుతో ఏళ్లపాటు- పేదల భూములు దోచుకున్నారని ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు. అలాంటి వారి వల్ల పస్మంద, షియా, బోరా ముస్లిం సమాజాలు ఇంకా పేదరికంలో మగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని పేదరికం నుంచి బయటపడేందుకు ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న పనులకు సహకరించాల్సింది పోయి ఆ పార్టీలన్ని కలిసి వ్యతిరేకించాయని మండిపడ్డారు. కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలతో ముస్లిం ప్రజలను మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. పార్లమెంట్ పాస్ చేసిన వక్ఫ్ బిల్లుపై పేద ముస్లింలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇదో చారిత్రాత్మకమైన బిల్లన్నారు.తెలంగాణలో 77,538 ఎకరాల వక్ఫ్ భూములు ఉంటే ఇప్పుడు 57 వేల ఎకరాలు ఆక్రమణకు గురయ్యాయని అధ్యయనంలో తేలిందని చెప్పుకొచ్చారు. ఎంఐఎం నేతలు వక్ఫ్ ఆస్తులను నోటరీ డాక్యుమెంట్లతో లీజులకు ఇచ్చి దోచుకున్నారనే విషయం సైతం బట్టబయలు అయ్యిందని అన్నారు. నూతన చట్టం అమలైన తర్వాత బడాబాబులు వక్ఫ్ ఆస్తులు ఎలా దోచుకున్నారో తెలుస్తుందని హెచ్చరించారు. ఎంత మంది అడ్డుపడినా ప్రధాని మోదీ ఆధ్వర్యంలో చరిత్రాత్మక వక్ఫ్ బిల్లు ఆమోదం పొందిందని ఎంపీ లక్ష్మణ్ చెప్పుకొచ్చారు.



## జగ్జీవన్‌రామ్ సేవలు ఎప్పటికీ అజరామరం

(మొదటి పేజీ తరువాయి)

పీ4లో భాగంగా 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కింద.. ఏపీలో 20 లక్షల కుటుంబాలను ఎంపిక చేశామని ప్రకటించారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రగామిగా నిలుస్తుందని తెలిపారు. దేశంలో రెండోతరం సంస్కరణలకు శ్రీకారం చుట్టామని అన్నారు. ఏపీ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని చెప్పారు. నాయకుడు దూరదృష్టితో ఆలోచిస్తేనే సమాజం బాగుపడుతుందన్నారు. ఏపీలో సంపద సృష్టించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. సంపద సృష్టించి పేదలకు పంచుతామని అన్నారు. అందరి భవిష్యత్ బాగు కోసమే తమ ఆలోచన అని తెలిపారు. పిల్లలను బాగా చదివిస్తేనే ప్రపంచాన్ని ఏలుతారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అందరి భవిష్యత్ బాగు కోసమే తమ ఆలోచన అని సీఎం చంద్రబాబు తెలిపారు. దేశంలో ఉన్న ఏ వ్యక్తీ పేదరికంలో ఉండకూడదని అన్నారు. దేశంలోనే ఎక్కువ పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. దీపం-2 కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. 30 ఏళ్ల క్రితమే మహిళల కోసం డ్రాక్రా సంఘాలు తీసుకొచ్చానని గుర్తుచేశారు. ఆర్థికంగా పైకి ఎదిగిన వారు.. ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయపడాలని పిలుపునిచ్చారు. అందరికీ సమాన అవకాశాల కోసమే పీ4 విధానమని స్పష్టంచేశారు. గతంలో పీ3 విధానం వల్ల రోడ్లను బాగుచేసుకున్నామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి పోయిందని ఆరోపించారు. తమది మానవతా దృక్పథంతో పనిచేసే ప్రభుత్వమని ఉద్ఘాటించారు. అట్ట డుగున ఉన్నవారికి చేయూత అందించాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం అందజేస్తామని సీఎం చంద్రబాబు మాటిచ్చారు. జనాభా పెరుగుదల అత్యంత ముఖ్యమని చెప్పారు. దేశంలో ఉన్న ఏ వ్యక్తీ పేదరికంలో ఉండకూడదని తెలిపారు.


## హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్ లీజింగ్ క్షీణిస్తోంది:కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

పార్కులను ప్లాన్ చేయడానికి ముందు తొలి త్రైమాసికంలో హైదరాబాద్‌లో ఆఫీస్ లీజింగ్‌లో 41 శాతం క్షీణతను పరిష్కరించాలని సూచించారు. ఈ తిరోగమణం దేశవ్యాప్తంగా జరుగుతున్నదని కాదని పేర్కొన్నారు. బెంగళూరు, చెన్నై, ఢిల్లీ -ఎన్‌సిఆర్, ముంబయి,పూణే వంటి నగరాలు గణనీయమైన వృద్ధిని సాధిస్తుంటే హైదరాబాద్ మాత్రం తిరోగమనంలో ఉందని విమర్శించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆఫీస్ స్పేస్ లీజింగ్‌లో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉండేది అని, ఇప్పుడు క్షీణించడంపై ప్రభుత్వం తన పనితీరు పట్ల ఆత్మపరిశీలన చేసుకుని దిద్దుబాటు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ విధానాలను పునః పరిశీలన చేసుకోవాలని ఈ విషయంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలను తెలుసుకోవాలని సూచించారు. విధ్వంసం విధ్వంసాన్నే సృష్టిస్తుందని, బుల్డోజర్లు ఉద్యోగాలు తీసుకురాలేవు అని, ఆ పనిని ప్రభుత్వ పాలసీలు చేస్తాయని తెలిపారు. కోలుకోలేని నష్టం రాకముందే ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించాలని కోరారు.

## రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యం

- **జపాన్‌లో వారం రోజుల పర్యటన**
- **15నుంచి సిఎం రేవంత్ బృందం పర్యటన ఖరారు**



**హైదరాబాద్,ఏప్రిల్5:** రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు రప్పించడమే లక్ష్యంగా సిఎం రేవంత్‌రెడ్డి మరోమారు విదేశీ పర్యటనకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి జపాన్ టూర్ షెడ్యూల్ దాదాపు ఖరాయ్యింది. ఏప్రిల్ 15వ తేదీ నుంచి సిఎం రేవంత్‌రెడ్డి జపాన్‌లో పర్యటించనున్నారు. ఏప్రిల్ 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు 'ఒకాసా ఎక్స్‌ఫో2025'కు సిఎం రేవంత్ హాజరుకానున్నారు. సిఎం రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఇతర అధికారులు ఈ పర్యటనకు వెళుతున్నారు. సిఎం బృందం ఏయే కంపెనీల ప్రతినిధులతో భేటీ- కావాలన్న దానిపై అధికారులు ప్రణాళికలను రూపొందిస్తున్నారు. దీంతోపాటు- జపాన్‌లో జరిగే పలు ఒప్పందాలపై చర్చించడానికి అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. దాదాపు ఎనిమిది రోజుల పాటు- సిఎం రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటనలో పాల్గొననున్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారిత అభివృద్ధితో పాటు పెట్టు-బడులను రాష్ట్రానికి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటులో సాంకేతిక అభివృద్ధిని అధ్యయనం చేయడంతో పాటు- దాని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారిని కోరే అవకాశం ఉందని అధికారికవర్గాలు తెలిపాయి. మరోవైపు ఒసాకాలో జరిగే 'ఇండస్ట్రియల్ ఎక్స్ పో-2025'లో సిఎం రేవంత్ టీ-మ్ పాల్గొంటుంది. ఈసారి జపాన్ టూర్ వల్ల రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి పెరగడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఈ పెవిలియన్‌ను అన్ని రాష్ట్రాలు సంయుక్తంగా వినియో గించుకుంటూ, ప్రతి రాష్ట్రానికి రోజు వారీగా -టైమ్ స్లాట్ కేటాయించనున్నారు. తెలంగాణకు ప్రత్యేకంగా రెండు రోజుల పాటు అవకాశం లభించింది. ఈ సందర్భంగా తెలంగాణలోని పెట్టుబడి అవకాశాల గురించి అక్కడి పారిశ్రామికవేత్తలకు తెలియజేయనున్నారు. ఈ ఎక్స్ పోకి భారత ప్రధానమంత్రి మోదీ కూడా హాజరుకానున్నారు. కేంద్రం కేటాయించిన పెవిలియన్‌లో తెలంగాణ ప్రభుత్వ స్టాల్‌ను ఏర్పాటు- చేయనున్నారు. ఇది రాష్ట్రానికి పెట్టుబడుల రాబాటలో కీలకంగా మారే అవకాశం ఉంది. ఈ ఏడాది దావోస్ పర్యటనలో పలు కంపెనీలను పెట్టుబడుల నిమిత్తం తెలంగాణకు ముఖ్యమంత్రి ఆహ్వానించిన విషయం తెలిసిందే. జపాన్ పర్యటన తర్వాత జూన్ లేదా జూలైలో సిఎం రేవంత్‌రెడ్డి అమెరికాకు వెళ్లనున్నారు. అక్కడి నుంచి పెట్టుబడులను ఆహ్వానించడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 05** ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ములుగు జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి ఐపిఎస్ ఆదేశాల మేరకు ములుగు డిఎస్పి రవీందర్ ఆధ్వర్యంలో భారతదేశ స్వాతంత్ర సమరయోధులు, స్వతంత్ర భారతదేశ మొదటి ప్రభుత్వంలో కార్మిక శాఖ మాత్యులుగా బాధ్యతలు నిర్వర్తించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ సూపరింటెండెంట్ శ్రీనివాస్, డి సి ఆర్ బి ఎస్ ఐ జగదీష్, ఉమెన్ ఆర్ఎస్ఐ నిర్మల సిబ్బంది పాల్గొన్నారు.

# బండ్లపాడు గుత్తికోయగూడెంలో ఇప్ప పువ్వు సేకరణ పై అవగాహన కార్యక్రమం





**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 05** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం బండ్లపాడు గుత్తి కోయగూడెంలో అటవీశాఖ ఆధ్వర్యంలో శనివారం అడవిలో అగ్ని ప్రమాదాలు నివారణ సేకరణపై ఎఫ్ ఆర్ ఓ డోలి శంకర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు అడవుల్లో మంటలు అంటించరాదని ఒకవేళ అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు అడవిలో దొరికే ఇప్ప పువ్వు ను సేకరించి వాటి నుంచి వివిధ రకాల తిను బండరాలను ఉత్పత్తులు చేయాలని సూచించారు

# భార్య చేతిలో భర్త హతంపై కేసు నమోదు



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 05** భార్య చేతిలో భర్త హతం ఏటూర్ నాగారం మండలంలోని రొయ్యూరు లో జరిగింది స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం భర్త మండవ సమ్మయ్య తరసు మద్యం తాగి గొడవ పడుతున్నాడని విసుగు చెందిన భార్య తీవ్రంగా కొట్టడంతో సమ్మయ్య మృతి చెందాడన్నారు సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకొని పంచనామ నిర్వహించారు దర్యాప్తు చేపట్టారు కాగా శనివారం కేసు నమోదు ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ తెలిపారు

# ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న





**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 05 :**ములుగు జిల్లా జంగాలపల్లి క్రాస్ రోడ్ కి చెందిన ఎమ్డీ. నస్రత్ కి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ ములుగు జిల్లా ఇంఛార్జ్ అచ్చునూరి కిషన్ అధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న'చే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు'ను మంజూరు చేసి, మల్లన్న చేతుల మీదుగా నస్రత్ కూమారుడు ఎమ్డీ హైమద్ పాషా'కి తన కార్యాలయంలో ఇవ్వడం జరిగింది తదనంతరం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశానుసారం అచ్చునూరి కిషన్ లబ్ధిదారురాలు ఎమ్డీ నస్రత్ ఇంటికి వెళ్ళి ఇటీవల మంజూరు అయినా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు'ను ఆమె'కు ఇచ్చారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ పేదవర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ఎంతో, కొంత భరోసా గా ఉంటుందని, అనారోగ్యంతో బాధపడుతు, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ, ఆర్థిక భారం'తో ఇబ్బందిపడ్డ, పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అనేది కొంత భరోసా'గా ఉండడం జరుగుతుంది, కావున బాధితులు ఎవరు ఉన్న ముఖ్యమంత్రి సహాయనిధి'ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సూచించారు, అని కిషన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల ములుగు యందు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్లాల్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా వేడుకలు





**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 05** ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లకు పతి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీష్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల అలంకరించి వారికి నివాళులు అర్పించడం జరిగింది అనంతరము కళాశాల కార్యాలయ సిబ్బంది కళాశాల వైద్య విద్యార్థులు కూడా జగ్జీవన్ రామ్ కు నివాళులు అర్పించడం జరిగింది అనంతరం జరిగిన సమావేశం లో డాక్టర్ జగదీష్ సూపర్డెంట్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు మరువలేనివి అని కొనియాడారు వారు స్వాతంత్ర్య సమరయోధులనిఅలాగే దేశానికి వివిధ రకాల సేవలు అందించారని తెలిపారు . సమానత్వం కొరకు ,దళిత వర్గాల అంటరానితనం నిర్మూలన కొరకు ,విశిష్ట సేవలు అందించారనీ తెలిపారు ఈ సందర్భంగా తెలిపారు . అనంతర ము డాక్టర్ లకుపతి వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని తెలిపారు .దళితులకు సమానత్వం సాధించడానికి ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు జగ్జీవన్ రామ్ భారత స్వాతంత్ర సమరయోధుడు రాజకీయ నాయకుడు వివిధ శాఖలతో మంత్రిగా పనిచేశారని ,ఉప ప్రధానమంత్రిగా కూడా పనిచేశారని ,కేంద్ర వ్యవసాయ మంత్రిగా ఆయన హరిత విప్లవం మరియు భారత వ్యవసాయం యొక్క ఆధునికరణకు గననీయంగా కృషి చేశారని తెలిపారు .ఆయన చూపిన మార్గంలో మనము నడుచుకోవాలని విద్యార్థులకు తెలియజేశారుతెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో తిరుపతయ్య హెల్త్ ఎడ్యుకేటర్ ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులు కార్యాలయ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలి







### గిరిజనులు అమాయక రైతులు అధికారులు అలసత్వం వహించదు - హుస్సేన్ నాయక్

**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 05** పలు రకాల కంపెనీల మొక్కజొన్న విత్తనాలు వేసి నష్టపోయిన గిరిజనులు అందరికీ తక్షణమే నష్టపరిహారం చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. నకిలీ విత్తనాలు పంపిణీ చేసిన కంపెనీలపై రానున్న రోజులలో కేసులు వేస్తామని ఆయన హెచ్చరించారు. శనివారం ఆయన వెంకటాపురం మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్లతో కలిసి సమావేశం నిర్వహించారు. సమావేశంలో హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ అమాయక గిరిజనులను ఆసరుగా చేసుకొని కొన్ని కంపెనీల యజమానులు నకిలీ విత్తనాలు సరఫరా చేసి అన్ని విధాలుగా నష్టం చేశారని, విత్తనాలను పంపిణీ చేసిన కంపెనీ యాజమాన్యాలు నకిలీ విత్తనాలను పంపించేసింది వాస్తవమేనని ఒప్పుకొని నేటి వరకు నష్టపరిహారం చెల్లించుకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గత కొద్ది రోజుల క్రితం పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించిన అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని, ఆదివాసి గిరిజనులు నష్టపోతున్న క్రమంలో జిల్లా యంత్రాంగం ఏ చర్యలు తీసుకుందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన రైతులను వివరాలను సేకరించి తక్షణమే నష్టపరియం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నామమాత్రంగా నష్టపరిహారం చెల్లించకుండా పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ వెంకటాపురం మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతుల వివరాలను సేకరించడం జరిగిందని, విత్తనాలను పంపిణీ చేసిన కంపెనీ యజమానియాలతో పలు దఫాలుగా చర్చలు జరిపి నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పంట నష్టపోయిన రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని పూర్తిస్థాయిలో నష్ట పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్, ఎమ్మార్వో లక్ష్మీ రాజనర్సు , జిల్లా సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్, విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, రైతులు, ఆయా సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను విసిట్ విజిట్ చేయడానికి మిస్వాల్ టీం మే 14న రాబోతున్నది





**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 05 :**ఆ సందర్భంగా పర్యాటకశాఖ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి ఐపీఎస్ జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు జిల్లా పర్యాటక శాఖ అధికారి కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు మరియు జిల్లా అధికారులు తో మిస్ వరల్డ్ బృందం విజిట్ గురించి ఏ ఏ కార్యక్రమాలు చేపట్టాలి వచ్చిన వారికి ఏ విధంగా మన రామప్ప కాకతీయుల ప్రగతిని వాళ్ళకి ఏ విధంగా చూపెట్టాలి సరస్సులో బోటింగ్ కాటేజ్ విజిట్ చేయడం టెంపుల్లో కల్చరల్ ప్రోగ్రామ్ వీటన్నిటికీ సంబంధించి ఏ విధంగా కార్యక్రమాలు చేపట్టాలని పర్యవేక్షించారు కలెక్టర్ పర్యాటకశాఖ ఎండి జిల్లా అధికారులకు ఎవరే పనులు చేయాలో వారందరికీ సూచనలు ఇచ్చారు దీని తర్వాత మళ్లీ హైదరాబాదులో స్మిత సబర్వాల్ మేడం దగ్గర మీటింగ్ తీసుకొని ఫైనలైజ్ చేస్తామని తెలియ జేశారు ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు పురావస్తు శాఖ అధికారులు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు



న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఫేక్ ఫోటోలపై ప్రచారం ఇంత ఆలస్యంగానా రేవంత్

**గచ్చిబౌలి :**అచ్చు తెలుగులో ఒక చక్కటి సామెత ఉంది. సమకాలీన రాజకీయాలకు అతికినట్లుగా ఉంటుంది. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల వివాదం విషయంలో రేవంత్ సర్కారు మీద తప్పుడు ప్రచారం చేసిన వైనం.. నిజాన్ని చెప్పే వేళకు.. అబద్ధం ఊరు మొత్తం తిరిగి వచ్చిన వైనం సంచలనంగా మారింది. "నిజం నిద్ర లేచేసరికి అబద్ధం ఊరు చుట్టి వస్తుందన్న సామెత'కు తగ్గట్లే..కంచె గచ్చిబౌలిలో పదుల కొద్దీ నెమళ్లు.. పెద్ద ఎత్తున జింకలు జేసీబీల ధాటికి పరుగులు తీస్తున్నట్లుగా కలర్ ఫుల్ గ్రాఫిక్స్ లో వైరల్ చేసిన వైనం పెను సంచలనంగా మాటమే కాదు.. రేవంత్ సర్కారుకు కొత్త కష్టాన్ని తీసుకొచ్చింది.నగరీకరణ భారీగా ఉండే కంచె గచ్చిబౌలి (నానక్ రాం గూడలో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్.. అదేనండి ఐఎస్ బికి కూతవేటు దూరంలో)లో ఉన్న 400 ఎకరాల భూమిని చదును చేసి.. వేలం నిర్వహించాలని రేవంత్ సర్కారు భావిస్తే.. దాన్ని దెబ్బ తీసేందుకు పర్యావరణం.. మూగజీవాల పేరుతో చేసిన అసత్య ప్రచారాన్ని సమర్థంగా తిప్పి కొట్టే విషయంలో రేవంత్ సర్కారు అడ్డంగా ఫెయిల్ అయ్యిందని చెప్పాలి. సోషల్ మీడియాలో కొన్ని రాజకీయ



పార్టీలు క్రియేట్ చేసిన కంటెంట్ పెద్ద ఎత్తున వైరల్ చేయటంలో సక్సెస్ అయ్యారు.ఈ తప్పుడు ప్రచారాన్ని ఆదిలోనే అడ్డుకోవాల్సిన రేవంత్ సర్కారు వైఫల్యం చెందిందని చెప్పాలి. ప్రభుత్వాన్ని దెబ్బ తీసేందుకు ఎప్పటికప్పుడు సరికొత్త అస్త్రాల్ని సిద్ధం చేసుకునే రాజకీయ ప్రత్యర్థుల చురుకుదనం.. ప్రభుత్వంలో ఉన్న పార్టీకి.. పార్టీ నేతలకు.. వారి వర్గీయులకు లేకపోవటం ఈ మొత్తం ఎపిసోడ్ లో కీలకాంశంగా చెప్పాలి. దొంగలు పడిన ఆర్నెల్లకు కుక్కలు మొరిగినట్లుగా.. ప్రపంచం మొత్తం తప్పుడు ఫోటోలు వైరల్ అయి.. అబద్ధాన్ని నిజమని పూర్తిగా నమ్మేసి.. కోర్టుల నుంచి కఠిన ఆదేశాలు వచ్చిన తర్వాత కానీ రేవంత్ సర్కారు ఉలిక్కిపడినట్లుగా చెబుతున్నారు.తాజాగా ప్రభుత్వం మూడు ఫోటోల్ని విడుదల చేసింది. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వైరల్ అయిన ఈ ఫేక్ ఫోటోల్లో మూగజీవాలకు 400 ఎకరాల్ని చదును చేసే క్రమంలో ఎంతో నష్టం జరిగిందన్న ప్రచారంలో నిజం లేదని.. ఆ ఫోటోలేవీ వాస్తవాలు కావంటూ ప్రకటన విడుదల చేసింది. ఇదే పని.. ఫేక్ ఫోటోలు వైరల్ అయ్యే టైంలోనే కౌంటర్ ఇచ్చి ఉంటే.. ప్రభుత్వానికి పెను డ్యామేజ్ తప్పేదంటున్నారు. ఏమైనా.. ఫేక్ ఫోటోల్ని వైరల్ చేసే విషయంలో రాజకీయ ప్రత్యర్థులు విజయం సాధిస్తుంటే.. అబద్ధాన్ని అబద్ధమని చెప్పే విషయంలో రేవంత్ సర్కారు ఫెయిల్ కావటం సంచలనంగా మారింది. ఈ తరహా ఉదంతాలు భవిష్యత్ లో రిపీట్ కాకూడదంటే.. రేవంత్ టీం మరింత యాక్టివ్ గా ఉండాల్సిన అవసరం ఉంది. మరేం జరుగుతుందో చూడాలి.

# వైసీపీ కేంద్ర కార్యాలయానికి టులెట్ బోర్డు..




**అమరావతి:**ఏపీ రాజధాని ప్రాంతమైన అమరావతిలోని తాడేపల్లిలో విశాలమైన స్థలంలో నెలకొల్పిన వైసీపీ ముఖ్య కార్యాలయం మొన్నటి వరకు చాలా సందడిగా ఉండేది. దాదాపు 10,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో పలు అంతస్తులతో నిర్మించిన ఈ భవనాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 2019 ఎన్నికల ముందుగానే కట్టించారు. పార్టీ ఆఫీసును ప్రధాన రహదారికి దగ్గరగా నిర్మించిన జగన్, దాని వెనకాల తన నివాసాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పుడు రోడ్డు వైపు ఉన్న వైసీపీ ప్రధాన కార్యాలయం యొక్క గాజులతో చేసిన భవనానికి అద్దెకు ఇవ్వబడును అనే బోర్డు కనబడుతోంది. ఆసక్తి ఉన్నవారు ఈ భవనాన్ని అద్దెకు తీసుకోవచ్చు.వైసీపీ కేంద్ర కార్యాలయానికి అద్దె బోర్డు ఏమిటి? జగన్ రాజకీయ ప్రత్యర్థులు ఆయనను, ఆయన పార్టీని అవహేళన చేసే ప్రయత్నంలో భాగంగానే ఈ భవనానికి అద్దె బోర్డు పెట్టారని కొందరు అనుకున్నారు. కానీ ఇది నిజం. చుట్టూ అద్దాలతో ఎంతో అందంగా నిర్మించిన ఆ భవనానికి జగన్ అండ్ కో నిజంగానే అద్దెకు ఉంది అనే బోర్డును పెట్టేశారు. దీనికి సంబంధించిన స్పష్టమైన ఫోటోలు శనివారం నాటి ముఖ్య మీడియాలో ప్రచురితమయ్యాయి.వైసీపీ కేంద్ర కార్యాలయంగా ఉన్నప్పుడు ఆ భవనం ఎలా ఉండేది? ఇప్పుడు అద్దెకు ఇవ్వడానికి సిద్ధం చేసిన తర్వాత అది ఎలా ఉంది? దానికి ఇప్పుడు అద్దె బోర్డు వేలాడుతున్న దృశ్యాలను చూపే ఫోటోలు మీడియాలో బాగా వ్యాప్తి చెందుతున్నాయి.2019 ఎన్నికల్లో భారీ విజయం సాధించిన వైసీపీ, ఆంధ్రప్రదేశ్‌లోని దాదాపు అన్ని జిల్లాల్లో ప్రభుత్వ స్థలాలను తమకు తాము కేటాయించుకుని పార్టీ కార్యాలయాలను నిర్మించుకుంది. అయితే 2024 ఎన్నికల్లో ఘోరమైన ఓటమి పాలైన తరువాత ఆ కార్యాలయాలను పట్టించుకునే వారు కరువయ్యారు. ఈ నేపథ్యంలో చాలా భవనాల ముందు అద్దెకు ఉంది అనే బోర్డులు పెట్టారని వార్తలు వచ్చాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఏకంగా వైసీపీ ముఖ్య కార్యాలయానికే అద్దె బోర్డు వేలాడటం నిజంగా ఆసక్తిని కలిగిస్తోంది.

ఈ భవనంలోని పార్టీ కేంద్ర కార్యాలయాన్ని జగన్ తన కోసం నిర్మించుకున్న విశాలమైన నివాసంలోని కొంత భాగంలోకి మార్చారట. అందువల్ల ఈ భవనం ఖాళీ కావడంతో దానిని ఇప్పుడు అద్దెకు ఇవ్వడానికి బోర్డు పెట్టారట. ఈ భవనాన్ని ఏ సంస్థ అద్దెకు తీసుకుంటుందో వేచి చూడాలి.

# స్నేహితుల కళ్ల ముందే విషాదం క్రికెట్ ఆడుతూ ప్రాణాలు కోల్పోయిన యువకుడు

**హైదరాబాద్ :**హైదరాబాద్‌లోని ఘట్‌కేసర్ ప్రాంతంలో ఉన్న సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నాడు తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థి ఒకరు ఆడుతూ ఆడుతూ ఒక్కసారిగా కుప్పకూలి గుండె పోటుతో మృతి చెందాడు. ఈ ఘటన తోటి విద్యార్థులను, అధ్యాపకులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.ఖమ్మం జిల్లాకు చెందిన ఆ విద్యార్థి, కళాశాల ఆధ్వర్యంలో జరుగుతున్న టోర్నమెంట్ మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తున్నాడు. ఒకానొక సమయంలో బ్యాట్స్‌మెన్ కొట్టిన బంతిని అందుకోవడంలో అతడు విఫలమయ్యాడు. దీనితో కాస్త నిరాశకు గురైన ఆ విద్యార్థి, ఆ వెంటనే ఒక్కసారిగా మైదానంలోనే కుప్పకూలిపోయాడు. ఇది చూసిన తోటి విద్యార్థులు మొదట ఏమి జరుగుతుందో అర్థం చేసుకోలేకపోయారు.అయితే, అతడు స్పృహ కోల్పోవడంతో వెంటనే స్పందించిన స్నేహితులు, ఇతర విద్యార్థులు హుటాహుటిన అతడిని సమీపంలోని



ఆసుపత్రికి తరలించారు. కానీ, వైద్యులు అతడు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. గుండెపోటు రావడంతోనే అతడు ప్రాణాలు కోల్పోయాడని వైద్యులు తెలిపారు.తమ కళ్ల ముందే తమ సహచరుడు హఠాత్తుగా మృతి చెందడంతో తోటి విద్యార్థులు తీవ్రంగా కుమిలిపోయారు. కళాశాల వాతావరణం ఒక్కసారిగా విషాదఛాయల్లోకి వెళ్లిపోయింది. మృతి చెందిన విద్యార్థి మంచి క్రీడాకారుడని, చదువులోనూ ముందుండేవాడని అతడి స్నేహితులు చెబుతున్నారు. ఆకస్మికంగా తమ మధ్య నుండి అతడు వెళ్లిపోవడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు.ఈ దుర్ఘటన మృతుడి కుటుంబ సభ్యులను, ముఖ్యంగా తల్లిదండ్రులను తీవ్రంగా కలచివేసింది. తమ కళ్ల ముందే ఎదుగుతున్న కుమారుడు ఇలా హఠాత్తుగా మృతి చెందడంతో వారు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ఘటనకు సంబంధించి కళాశాల యాజమాన్యం కూడా విచారం వ్యక్తం చేసింది. మృతుడి కుటుంబానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపింది.యువకుల్లో గుండెపోటు మరణాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఘటన మరింత ఆందోళన కలిగిస్తోంది. సరైన జీవనశైలిని పాటించడం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా గుండెపోటు ప్రమాదాన్ని తగ్గించవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# రీల్ కాదు రియల్ కడప పోలీస్ స్టేషన్ కు వచ్చి తీసుకెళ్లిన అంజాద్ బాషా




**కడప :**రీల్ లో మాత్రమే కనిపించే సీన్ రియల్ సీన్ గా మారిపోయింది. దీనికి సంబంధించిన క్రెడిట్ మొత్తం ఏపీ మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషాకే దక్కుతుంది. అతగాడి రుబాబు ఇప్పుడు పెను సంచలనంగా మారింది. సినిమాల్లో తన వాళ్లను పోలీస్ స్టేషన్ లో ఉంచితే.. పోలీసులకు షాకిచ్చేలా తన వాడిని స్టేషన్ నుంచి తీసుకెళ్లే సీన్లు చాలానే చూసి ఉంటారు. తాజాగా అచ్చు అలాంటి రీల్ సీన్ ను రియల్ గా చేసి చూపించారు. అసలేం జరిగిందంటే?కడప పట్టణంలోని రాజారెడ్డి వీధిలో బద్దాయపల్లెకు చెందిన పలువురు మహిళల వద్ద మహేశ్వర్ రెడ్డి అనే వ్యక్తి రూ. 50 లక్షల వరకు అప్పు తీసుకున్నాడు. తీసుకున్న అప్పును గడిచిన పదమూడేళ్లుగా తిరిగి చెల్లించలేదు. ప్రస్తుతం అతడు అనారోగ్యంతో మంచానికి పరిమితమయ్యాడు. ఈ నేపథ్యంలో ఇటీవల అప్పు ఇచ్చిన మహిళలు మహేశ్వర్ రెడ్డి వద్దకు వెళ్లి.. తాము ఇచ్చిన అప్పు డబ్బుల్ని వెంటనే తిరిగి ఇవ్వాలని కోరారు. దీంతో.. తాను ఇబ్రహీం అనే వ్యక్తికి అప్పు ఇచ్చానని.. అతడు తనకు ఇవ్వటం లేదని చెప్పారు.దీంతో అతడి కోసం మహిళలు గాలింపు మొదలు పెట్టారు. శుక్రవారం అతను పాత బస్టాండ్ వద్ద కనిపించటంతో అతడ్ని నిలదీశారు. వాగ్వాదం అనంతరం అతడికి దేశశుద్ధి చేసి కడప ఒకటో పట్టణ పోలీసులకు అప్పజెప్పారు. నిందితుడు మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషాకు అనుచరుడు. దీంతో.. పోలీస్ స్టేషన్ కు వచ్చిన అంజాద్ బాషా తన మద్దతుదారును స్టేషన్ కు ఎలా తీసుకొస్తారని ప్రశ్నించి.. తనతో అతడ్ని తీసుకెళ్లిపోయారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినా ఆగలేదు.

ఈ విషయం తెలుసుకున్న మహిళలు..

అంజాద్ బాషా ఇంటికి వెళ్లి నిరసన చేపట్టారు. వారితోనూ వాగ్వాదానికి దిగారు అంజాద్ బాషా. స్టేషన్ కు వచ్చి తన వర్గీయుడ్ని బలవంతంగా తీసుకెళ్లినా పోలీసులు చూస్తూ ఉండిపోయారే తప్పించి.. ఎలాంటి చర్యలు తీసుకోకపోవటాన్ని తప్పు పడుతున్నారు. ఈ అంశంపై ఇరు వర్గాలు ఫిర్యాదులు ఇవ్వటంతో.. ఇరువురు మీదా పోలీసులు కేసులు నమోదు చేయటం గమనార్హం. స్టేషన్ కు వచ్చి తన వర్గీయుడ్ని తీసుకెళ్లిపోయిన వైనం కడపలో సంచలనంగా మారింది. పోలీసుల తీరుపైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# ఇప్పుడు పపువా న్యూగినియాలో భూకంపం..

**జపాన్ :** భూమాతకు కోపం వచ్చినట్లుంది. కొద్ది రోజులుగా వేర్వేరు దేశాల్లో వరుస పెట్టి చోటు చేసుకుంటున్న భూకంపాలు భయాందోళనకు గురి చేస్తున్నాయి. మయన్మార్.. థాయ్ లాండ్ లలో చోటు చేసుకున్న తీవ్ర భూకంపం ఆ రెండు దేశాల్లో ఎలాంటి పరిస్థితులకు కారణమైందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రిక్టర్ స్కేల్ మీద 7.7 గా నమోదైన భూకంపం ధాటికి ఒక్క మయన్మార్ లోనే మూడు వేలకు పైగా ప్రజలు మరణించటం తెలిసిందే. వేలాది మంది గాయాల బారిన పడ్డారు. పెద్ద ఎత్తున గల్లంతు కావటం తెలిసిందే.తీవ్ర ఆర్థిక నష్టానికి గురి చేసిన ఈ భూకంపం ధాటికి రెండు దేశాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఆ తర్వాత జపాన్



లోనూ భూకంపం చోటు చేసుకుంది. అయితే.. మయన్మార్.. థాయిలాండ్ తో పోలిస్తే తీవ్రత తక్కువ కావటం.. పెను భూకంపాలు చోటు చేసుకున్నా.. అందుకు తట్టుకునేలా చర్యలు పక్కాగా ఉండటంతో.. భూకంప తీవ్రత పెద్దగా తెలియలేదు.ఇదిలా ఉండగా తాజాగా పశ్చిమ న్యూ బ్రిటన్ ప్రావిన్స్ లోని కింబే పట్టణానికి 194 కిలోమీటర్ల దూరంలో భూకంపం సంభవించినట్లుగా అమెరికా జియోలాజికల్ సర్వే చెబుతోంది. పది కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లుగా గుర్తించారు. దీంతో అమెరికా సునామీ హెచ్చరికల్ని జారీ చేసింది. గత ఏడాది మార్చిలోనూ ఈ దేశంలో భూకంపం చోటు చేసుకుంది. దీని ప్రభావం తాజాగా ఎంతన్న విషయంపై వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

# మావోయిస్టులకు భారీ దెబ్బ 86 మంది నక్సల్స్ లొంగుబాటు



**కొత్తగూడెం జిల్లా :**మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. మార్చి నెలలో 64 మంది మావోయిస్టులు లొంగిపోగా.. తాజాగా 86 మంది పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరంతా మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్‌లో లొంగిపోయారు. నెల రోజుల వ్యవధిలో రెండు సార్లు భారీ సంఖ్యలో సరెండర్లు జరిగాయని ఐజీ తెలిపారు.కాలం చెల్లిన సిద్ధాంతాలను వదిలి జనజీవన స్రవంతిలో కలవాలనే పిలుపునకు తోడు, మావోయిస్టు అగ్ర నాయకుల వేధింపులు, వసూళ్లకు తట్టుకోలేక వీరంతా లొంగిపోయినట్లు ఐజీ పి చంద్రశేఖర్ రెడ్డి వెల్లడించారు. లొంగిపోయిన వారిలో ఏసీఎం నుంచి 4, పార్టీ నుంచి 4, మిగతా వారు రకరకాల సంఘాల మిలీషియా సభ్యులు ఉన్నారని తెలిపారు. జిల్లాకు చెందిన వారు 81 మంది కాగా, ములుగు జిల్లాకు చెందినవారు ఐదుగురు ఉన్నట్లు తెలిపారు.లొంగిపోయిన వారిలో ఏసీఎం సభ్యులకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షలు, పార్టీ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. లక్ష, మిగతా సభ్యులకు రూ. 25 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ఐజీ పి చంద్రశేఖర్ రెడ్డి వెల్లడించారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం నుంచి వచ్చే పునరావాసంతో పాటు అన్ని ప్రోత్సాహకాలు అందేలా చూస్తామని స్పష్టం చేశారు. మావోయిస్టుల లొంగుబాటులో కీలక పాత్ర పోషించిన కొత్తగూడెం, సీఆర్‌పీఎఫ్ పోలీసుల చొరవను అభినందించారు.తెలంగాణ ప్రాంతంలో ఇంకా, 95 మంది వివిధ క్యాడర్?లకు చెందిన మావోయిస్టులు ఉన్నారని చెప్పారు. కాగా, మావోయిస్టులతో శాంతి చర్చల విషయం ప్రభుత్వ నిర్ణయాల మేరకు ఉంటుందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ముందుకు వెళతామని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

# మహిళల ఉచిత బస్సు ప్రయాణం లో కీలక మార్పులు



**అమరావతి:**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లో కీలక మార్పుల చోటు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ 2023 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తరువాత అమలు ప్రక్రియ ప్రారంభి ంచింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకానికి ఆదరణ పెరుగుతోంది. ఇప్పుడు ఏపీ లోనూ ఈ పథకం అమలు దిశగా కసరత్తు జరుగుతోంది. ఇదే సమయంలో పథకం అమలును మరింతగా విస్తరించేలా నిర్ణయాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా మరో కేటగిరీ బస్సుల కు ఈ పథకం అమలు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.రేవంత్ సర్కార్ అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు స్కీం కు ఆదరణ పెరుగుతోంది. లబ్దిదారుల సంఖ్య గణనీయంగా ఉంది. ఇప్పటి వరకు ఈ పథకంలో భాగంగా మహిళలకు సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులతో పాటు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో అమలు చేస్తున్నారు. ఇప్పుడు మెట్రో ఎలక్ట్రిక్ బస్సుల్లో కూడా ఈ పథకం వర్తించేలా అధికారులు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తాజాగా టీజీఆర్టీసీ కొత్తగా మెట్రో ఎలక్ట్రిక్ బస్సులను అందు బాటులోకి తెచ్చింది. మరో 500 బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం ప్రణా ళికలు సిద్ధం చేసింది.ఈ మెట్రో ఎలక్ట్రిక్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వర్తింపు పైన ఇప్పటి వరకు స్పష్టత లేదు. కాగా, ఈ విషయంపై టీజీఎస్ఆర్టీసీ అధికారులు క్లారిటీ ఇచ్చారు. మెట్రో ఎలక్ట్రిక్ బస్సులపై మహాలక్ష్మి ఫ్రీ పథకం వర్తిస్తుందని స్టిక్కర్ల ద్వారా ప్రచారం చేస్తున్నారు. మోడ్రన్ లుక్, కంఫర్ట బుల్ సీటింగ్ తో నాన్ ఏసీ ఎలక్ట్రిక్ మెట్రో బస్సులను టీజీఎస్ఆర్టీసీ ప్రజల సౌకర్యార్థం అందు బాటులోకి తెచ్చినట్లు అధికారులు వివరించారు. సాధారణ బస్సుల కంటే ఎలక్ట్రిక్ బస్సులు చాలా సౌకర్యంగా ఉండటంతో వాటిలో మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం కోసం వీటికి ప్రాధాన్యత ఇచ్చే అవకాశం కనిపిస్తోంది.

# నిరుద్యోగులకు ఎగిరి గంతేసే వార్త.. ఆ ఉద్యోగాలు స్థానికులకే

**హన్మకొండ జిల్లా :**నిరుద్యోగులకు తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుభవార్త చెప్పారు. హన్మకొండ జిల్లాలో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించిన ఆయన ఈ సందర్భంగా ఉద్యోగాల విషయంలో స్థానికులకు సంతోషం కలిగించే వార్తను చెప్పారు.కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ పనులపై మంత్రి సమీక్షపరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన పరకాలలో జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు టెక్స్టైల్ పార్క్ అభివృద్ధి పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించారని తెలిపారు.కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో మంజూరు చేసిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచనలు చేశారు.అంతేకాదు కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో ఉద్యోగాలను స్థానికులకే ఇవ్వాలని దీనికోసం స్కిల్ ట్రైనింగ్ సెంటర్ల ద్వారా నైపుణ్యం కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. అంతేకాదు ప్రస్తుతం కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో నడుస్తున్న యంగ్ వన్, గణేశ ఈకో టెక్సటైల్ కంపెనీల నిర్వహణ గురించి అధికారులను



అడిగి తెలుసుకున్నారు.ఇక వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రికి వివరించారు. పనులు త్వరితగతిన చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. అంతర్గత బిటి రోడ్లు పూర్తయ్యాయని వెల్లడించారు. వాటర్ డ్రైన్, విద్యుత్ సప్లై పనుల టెండర్ ప్రక్రియ పూర్తి అయిందని త్వరలో పనులు మొదలు పెడతారని తెలిపారు.కమ్యూనిటీ హాల్ కూడా ఏర్పాటు చేయాలన్న మంత్రి దుద్దిళ్ళఅంతేకాదు ఆర్ అండ్ ఆర్ కాలనీలో కూడా త్వరలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశుసంవర్ధక శాఖ ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక పాఠశాల పనులు ప్రారంభిస్తామని కలెక్టర్ వెల్లడించారు.

# మిథున్‌రెడ్డి అరెస్టుకు రంగంలోకి సీఐడీ లిస్టులో మరో ఎంపీ



**అమరావతి:**ఏపీ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కూటమి ప్రభుత్వం వైసీపీ ముఖ్య నేతల పై గురి పెట్టింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో అక్రమాలు జరిగాయనే ఆరోపణల పై విచారణలు జరుగుతున్నాయి. ఈ కేసుల్లో పలువురు ముఖ్య నేతల పేర్లు ఉన్నాయి. లిక్కర్ స్కాం పైన విచారణ చేస్తున్న సీఐడీ ఇప్పుడు ఎంపీ మిథున్ రెడ్డి కోసం ఢిల్లీ చేరుకుంది. ఈ కేసులో ఎంపీ మిథున్ రెడ్డి పాత్ర పైన ఆరోపణలు ఉన్నాయి. హైకోర్టు మిథున్ ముందస్తు బెయిల్ పిటీషన్ డిస్మి స్ చేసిన మరుసటి రోజునే సీఐడీ రంగంలోకి దిగటం.. ఢిల్లీలో తాజా పరిణామాలు సంచలనంగా మారుతున్నాయి.మిథున్ కోసం సీఐడీలిక్కర్ కేసులో వైసీపీ లోక్ సభా పక్ష నేత మిథున్ రెడ్డి అరెస్ట్ కు రంగం సిద్దం అయింది. లిక్కర్ స్కాం లో మిథున్ పైన ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో సీఐడీ ఇప్పటికే పలువురిని విచారణ చేసింది.

www.news9-india.com

news9.india News9India_ news9teluguDaily

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఆ దమ్ముందా టీడీపీకి వైవీ సుబ్బారెడ్డి మాస్ సవాల్




**హైదరాబాద్ :**వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్ లో తాము వ్యతిరేకించలేదంటూ తెలుగు తమ్ముళ్లు.. ఆ పార్టీ నేతలు చేస్తున్న ప్రచారంపై స్పందించారు వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి. తాజాగా ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో ఆసక్తికర పోస్టు పెట్టారు. తాము వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయలేదన్న విషయాన్ని నిరూపించే దమ్ము ఉందా? అని ప్రశ్నించారు.తాను విసురుతున్న సవాలుకు టీడీపీ స్పందించాలన్న వైవీ సుబ్బారెడ్డి.. "వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని మా పార్టీ విప్ జారీ చేసింది" అంటూ తమపై ఆరోపణల్ని చేస్తున్న వారికి దిమ్మ తిరిగే కౌంటర్ ఇచ్చారు. తమపై విమర్శలు చేస్తున్న టీడీపీ.. వక్ఫ్ బిల్లుపై వ్యతిరేకించలేదన్న సుబ్బారెడ్డి.. తాము వ్యతిరేకించామన్న దానికి లోక్ సభ.. రాజ్య సభల్లో రికార్డు అయిన కార్యకలాపాలే సాక్ష్యమని స్పష్టం చేశారు.రాజ్యసభలో వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ తాను చేసిన ప్రసంగమే ప్రత్యక్ష సాక్ష్యమని పేర్కొన్నారు. బిల్లును వైసీపీ వ్యతిరేకించలేదని నిరూపించే దమ్ము టీడీపీకి ఉందా? అని సూటిగా ప్రశ్నించిన వైవీ సుబ్బారెడ్డి.. 'ఈ విషయాన్ని నిరూపించమని సవాలు విసురుతున్నా. ఫేక్ న్యూస్ ల మీద రాజకీయాలు చేసే అలవాటు మీకు ఎలానూ ఉంది' అంటూ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వైవీ సుబ్బారెడ్డి సవాలుకు తెలుగు తమ్ముళ్ల నుంచి కౌంటర్ లేకుండా పోయిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.అయితే.. వైసీపీ రాజ్యసభ సభ్యుడిగా వ్యవహరిస్తున్న నత్వానీ మాత్రం వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా ఓటేశారు. ఆయన ఓటు విషయంలో కాస్తంత కన్ఫ్యూజన్ చోటు చేసుకుంది. దీనికి కారణం.. తొలుత బటన్ ద్వారా ఓటేసినా.. అది నమోదు కాలేదు. దీంతో కాగితం తెప్పించుకొని ఓటు వేశారు. ఈ ఓటు అనుకూలంగా ఉన్నట్లుగా పలువురు ఎంపీలు చెప్పారు. చివరకు బీజేపీ ఎంపీలు సైతం ఆయన బిల్లుకు మద్దతు ఇచ్చినట్లుగా పేర్కొనటం గమనార్హం.

# చరిత్రలో రికార్డు క్రియేట్ చేసిన వక్ఫ్ బిల్లుపై చర్చ లోక్ సభలో 14 గంటలు.. రాజ్యసభలో 17 గంటలు



**ఢిల్లీ :**దేశ వ్యాప్తంగా పెను చర్చకు కారణమైన వక్ఫ్ బిల్లు సవరణకు సంబంధించి చర్చ పార్లమెంట్ లో సుదీర్ఘంగా సాగటం తెలిసిందే. పార్లమెంట్ ఉభయ సభల్లో సుదీర్ఘంగా ఈ బిల్లుపై చర్చ జరిగింది. అటు లోక్ సభలోనూ.. ఇటు రాజ్యస భలోనూ అర్థరాత్రి దాటే వరకు చర్చ నడిచింది. ఇక్కడో విశేషం చెప్పాలి. ఈ సవరణ బిల్లుపై పెద్దల సభ (రాజ్యసభ)లో తెల్లవారుజామున 4.02 గంటల వరకు చర్చ సాగటం విశేషం.గతంలో కొన్ని బిల్లులపై సుదీర్ఘ చర్చ జరిగినప్పటికి.. రాజ్యసభ చరిత్రలో అయితే మాత్రం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆసక్తికర రికార్డును క్రియేట్ చేసినట్లుగా చెబుతున్నారు. గతంలో ఒకసారి తప్పించి.. మరే బిల్లుపైనా ఇంత సుదీర్ఘంగా చర్చ జరగలేదని చెబుతున్నారు. మొత్తంగా 17 గంటల పాటు చర్చ సాగింది. రాజ్యసభలో గురువారం ఉదయం 11 గంటలకు మొదలైన చర్చ శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల వరకు చర్చ సాగింది. రాజ్యసభ చరిత్రలో ఇదో అరుదైన అంశంగా పేర్కొన్నారు. 1981లో రాజ్యసభలో ఎసెన్షియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ బిల్లుపైనా ఉదయం 4.43 గంటల పాటు చర్చ జరిగినట్లుగా రిపోర్టులు వెల్లడిస్తున్నాయి.
వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై లోక్ సభలో 14 గంటల పాటు చర్చ జరగటం తెలిసిందే. అయితే.. దీనికి మించి మరో బిల్లుపై చర్చ లోక్ సభలో జరిగినట్లుగా రికార్డులు వెల్లడిస్తున్నాయి. స్టేట్ ఆఫ్ అవర్ డెమోక్రసీపై గతంలో 20.08 గంటల పాటు సాగిన చర్చే ఇప్పటివరకు రికార్డుగా పేర్కొంటున్నారు. ఆ తర్వాత 1993లో రైల్వే బడ్జెట్ పై 18.35 గంటల పాటు చర్చ సాగింది. 1998లో రైల్వే బడ్జెట్ పైన 18.04 గంటల పాటు చర్చ జరిగింది. మైనార్టీల భద్రతకు సంబంధించిన బిల్లుపై 17.25 గంటల పాటు సుదీర్ఘంగా చర్చలు జరిగిన విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. దీంతో.. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు రాజ్యసభలో రెండో సుదీర్ఘ చర్చ జరిగిన బిల్లుగా నిలిస్తే.. లోక్ సభలో టాప్ 5 సుదీర్ఘ చర్చ జరిగిన బిల్లుగా నిలిచింది.

# హూతీలను ఎలా చంపారో వీడియోను చూపించిన ట్రంప్



**అమెరికా:**యెమెన్‌లోని హూతీ తిరుగుబాటుదారులపై అమెరికా జరిపిన దాడులకు సంబంధించిన వీడియోను తాజాగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. డ్రోన్ ద్వారా చిత్రీకరించిన దృశ్యాలను షేర్ చేస్తూ హూతీలు నౌకలపై దాడులు చేయడానికి సమావేశమయ్యారని ఆయన ఆరోపించారు. అయితే వారి ప్రయత్నాలను తాము అడ్డుకున్నామని ట్రంప్ పేర్కొన్నారు.ట్రంప్ షేర్ చేసిన వీడియోలో గుండ్రంగా నిలబడి ఉన్న ఒక గుంపుపై వైమానిక దాడి జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ఘటన ఎప్పుడు జరిగిందనే దానిపై ట్రంప్ స్పష్టత ఇవ్వనప్పటికీ, ఇటీవల అమెరికా దళాలు యెమెన్‌లో జరిపిన దాడులకు సంబంధించినదిగా భావిస్తున్నారు.ఇటీవల హూతీలు ఇజ్రాయెల్‌కు చెందిన నౌకలపై దాడులు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో వారికి బలమైన సంకేతాలు పంపాలని మార్చి 15న ట్రంప్ ఆదేశించారు. ఈ క్రమంలోనే అమెరికా దళాలు యెమెన్‌లో పెద్ద ఎత్తున దాడులు చేశాయి. ఈ దాడుల్లో 50 మందికి పైగా హూతీలు మరణించగా అనేక మంది గాయపడ్డారని వార్తలు వచ్చాయి.ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడైనా సరే అమెరికా యొక్క వాణిజ్య , నౌకాదళ నౌకలు స్వేచ్ఛగా ప్రయాణించకుండా ఏ ఉగ్రశక్తి కూడా అడ్డుకోలేదని స్పష్టం చేశారు. అంతేకాకుండా హూతీలకు మద్దతు ఇవ్వడం మానుకోవాలని ఆయన ఇరాన్‌ను హెచ్చరించారు.అయితే ఈ ఆరోపణలను ఇరాన్ ఖండించింది. టెహ్రాన్ సుప్రీంలీడర్ ఖమేనీ స్పందిస్తూ హూతీల దాడులతో తమకు ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. వారు సొంత కారణాల వల్ల దాడులు చేస్తున్నారని, ఈ విషయంలో అమెరికా తమపై నిందలు వేస్తే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు.మరోవైపు హూతీ పొలిటికల్ బ్యూరో అమెరికా దాడులను యుద్ధ నేరంగా అభివర్ణించింది. ఈ చర్యలకు ప్రతిస్పందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని హెచ్చరికలు జారీ చేసింది.మొత్తానికి ట్రంప్ షేర్ చేసిన ఈ వీడియో, ఆయన వ్యాఖ్యలు ప్రాంతీయంగా మరింత ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉంది. అమెరికా - హూతీల మధ్య కొనసాగుతున్న ఈ ఘర్షణలు ఎటువైపు మలుపు తిరుగుతాయో వేచి చూడాలి.

# జేడీయూలో చిచ్చుపెట్టిన వక్ఫ్ బిల్లు సీనియర్ల రాజీనామాల పర్వం



**హైదరాబాద్ :**కేంద్రంలో ఎన్డీయే మిత్రపక్షం జేడీయూలో వక్ఫ్ బిల్లు చిచ్చు రేపింది. పార్లమెంట్ ఉభయసభల్లో వక్ఫ్ బిల్లుకు మద్దతుగా నిలిచిన జేడీయూ తీరుకు నిరసనగా ఆ పార్టీకి సీనియర్ నేతల రాజీనామాల పర్వం కొనసాగుతోంది. దీంతో పార్టీలో దీనిపై అంతర్గతంగా తీవ్ర చర్చ జరు గుతోంది. ఈ ఏడాది చివర్లో ఎన్నికలకు సిద్ధమవుతున్న జేడీయూకు ఇది గట్టి ఎదురుదెబ్బగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ పార్లమెంట్ లో వక్ఫ్ బిల్లుకు మద్దతివ్వడంపై బీజేపీ సంతోషంగా ఉంది. మరోవైపు జేడీయూలో మాత్రం ఈ నిర్ణయం చిచ్చు రేపుతోంది. వివాదాస్పద వక్ఫ్ బిల్లుకు జేడీయూ మద్దతుకు నిరసనగా ఆ పార్టీకి సీనియర్ నేతలు రాజు నయ్యర్, తబ్రేజ్ సిద్ధిఖీ అలీగ్, మహ్మద్ షానవాజ్ మాలిక్, మహ్మద్ కాసిం అన్సారీలు ఇప్పటికే పార్టీతో సంబంధాలు తెంచుకున్నారు.

# పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణంపై రచ్చ వెనుక జాన్ బెన్ని లింగం



**హైదరాబాద్ :**అనూహ్య పరిణామం చోటు చేసుకోవటం.. దానికి సంబంధించి భిన్నమైన వాదన తెర మీదకు రావటం.. చూస్తుండగానే పెను సంచలనం అయిపోవటం.. తీవ్ర భావోద్వేగానికి గురయ్యేలా చేయటం లాంటివి జరుగుతుంటాయి కొన్ని ప్రభుత్వాల్లో. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కారు ఏపీలో ఉన్న వేళ.. ఈ తరహాలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం రచ్చకు కారణమైంది. ఆయన మరణంపై నిజనిజాలు ఏమిటన్న విషయంలో పోలీసులు విచారించి..వివరాలు వెల్లడించటానికి ముందే కొన్ని వాదనలు.. సందేహాలు రెండు తెలుగు రాష్ట్రాల్లో జెట్ స్పీడ్ తో వ్యాపించాయి.దీంతో ఉక్కిరిబిక్కిరి అయిన ఏపీ పోలీసులు తేరుకొని.. అసలేం జరిగిందన్న దానిపై వేలాది సీసీ కెమేరాల్ని వడపోసి.. అసలు వాస్తవం ఇదన్న మాటను సీసీ కెమెరా ఫుటేజ్ ద్వారా చెప్పిన తర్వాతే విషయం ఒక కొలిక్కి వచ్చింది. ఆయన మరణం.. ఆయన చేతులారా చేసుకున్నదే తప్పించి.. కుట్ర కోణం అసలే లేదన్న విషయం స్పష్టమైంది. దీంతో అప్పటివరకు రగిలిన ఒక వర్గం ఆగ్రహం పాల పొంగులా చల్లారింది.ఇలాంటివేళ.. అసలు ఈ తరహా భావోద్వేగం వెనుక ఉన్నదెవరు? అన్న ప్రశ్న తలెత్తింది. దీనికి సంబంధించి లోతుల్లోకి వెళితే వస్తున్న పేరు వైసీపీ నేత.. ఆ పార్టీ క్రైస్తవ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పని చేసిన జాన్ బెన్ని లింగం అన్న విషయం తెర మీదకు వచ్చింది. ప్రవీణ్ డెడ్ బాడీకి రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం జరుగుతున్న సమయంలో బెన్ని లింగం అక్కడకు చేరుకొని విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడిన వైనాన్ని గుర్తించారు.పాస్టర్ ప్రవీణ్ మరణంపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లుగా పోలీసులు చెబుతున్నా.. ఆయనది హత్యేనని స్పష్టం చేస్తూ జాన్ బెన్ని లింగం.. అక్కడకు చేరుకున్న వారిని ఉద్దేశించి చేసిన ప్రసంగం మొత్తం రచ్చకు ప్రధాన కారణంగా భావిస్తున్నారు. అక్కడ చేరిన సమూహాన్ని రెచ్చగొట్టేలా మాట్లాడిన ఆయన.. హింసకు ప్రేరేపించేలా వ్యాఖ్యలు చేసినట్లుగా గుర్తించారు. ఆయన నేపథ్యంలో.. ఆ రోజున చేసిన విద్వేషపూరిత ప్రసంగాన్ని చూస్తే.. కుట్ర కోణం ఖాయమన్న భావన పోలీసు వర్గాల్లో వ్యక్తమవుతోంది.
'ఒక్క క్షణం బైబిల్ ను పక్కన పెడితే ఊచకోత కోస్తాం. మమ్మల్ని కెలకొద్దు. మేం మంచివాళ్లం కాదు. మూరు?లం.. మాతో పెట్టుకోవద్దు. ఖబడ్దార్.. మేం కన్నెర్ర చేస్తే మీరెక్కడ ఉంటారో ఆలోచించుకోండి. మా దగ్గర యుద్ధం చేసే గుంపులూ ఉన్నాయి. ఎంతకైనా తెగిస్తాం' తరహా సంచలన వ్యాఖ్యలు.. రెచ్చగొట్టేలా మాట్లాడిన వైనంపై నిఘా వర్గాలు ఇప్పుడు ఫోకస్ చేస్తున్నాయి. ఇంతకూ ఇతడు ఎక్కడి వాడు? అన్న ప్రశ్నకు సమాధానం వెతికితే క్రిష్ణా జిల్లా గుడ్లవల్లేరులోని నెహ్రూ నగర్ కు చెందిన వాడిగా చెప్పొచ్చు. వైసీపీ కి అత్యంత సన్నిహితుడిగా చెబుతున్నారు. అంతేకాదు.. కొడాలి నానికి ప్రధాన అనుచరుడిగా గుర్తు చేస్తున్నారు.టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆ పార్టీకి వ్యతిరేకంగా క్రైస్తవుల్ని రెచ్చగొట్టటం.. ప్రస్తుతం అధికారంలో ఉన్న వేళ ముఖ్యమంత్రి చంద్రబాబు.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. హోం మంత్రి అనితలతో సహా అనేక మందిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తుంటారని గుర్తించారు. ఆయనకు చెందిన పలు సోషల్ మీడియా ఖాతాల్లోనూ ఈ విషయాలు ఇట్టే అర్థమవుతాయని చెబుతున్నారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అతడు చేసిన విద్వేష ప్రసంగంపై ఫోకస్ చేస్తే.. నేరపూరిత కుట్ర బయటకు వస్తుందని చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏపీలో క్రైస్తవులకు భద్రత లేదంటూ తప్పుడు ప్రచారం చేయటంలో అతడు కీలక భూమిక పోషిస్తారన్న విషయాన్ని గుర్తించారు. మరి.. ఇలాంటి వారిపై ఎలాంటి చర్యలు ఉంటాయన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది.

# చట్టంగా ఇమిగ్రేషన్ బిల్లు.. రాష్ట్రపతి ఆమోదం.. కీలక అంశాలివీ

**ఢిల్లీ :**దేశంలో వలసలు , విదేశీయుల రాకపోకలను నియంత్రించేందుకు ఉద్దేశించిన కీలకమైన బిల్లు ఎట్టకేలకు చట్టరూపం దాల్చింది. కొద్ది రోజుల క్రితం లోక్‌సభలో ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు మెజారిటీ సభ్యుల ఆమోదం లభించిన విషయం తెలిసిందే. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం కోసం పంపబడిన ఈ బిల్లును ఆమె ఏప్రిల్ 4న అధికారికంగా ఆమోదించారు. దీంతో ఈ బిల్లు ఇకపై తప్పనిసరి చట్టంగా అమల్లోకి రానుంది.ఈ మేరకు అధికారిక గెజిట్ నోటిఫికేషన్ కూడా జారీ చేయబడింది. ఈ కొత్త చట్టం వెంటనే అమలులోకి వస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో కొత్తగా అమల్లోకి రానున్న ఈ వలసలు , విదేశీయుల బిల్లులోని ముఖ్యమైన అంశాలను ఒకసారి పరిశీలిద్దాం:- కొత్త చట్టంలోని ముఖ్యాంశాలు:కఠినమైన శిక్షలు: కొత్త వలసలు - విదేశీయుల బిల్లు 2025 ప్రకారం, ఎవరైనా భారతదేశంలోకి అక్రమంగా ప్రవేశిస్తే లేదా నకిలీ ప్రయాణ పత్రాలను ఉపయోగిస్తే వారికి గరిష్టంగా 5 సంవత్సరాల జైలు శిక్ష , ?10 లక్షల వరకు భారీ జరిమానా



విధించబడుతుంది. ఇది గతంలో ఉన్న శిక్షల కంటే చాలా ఎక్కువ.తప్పనిసరి రిపోర్టింగ్: ఇకపై పాఠశాలలు, కళాశాలలు , ఆసుపత్రులు వంటి సంస్థలు తమ సేవలను పొందుతున్న విదేశీ జాతీయుల వివరాలను ప్రభుత్వ అధికారులకు తప్పనిసరిగా తెలియజేయాల్సి ఉంటుంది. ఈ నిబంధన దేశంలో ఉంటున్న విదేశీయుల సమాచారాన్ని సేకరించడానికి ప్రభుత్వానికి ఉపయోగపడుతుంది.రవాణాదారుల బాధ్యత: విమానయాన సంస్థలు , ఇతర రవాణా సంస్థలు భారతదేశానికి ప్రయాణించే ప్రతి ఒక్క ప్రయాణీకుడికి సరైన , చెల్లుబాటు అయ్యే ప్రయాణ పత్రాలు ఉన్నాయని నిర్ధారించుకోవాలి. ఒకవేళ అలా లేకపోతే, ఆయా సంస్థలకు ?5 లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది.పెరిగిన ప్రభుత్వ అధికారాలు: జాతీయ భద్రత, దేశంలో శాంతిభద్రతల పరిరక్షణ లేదా ప్రజారోగ్యానికి సంబంధించిన కారణాల దృష్ట్యా భారతదేశంలోకి ఎవరు ప్రవేశించాలనేది లేదా ఎవరు ఇక్కడ ఉండాలనేది నిర్ణయించే పూర్తి అధికారం ఇకపై కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది.రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారిన ఈ కొత్త నియంత్రణ దేశంలో వలసలు , విదేశీయుల రాకపోకలపై గణనీయమైన ప్రభావం చూపనుంది. ప్రభుత్వం ఈ చట్టాన్ని ఎంత కఠినంగా అమలు చేస్తుందో చూడాల్సి ఉంది. ఏది ఏమైనప్పటికీ ఈ కొత్త చట్టం దేశ భద్రత , అంతర్గత వ్యవహారాల విషయంలో ఒక ముఖ్యమైన ముందడుగు అని చెప్పవచ్చు.

# ట్రంప్ ప్రతీకార సుంకాలతో భారత్ కు నష్టం ఎంత లాభం ఎంత



**అమెరికా:**తమ దేశాన్ని ప్రపంచ దేశాలు దోచుకుంటున్నాయని.. అధిక పన్నులు వేస్తున్నాయని.. ఇందుకు మిత్రులు కూడా మినహాయింపు కూడా కాదంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొనటం తెలిసిందే. తమ మీద వేసే అధిక సుంకాలకు తగ్గట్లే తాము ప్రతీకార సుంకాలు వేస్తామని చెప్పిన ట్రంప్.. అందుకు తగ్గ సుంకాల జాబితాను విడుదల చేశారు. భారత ఎగుమతులపై 26 శాతం దిగుమతి సుంకాన్ని.. చైనాపై 40 నుంచి 60 శాతం.. కొన్ని ఉత్పత్తులపై వంద శాతం విధించారు. వియత్నాంపై 30-45 శాతం.. థాయ్ లాండ్ పై 35 - 50 శాతం దిగుమతి సుంకాలను అమెరికా విధించింది. తాజా పరిణామాల నేపథ్యంలో భారత్ నేర్చుకోవాల్సిన గుణపాఠం ఏమిటంటే.. అమెరికాపై అధికంగా ఆధారపడే అలవాటును వీలైనంత ఎక్కువగా తగ్గించుకోవాలి. ఆఫ్రికా.. మధ్య ప్రాచ్యం.. ఆగ్నేయాసియా దేశాలతో కొత్త వాణిజ్య భాగస్వామానికి తెర తీయాలి.అయితే.. మన మీద కంటే కూడా పలు దేశాలపై ప్రతీకార సుంకాలు విధించటం భారత్ కు కొంత మేలు చేసే వీలుంది. అదే సమయంలో కొన్ని దేశాలపై భారత్ కంటే తక్కువ దిగుమతి సుంకాల్ని విధించింది. ఉదాహరణకు యూరోపియన్ యూనియన్ పై 20 శాతం.. జపాన్ పై 24 శాతం.. దక్షిణ కొరియాపై పాతిక శాతం సుంకాన్ని అమెరికా విధించింది. మిగిలిన దేశాల్ని వదిలేసి.. మన మీద ట్రంప్ సర్కారు విధించిన ప్రతీకార సుంకాల కారణంగా చూపే ప్రభావాన్ని చూద్దాం. దీనికి ముందు అగ్రరాజ్యానికి మనం దేశం నుంచి ఏ మేరకు ఎగుమతులు అవుతాయి? వాటి విలువ ఎంత? లాంటి అంశాల్ని చూస్తే..
- 2024లో అమెరికాకు భారత్ ఎగుమతుల విలువ 91.23 బిలియన్ డాలర్లు- విదేశాలకు భారత్ చేసే ఎగుమతుల విలువలో అమెరికా వాటా 18 శాతం- 2024లో అమెరికా ఉత్పత్తుల దిగుమతుల్లో భారత్ వాటా 2.6 శాతం- అమెరికాకు చెందిన పాసింజర్ వాహనాలపై 70 శాతం.. యాపిల్స్ మీద 50 శాతం.. ఆల్కహాల్ పై 100-150 శాతం దిగుమతి సంకాల్ని భారత్ విధిస్తోంది.- ఇలాంటి వేళ భారత్ మీద అమెరికా విధించిన 26 శాతం దిగుమతి సుంకం సమంజసమేనన్నది అగ్రరాజ్య వాదన.ట్రంప్ సర్కారు విధించిన ప్రతీకార సుంకాలతో మన దేశంలో ప్రభావితమయ్యే రంగాలు

# శ్రీధర్ బాబుతో ఈటల రాజేందర్ భేటీ





**రంగారెడ్డి జిల్లా :**తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు, బీజేపీ సీనియర్ నేత ఈటల రాజేందర్ శనివారం సచివాలయంలో కలిశారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో సమస్యల పరిష్కరించాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీధర్ బాబును ఈటల రాజేందర్ కోరారు.మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో తాగునీటి సరఫరా, రోడ్లు సరిగా లేవని, చెరువులు మురికి కూపాలుగా మారాయని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లారు ఈటల రాజేందర్. హైడ్రా పేరిట డబ్బులు వసూలు చేస్తున్న బ్లాక్ మెయిలర్లపై దృష్టి సారించాలని మంత్రిని కోరారు. చిన్న దేవాలయాలను కూడా దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకురావడంతో పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయని చెప్పారు.హైదరాబాద్ నగరానికి నాలుగు వైపులా డంప్ యార్డులు ఉండాలని.. చెత్తంతా బాలాజీనగర్‌కు పంపిస్తే అక్కడి ప్రజల ఆరోగ్యంపై దుష్ప్రభావం పడుతుందని తెలిపారు. అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని మంత్రిని కోరారు ఈటల రాజేందర్. సమస్యల పరిష్కారంపై మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారని ఈటల రాజేందర్ తెలిపారు.తెలంగాణ పరిశ్రమలకు అనుకూలంగ్లోబల్ ఇండియి బిజినెస్ ఫోరం(జీఐబీఎఫ్) ఆధ్వర్యంలో పార్క్ హయత్‌లో నిర్వహించిన 'ఇండియా - లాటిన్ అమెరికా, కరీబియన్ కంట్రీస్ బిజినెస్ కాంక్లేవ్' రెండో ఎడిషన్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో ఉన్న అనుకూలతలను వివరించి, ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల అధికార ప్రతినిధులను కోరారు.రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలు, ప్రభుత్వం తరపున పారిశ్రామికవేత్తలకు అందించే బాబు వివరించారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## కంచ గచ్చిబౌలిలో అతిపెద్ద ఎకో పార్క్

**హైదరాబాద్ :**హైదరాబాద్‌లో అతిపెద్ద ఎకో పార్క్ రాబోతోందా? కంచ గచ్చిబౌలిలో దీన్ని నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందా?, కంచ గచ్చిబౌలి పరిధిలో 400 ఎకరాలను వేలం వేయాలంటూ గతంలో తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తీసుకుందా.. అనే ప్రశ్నలకు అవుననే సమాధానమే వినిపిస్తోంది.దీని స్థానంలో అతిపెద్ద ఎకో పార్క్‌ను నిర్మించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ పరిధిలో ఉన్న భూమితో సహా మొత్తం 2,000 ఎకరాల విస్తీర్ణంలో ఇది ఏర్పాటు కాబోతోందని, ప్రపంచంలోనే అతిపెద్ద ఎకో పార్క్‌లల్లో ఒకటిగా తెలంగాణ ప్రభుత్వం దీన్ని అభివృద్ధి చేయనున్నట్లు సమాచారం.కంచ గచ్చిబౌలిలో చెట్ల నరికివేతతో సహా అన్ని రకాల కార్యకలాపాలను నిలిపివేస్తూ సుప్రీంకోర్టు రెండు రోజుల కిందటే ఆదేశాలను ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ తరువాతే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ పరిధిలో ఉన్న భూమిని వేలం వేయాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనపై అటు



కేంద్రం కూడా వివరణ కోరిన విషయం తెలిసిందే.ఫలితంగా వేలానికి బదులుగా- ఎకో పార్క్ నిర్మాణ ప్రతిపాదనలను తెర మీదికి తీసుకొచ్చిందని తెలుస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్ శివార్లలోని కొత్తగా నిర్మితం అయ్యే ఫ్యూచర్ సిటీకి సెంట్రల్ యూనివర్శిటీని తరలించ నున్నారు. అక్కడ 100 ఎకరాల భూమిని కేటాయించడంతో పాటు కొత్త క్యాంపస్‌ను ఏర్పాటు చేయడానికి 1,000 కోట్ల రూపాయల పెట్టుబడిని కూడా ప్రభుత్వం సమకూర్చుతుందని తెలుస్తోంది.ఈ ఎకో పార్క్‌లో ఎత్తైన వ్యూ టవర్స్, వాక్ వే, వన్యప్రాణి సంరక్షణ ప్రాంతాలు, బటర్‌ఫ్లై పార్క్, టార్టాయిస్ పార్క్, ఓపెన్ జిమ్ వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నాయి. జీవ వైవిధ్యాన్ని పరిరక్షించడానికి, ఇక్కడి నేల స్వరూపాన్ని అధ్యయనం చేయడానికి, విభిన్న జాతుల చెట్లను నాటడానికి అధికారులు మైక్రో ఎన్విరాన్‌మెంట్ డిజైన్‌ను ఉపయోగించాలని యోచిస్తున్నట్లు సమాచారం.ప్రపంచం నలుమూలల నుండి నిపుణులను ఆహ్వానించాలని భావిస్తోన్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రాజెక్టు కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యావరణ నిపుణులతో సంప్రదింపులు జరుపుతామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. మాస్టర్ ప్లాన్‌ను రూపొందించడానికి ముందు నిపుణుల కమిటీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇలాంటి పార్కులను అధ్యయనం చేస్తామని అంటున్నారు.

ఈ ప్రాజెక్ట్‌లో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా, పారదర్శకతతో కార్యాచరణలోకి పెట్టడానికి ప్రత్యేకంగా ఓ అథారిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో- పర్యావరణవేత్తలు, విద్యావేత్తలు, విద్యార్థి ప్రతినిధులను ఈ కమిటీలో సభ్యులుగా నియమించే అవకాశాలు ఉన్నాయి. ఎకో పార్క్ డెవలప్మెంట్‌ను ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది.

## తిరుపతి, విశాఖ, విజయవాడకు కేంద్రం మరో కానుక



**అమరావతి :**కేంద్ర ఏపీ కోసం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్రం, ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఏపీకి మద్దతుగా నిలుస్తోంది. ఇప్పటికే అమరావతి, పోలవరం కోసం నిధులను కేంద్రం మంజూరు చేసింది. కొత్త రైల్వే లైన్ల పైన నిర్ణయాలు తీసుకుంది. అమరావతిలో పనుల ను తిరిగి ప్రారంభించేందుకు ప్రభుత్వం టెండర్లు ఖరారు చేసింది. ప్రధాని మోదీ అమరావతి లో పనుల రీ లాంఛ్ కోసం రానున్నారు. ఇదే సమయంలోని ఏపీలోని ప్రధాన ప్రాంతాల కోసం కేంద్రం మరో కానుక ప్రకటించింది.కేంద్రం తాజా నిర్ణయంకేంద్రం నుంచి ఏపీకి కీలక అప్డేట్ వచ్చింది. ఏపీకి త్వరలోనే 750 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను అందించేందుకు ఆమోదం తెలిపింది. పీఎం-ఇ-బస్ సేవా పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా 10 వేల ఎలక్ట్రిక్ బస్సులను కేంద్ర సర్కార్ ప్రవేశపెడుతోంది. మొత్తం 20 వేల కోట్లతో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులో తీసుకొస్తోంది. ప్రస్తుతం బస్ బాడీలు సైతం సిద్ధం చేసిన కాంట్రాక్ట్ సంస్థ, రాష్ట్రానికి బస్సులు పంపే ఏర్పాట్లు చేస్తోంది. ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు చేయడమే తరువాయి రాష్ట్రంలోని నగరాల్లో విద్యుత్ బస్సులు పరుగులు అందుబాటు లోకి రానున్నాయి.ఇందులో భాగంగా ఏపీలోని 11 నగరాల్లో 1050 బస్సులను ప్రవేశపెట్టాలని నిర్ణయించి ఆమోద ముద్ర వేసిన కేంద్ర ప్రభుత్వం, తొలుత 750 ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టడానికి చర్యలు తీసుకుంటోంది. కన్వర్జెన్స్ ఎనర్జీ సర్వీస్ లిమిటెడ్, విద్యుత్ మంత్రిత్వ శాఖ, గోల్, ఆధ్వర్యంలో తొలి దశలో రానున్న 750 ఈ బస్సుల కోసం టెండర్లు పిలిచి అర్హత కలిగిన సంస్థల కాంట్రాక్ట ర్లను ఖరారు చేసింది. టెండర్లలో పుణెకు చెందిన పిన్నాకిల్ మొబిలిటీ సెల్యూషన్స్ సంస్థ %ూ%1 గా నిలిచి రాష్ట్రంలో ఈ బస్సులు తిప్పే కాంట్రాక్టు దక్కించుకుంది. నగరాల్లో 12 మీటర్లు, 9 మీటర్లు పొడవు ఉన్న రెండు విభాగాల్లో విద్యుత్తో నడిచే ఏసీ సిటీ బస్సులు ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నారు.

## చంద్రబాబు పాలనను పొగిడి,టీటీడీ ఛైర్మన్ కు కేంద్రమంత్రి బండి సంజయ్ విజ్ఞప్తి



**తిరుమల:**టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ లేఖ రాశారు. ఈ లేఖలో ప్రస్తుతం టీటీడీ చేస్తున్న కృషిని కొనియాడుతూనే, కరీంనగర్లో చేపట్టిన టిటిడి ఆలయ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. టిటిడి ఛైర్మన్ బి.ఆర్ నాయుడుకి రాసిన లేఖలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధిని చూడబోతున్నదని పేర్కొన్నారు.టీటీడీ ఛైర్మన్ కు కేంద్రమంత్రి లేఖబిఆర్ నాయుడు నాయకత్వంలో తిరుమల తిరుపతిలో భక్తులంతా కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు పొందడానికి కావలసిన ఏర్పాట్లు చేస్తూ తగిన కృషి జరుగుతుందని బండి సంజయ్ తెలిపారు. ఇప్పటికే చేపట్టిన కొన్ని మంచి చర్యలు భక్తుల నుండి విశేషమైన ప్రశంసలను పొందుతున్నాయి అని పేర్కొన్న బండి సంజయ్ రెండేళ్లుగా పెండింగ్ పడిన కరీంనగర్లో టిటిడి ఆలయ నిర్మాణానికి సహకరించాలని అంటూ లేఖలో పేర్కొన్నారు.

దేశవ్యాప్తంగా ధర్మ ప్రచారంతో పాటు హిందూ దేవాలయాల నిర్మాణ అని కొనియాడారు.

## విశాఖ తర్వాత అమరావతిలోనూ లులూ గ్రూప్ ఎన్సీసీకి హైకోర్టు, ఎల్ అండ్ టీకి అసెంబ్లీ

**విశాఖపట్నం:**హైపర్ మార్కెట్లు, మాల్స్, మల్టీప్లెక్స్‌ల నిర్మాణంలో ప్రపంచ ఖ్యాతి గాంచిన లులూ గ్రూప్ ఇంటర్నేషనల్ ఆంధ్రప్రదేశ్‌లో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే విశాఖపట్నంలో రూ. 1,500 కోట్లతో మాల్, కన్వెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న ఈ సంస్థ, తాజాగా నవ్యాంధ్ర రాజధాని అమరావతిలోనూ పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతోంది.శుక్రవారం లులూ గ్రూప్ ప్రతినిధులు అమరావతిలో పర్యటించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. సీఆర్డీఏ అధికారులు వారికి అమరావతిలోని పలు కీలక ప్రాంతాలను చూపించారు. విశాఖలో పెట్టుబడుల గురించి చర్చించే సమయంలో లులూ గ్రూప్ అధినేత యూసుఫ్ అలీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో అమరావతి గురించి కూడా ఆరా తీసినట్లు సమాచారం. అమరావతిని ఫ్యూచర్ సిటీగా అభివృద్ధి చేస్తున్నామని చంద్రబాబు చెప్పడంతో, అక్కడ కూడా పెట్టుబడులు పెట్టేందుకు అలీ ఆసక్తి చూపారట. ఈ క్రమంలోనే



అమరావతిలో పర్యటించాలని చంద్రబాబు కోరగా, లులూ బృందం శుక్రవారం అమరావతికి వచ్చింది.అమరావతిలో పర్యటన సందర్భంగా లులూ బృందం నగర భవిష్యత్తు ప్రణాళికలు, రానున్న నిర్మాణాలు, నవ నగరాల రూపురేఖలు, జనాభా పెరుగుదల వంటి వివరాలను సీఆర్డీఏ అధికారుల ద్వారా తెలుసుకుంది. అనంతరం అమరావతిలోనూ హైపర్ మాల్, కన్వెన్షన్ సెంటర్, మల్టీప్లెక్స్, ఐమ్యాక్స్ వంటి వాటిని ఏర్పాటు చేసేందుకు సూత్రప్రాయంగా అంగీకరించినట్లు సమాచారం. విశాఖలో మాదిరిగానే అమరావతిలోనూ దాదాపు రూ. 1,500 కోట్ల మేర పెట్టుబడులు పెట్టేందుకు లులూ గ్రూప్ సంసిద్ధత వ్యక్తం చేసిందని తెలుస్తోంది. దీనికి సంబంధించిన ఒప్పందం త్వరలోనే కుదిరే అవకాశం ఉంది.మరోవైపు, నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో శాశ్వత భవనాల నిర్మాణానికి రంగం సిద్ధమైంది. గతంలో తాత్కాలిక భవనాలు నిర్మించినప్పటికీ, ప్రస్తుతం టీడీపీ నేతృత్వంలోని ప్రభుత్వం హైకోర్టు మరియు అసెంబ్లీ శాశ్వత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. వీటి టెండర్లను ఏపీసీఆర్డీఏ ఇటీవలే ఆహ్వానించగా, శుక్రవారం వాటిని ఖరారు చేశారు. హైకోర్టు భవన నిర్మాణ కాంట్రాక్టును నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ (ఎన్సీసీ) దక్కించుకోగా, అసెంబ్లీ భవన నిర్మాణ కాంట్రాక్టును లార్సెన్ అండ్ టూబ్రో (ఎల్ అండ్ టీ) దక్కించుకుంది. ఈ రెండు భవనాల నిర్మాణానికి ప్రభుత్వం మొత్తం రూ. 1,649.33 కోట్లు ఖర్చు చేయనుంది.

## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఆయన మోడీ స్మార్ట్ డెసిషన్



**గోదావరి జిల్లా :**భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఒక పేరు అయితే ఇపుడు ప్రచారంలోకి వచ్చింది. ఆయన ఎవరో కాదు తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు. మరీ ముఖ్యంగా ఏపీకి చెందిన వారు గోదావరి జిల్లా వాసి. ఆయనే వారణాసి రామ్ మాధవ్. ఆయనకే ఈ జాతీయ కిరీటం దక్కుతుంది అని ఢిల్లీలో వార్తలు పెద్ద ఎత్తున ప్రచారంలో ఉంది.ఇంతకీ వారణాసి రామ్ మాధవ్ స్పెషాలిటీ ఏంటి ఆయన ఎవరు అంటే చాలానే ఉంది. ఆయన ఆర్ఎస్ఎస్ నేపథ్యం కలిగిన వారు. బీజేపీకి నిబద్ధతతో పనిచేసిన వారు. జమ్మూ అండ్ కాశ్మీర్ లో 2014లో బీజేపీ పీడీఎఫ్ ప్రభుత్వ ఏర్పాటులో అత్యంత కీలక పాత్ర పోషించారు ఇక 2024లో జమ్మూ అండ్ కాశ్మీర్ లో జరిగిన ఎన్నికల్లోనూ తనదైన శైలిలో పనిచేసి బీజేపీకి 29 సీట్లు రావడానికి కారణం అయ్యారు.ఆయన 1981లో ఆర్ఎస్ఎస్ లో చేరారు. అందులోనే సుదీర్ఘ కాలం పనిచేస్తూ 2014లో బీజేపీలో చేరి వివిధ హోదాలలో పనిచేశారు. వారణాసి రామ్ మాధవ్ ఉన్నత విద్యా వంతుడు. ఆయన ఎన్నో పుస్తకాలు రాశారు భారత దేశం మూలాలు ఎరిగిన వారు. ఆర్ఎస్ఎస్ కి ఆయన అత్యంత సన్నిహితుడు. ఏపీలోని అమలాపురం ఆయన సొంత ప్రాంతం.ఇదిలా ఉంటే చాలా కాలం క్రితమే బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎంపిక చేపట్టాల్సి ఉంది. ఆర్ఎస్ఎస్ మాత్రం సంఘ్ కి చెందిన వ్యక్తికే పగ్గాలు అప్పగించాలని పట్టుబడుతోంది. జేపీ నడ్డా కేంద్ర మంత్రిగా గత పది నెలలుగా కొత్త బాధ్యతలు మోస్తున్నారు దాంతో పూర్తి కాలం బీజేపీ జాతీయ ప్రెసిడెంట్ కోసం ఎంతో అన్వేషణ సాగుతోందిఈసారి దక్షిణాదికే ఈ కీలక పదవి అన్న ప్రచారమూ సాగుతోంది. తెలంగాణాకు చెందిన జి కిషన్ రెడ్డికి ఈ పదవి ఇస్తారని కొద్ది రోజుల నుంచి మరో ప్రచారం సాగుతూ వచ్చింది. అయితే ఇపుడు అది కాస్తా ఏపీకి మళ్ళింది. వారణాసి రామ్ మాధవ్ పేరు దాదాపుగా ఖరారు అయింది అని అంటున్నారు.వారణాసి రామ్ మాధవ్ పట్ల ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా కూడా మొగ్గు చూపిస్తున్నారు అని అంటున్నారు. ఈ ఇద్దరికీ కూడా ఆయన అత్యంత సన్నిహితుడు కావడం విశేషం. పనిగట్టుకుని మరీ జమ్మూ అండ్ కాశ్మీర్ ఎన్నికల్లో వారణాసి రామ్ మాధవ్ ని వారే అక్కడ ఎన్నికల సమయంలో పంపించారు. ఆయన సేవలను వాడుకున్నారు. ఆయన సమర్థతకు వారు మంచి మార్కులే వేశారు.బీజేపీలో వారణాసి రామ్ మాధవ్ కి అత్యంత సన్నిహితులు ఎందరో ఉన్నారు. ఇక ఆయన పనితీరు ఎపుడూ ఆర్ఎస్ఎస్ పద్ధతిలోనే ఉంటుందని చెబుతారు ఆయన కరడు కట్టిన సంఘ్ మనిషి. అలాంటి వారే కావాలని ఆర్ఎస్ఎస్ కోరుకుంటే ఇపుడు మోడీ సైతం ఆమోదముద్ర వేసినట్లుగా ప్రచారం సాగుతోంది.ఇక ఆర్ఎస్ఎస్ చూస్తే బీజేపీ విజయాల వెనక వెన్నుదన్నుగా ఉంటూ వస్తోంది. హర్యాన, మహారాష్ట్ర, ఢిల్లీలలో బీజేపీ ఘన విజయాల వెనక ఆర్ఎస్ఎస్ ప్రణాళికాబద్ధమైన పనితీరు ఉంది. దేశంలో జమిలి ఎన్నికలకు బీజేపీ సిద్ధపడుతుందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆర్ ఎస్ ఎస్ సహకారం మరింత తప్పనిసరి అవుతోంది. దాంతో ఆర్ఎస్ఎస్ మనిషి అయిన వారణాసి రామ్ మాధవ్ పేరుని బీజేపీ పెద్దలు కూడా ఓకే చేస్తున్నారు అని అంటున్నారు.

మరో అయిదు నెలలలో బీహార్ ఎన్నికలకు సమాయత్తమవుతున్న బీజేపీ దాని కంటే ముందుగాన జాతీయ అధ్యక్షుడి ప్రకటనతో పాటు వివిధ రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటిస్తుందని అంటున్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో తొందరలోనే బీజేపీ జాతీయ అధ్యక్షుడి ప్రకటన ఉంటుందని ఆ కొత్త అధ్యక్షుడిగా వారణాసి రామ్ మాధవ్ పేరు ఖరారు చేస్తున్నారు అని టాక్ వినిపిస్తోంది.

## కెనడాలో దారుణం.. భారతీయుడిని కత్తితో పొడిచి చంపిన దుండగుడు

**కెనడా :**కెనడాలో హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులు, భారతీయ సంతతికి చెందిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకుంటున్న ఘటనలు ఇటీవలి కాలంలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ భయానక పరిస్థితుల మధ్య, ఒట్టావా నగర సమీపంలోని ప్రశాంతమైన రాక్‌ల్యాండ్ ప్రాంతంలో ఒక భారతీయ వ్యక్తి దారుణ హత్యకు గురికావడం మరింత కలకలం రేపుతోంది. గుర్తు తెలియని దుండగుడు కత్తితో పొడిచి చంపిన ఈ ఘటన, కెనడాలోని భారతీయ సమాజంలో భయాందోళనలను పెంచుతోంది. ఈ విషాదకర వార్తను కెనడాలోని భారత రాయబార కార్యాలయం అధికారికంగా ధృవీకరించింది.భారత రాయబార కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేస్తూ, "ఒట్టావా సమీపంలోని రాక్‌ల్యాండ్ ప్రాంతంలో ఒక భారతీయ వ్యక్తి కత్తిపోటులో ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరం. ఈ దుర్ఘటనకు సంబంధించి స్థానిక పోలీసులు వెంటనే స్పందించారు. ఒక అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ క్లిష్ట సమయంలో మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము. వారికి అన్ని విధాలా సహాయం



అందించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. అలాగే, ఈ విషయంపై మేము స్థానిక సమాజంలోని నాయకులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాము" అని పేర్కొంది.హత్యకు గురైన భారతీయ వ్యక్తి పేరు, ఇతర వ్యక్తిగత వివరాలను భారత రాయబార కార్యాలయం ఇంకా వెల్లడించలేదు. అయితే, కెనడియన్ మీడియా సంస్థల నివేదికల ప్రకారం, ఈ దుర్ఘటన శుక్రవారం స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం సుమారు 3 గంటల ప్రాంతంలో జరిగింది. పోలీసులు అనుమానితుడిని అరెస్టు చేశారని తెలుస్తోంది. కానీ అతడి వివరాలు ఇంకా బయటకు రాలేదు. మరణానికి దారితీసిన ఖచ్చితమైన కారణాలను తెలుసుకోవడానికి పోలీసులు విస్తృత దర్యాప్తు చేస్తున్నారు.కెనడాలో భారతీయ సంతతికి చెందిన వారిపై పెరుగుతున్న దాడుల పట్ల భారత ప్రభుత్వం ఇదివరకే తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. హిందూ దేవాలయాలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న విధ్వంసాలు, భారతీయులను బెదిరించడం వంటి ఘటనలు కెనడాలోని భారతీయ సమాజంలో భయాందోళనలను కలిగిస్తున్నాయి. తాజాగా జరిగిన ఈ హత్య ఘటన అక్కడి భారతీయుల భద్రతపై మరింత ఆందోళన రేకెత్తిస్తోంది. భారత ప్రభుత్వం కెనడా ప్రభుత్వంతో ఈ విషయంపై చర్చలు జరిపి తమ పౌరుల భద్రతను కట్టుదిట్టం చేయాలని కోరే అవకాశం ఉంది.మరోవైపు, కెనడాలోని స్థానిక భారతీయ సంఘాలు ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాయి. మృతుని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అలాగే, కెనడాలో ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## డొనాల్డ్ ట్రంప్ దెబ్బకు గోదావరి జిల్లాల్లో కిలో రొయ్య రేటు ఎంతో తెలుసా

**అమెరికా :**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న ఒక నిర్ణయం భారతీయ రొయ్యల పరిశ్రమను తీవ్రంగా కుదిపేస్తోంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గోదావరి జిల్లాల్లో రొయ్యల సాగు చేస్తున్న రైతులు ఊహించని సంక్షోభంలో కూరుకుపోయారు. ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై విధించిన భారీ దిగుమతి సుంకల కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ పడిపోవడంతో, దేశీయంగా రొయ్యల ధరలు ఒక్కసారిగా పతనమయ్యాయి. ఈ పరిణామంతో గోదావరి జిల్లాల్లో కిలో రొయ్యల ధర ఏకంగా రూ.40కు చేరుకోవడం రైతులకు కన్నీరు తెప్పిస్తోంది.భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే సముద్ర ఆహార ఉత్పత్తుల్లో రొయ్యలు ప్రధానమైనవి. ట్రంప్ హయాంలో భారత్‌పై 26 శాతం దిగుమతి సుంకాలు విధించడంతో ఈ పరిశ్రమ తీవ్ర ఒత్తిడికి గురైంది. అంతేకాకుండా అదనంగా 27.83 శాతం సుంకాలు విధించే అవకాశం ఉండటంతో, అమెరికాలో భారతీయ రొయ్యల ధరలు మరింత పెరిగే సూచనలు కనిపించాయి. దీంతో అమెరికన్ దిగుమతిదారులు కొనుగోళ్లకు వెనుకడుగు వేయడంతో, మన దేశం నుంచి జరిగే రొయ్యల ఎగుమతులు గణనీయంగా తగ్గాయి.ఈ పరిణామం దేశీయ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపింది. ఎగుమతులు తగ్గిపోవడంతో రొయ్యల నిల్వలు పెరిగిపోయాయి. దీంతో ధరలు దారుణంగా పడిపోయాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రొయ్యల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.తాజా సమాచారం ప్రకారం, పశ్చిమ గోదావరి జిల్లాలో కిలో రొయ్యల ధర కేవలం రూ.40కి పడిపోయింది. ఒకప్పుడు లాభాలు తెచ్చిపెట్టిన రొయ్యలు ఇప్పుడు రైతులకు భారంగా మారాయి. భారతదేశం నుంచి విదేశాలకు ఎగుమతి అయ్యే మాంస ఉత్పత్తుల్లో రొయ్యలు మూడవ స్థానంలో ఉండటం గమనార్హం. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో సుమారు 1.20 లక్షల ఎకరాల్లో రొయ్యల సాగు జరుగుతోంది. ఇక్కడ ఏటా దాదాపు 4 లక్షల టన్నుల రొయ్యలు ఉత్పత్తి అవుతుండగా, అందులో 3.5 లక్షల టన్నుల వరకు విదేశాలకు ఎగుమతి చేస్తారు. అమెరికా ప్రతీకార చర్యగా సుంకాలు విధించడంతో ఈ ఎగుమతులపై పెను ప్రభావం పడింది.ధరల పతనం ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి ఒక ఉదాహరణ. బుధవారం కిలో రూ.240గా ఉన్న 100 కౌంట్ రొయ్యల ధర, గురువారం నాటికి ఏకంగా రూ.200కు



పడిపోయింది. సాధారణంగా 40, 30, 20 కౌంట్లు ఉండే రొయ్యలను ఎక్కువగా అమెరికాకు ఎగుమతి చేస్తారు. ట్రంప్ విధించిన సుంకాలను కారణంగా చూపుతూ, వ్యాపారులు ఈ రొయ్యల ధరను కిలోకు రూ.30 నుంచి రూ.40 వరకు తగ్గించడంతో రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. పెట్టుబడి కూడా తిరిగి రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ పరిస్థితి గోదావరి జిల్లాల్లోని వేలాది మంది రొయ్యల రైతుల జీవితాలను అతలాకుతలం చేస్తోంది. అధిక పెట్టుబడులు పెట్టి సాగు చేసిన రొయ్యలకు సరైన ధర లభించకపోవడంతో వారు ఆర్థికంగా చితికిపోతున్నారు. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కడానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. రొయ్యల ఎగుమతులను పెంచడానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని, వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# విద్యుత్ వైర్ కి తగిలి గొర్రె మృతి



**మరిపెడ** :వరి పంట పంట రక్షణ కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ వైరుకు తగిలి గొర్రె పోతు మృతి చెందిన సంఘటన మరిపెడ మండలం లోని గుండిపుడి లో శనివారం చోటు పూర్తి వివరాల్లోకి వెళ్తే అంగడి లక్ష్మయ్య తన వరి పొలంలో కోతుల బెడదతో విద్యుత్ వైర్ అమర్చుకున్నాడు. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన రేఖ లింగస్వామి గొర్లు మేపుతుండగా ఒక గొర్రెపోతు సడన్గా నీరు తాగ డానికి వెళ్ళింది . దీంతో పంట రక్షణకు అమర్చిన విద్యుత్ వైర్ తగలడంతో ఆ గొర్రె అక్కడికక్కడే మృతి చెందింది. పాఠశాలకు దగ్గరగా, రోడ్డుకు పక్కనే ఉండటంతో పాఠశాలలోనే విద్యార్థులు మూత్రానికి బయటకు వెళ్తారు. పంట పొలం రక్షణకు కరెంటు వైర్ ను ఆ మర్చవద్దు అని పలుమర్ల చెప్పినప్పటికీవినలేదు అన్నారు. విద్యుత్ వైర్లు అమర్చొద్దు అంటూ పిల్లల తల్లిదండ్రులు చెప్పినప్పటికీ అతను పెడచెవిన పెట్టడంతో విద్యుత్ వైర్లు తగిలి గొర్రె మృతి చెందిందన్నారు.అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఇసుక డంపులు సీజ్



**మద్దూరు, (ఏప్రిల్ 5)** :కొత్తపల్లి మండలం :భూనీడు వాగు సమీపంలో పోలీసులకు అందిన సమాచారం మేరకు అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను కొత్తపల్లి రెవెన్యూ అధికారులు, మద్దూరు పోలీ సులు కలిసి శనివారం స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఇసుక సుమారు 10 ట్రాక్టర్లు ఉంటుందని ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

## పేకాట స్థావరంపై దాడులు: ఎస్సై కృష్ణంరాజు

**ఉట్కూర్ మండలం** :ఉట్కూరు మండల శివారులో కొంతమంది డబ్బులు పందెం పెట్టుకుని పేకాట ఆడుతుండగా పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్, ఉట్కూరు పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి ఆరుగురు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 7700/ రూ., 6 సెల్ ఫోన్లు, 3 బైక్ లు, పేకముక్కలు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి గేమింగ్ ఆక్ట్ ప్రకారం ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఉట్కూర్ ఎస్సై కృష్ణంరాజు తెలిపారు.

# మణికంఠ ట్రాక్టర్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**:-తొర్రూరు** :మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని చర్లపాలెం గ్రామంలో శనివారం మణికంఠ ట్రాక్టర్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కొత్త శ్రీధర్ రెడ్డి,ఎక్కటి వాసు రెడ్డి, జినుగా అనంతరెడ్డి, అధ్యక్షులుగా సముద్రాల వెంకన్న, ఉపాధ్యక్షులుగా గజ్జి మహేష్, ప్రధాన కార్యదర్శిగా గజ్జి యాకన్న (లడ్డు), కోశాధికారిగా కట్ల మునీందర్, సహాయ కార్యదర్శిగా చీకటి అజయ్, సలహాదారులుగా అనుమాండ్ల యాకుబ్ రెడ్డి, సముద్రాల యాకన్న, పులుగుజ్జ ఉప్పలయ్య, కార్యవర్గ సభ్యులుగా రామ్మోహన్ రెడ్డి,ఐలయ్య,సంతోష్, యాకయ్య, నవీన్, సైదులు, గౌస్, సతీష్, మధుసూదన్ రెడ్డి, శివ, యాకయ్య తదితరులను ఎన్నుకున్నారు.

## సన్నబియ్యం పంపిణీలో కేంద్ర సహకారమే ఎక్కువ

**అత్త సొమ్ము అల్లుడు దానం అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం తీరు**
**రేషన్ దుకాణాలలో నరేంద్ర మోడీ బొమ్మ పెట్టాల్సిందే**
**బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్**

**భద్రాద్రికొత్తగూడెం బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ సందర్భంగా అందులో పాత్ర కేంద్రాన్నిదే ఎక్కువగా ఉందని అందుకు ప్రధానమంత్రి మోడీ బొమ్మను ప్రజా పంపిణీ బ్యానర్లో పెట్టాలని బిజెపి మండల అధ్యక్షుడు గాంధీ నాయక్ డిమాండ్ చేశారు. నిధులు కేంద్రానివి అయితే సోకులు మాత్రం తెలంగాణ రాష్ట్రానివిగా అన్నట్లుగా కనిపిస్తుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తూ వాడవాడలా కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు జోరుగా ప్రచారం చేసుకుంటున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ లక్ష్మీదేవిపల్లి మండలం అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించారు. శనివారం శ్రీనగర్ కాలనీలోని రేషన్ షాపు సందర్శించి లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ సొమ్మొకడిది



సోకొకడిది అన్న చందంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని పేద ప్రజలకు ఇచ్చే ఆరు కిలోల బియ్యంలో ఐదు కిలోలు కేంద్ర ప్రభుత్వం ఇవ్వగా రాష్ట్ర ప్రభుత్వం కేవలం 1కిలో మాత్రమే ఇస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోల బియ్యాన్ని ఉచితంగా అందిస్తుంది కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ మాత్రం అందుకు భిన్నంగా తామే పూర్తిగా భరిస్తున్నట్టు మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నాయకులు జోరుగా ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రేషన్ పథకం కోసం కేంద్ర 10 వేల కోట్లు ఖర్చు చేయడం అక్షర సత్యమని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పే మాటలు చూస్తే పనులకు పొంతన లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే 10 వేల కోట్లు భారిస్తుందని బహిరంగ సభలో చెప్పడం సిగ్గుచేటని మాలోత్ గాంధీ నాయక్ మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం భద్రాచలం వస్తున్న సందర్భంగా లబ్ధిదారులతో భోజన కార్యక్రమం నిర్వహించడం అత్త సొమ్ము అల్లుడు దానం చేసిన చందంగా ఉందని ఆయన తెలిపారు. మహిళలకు ఇస్తానన్న 2500, వృద్ధులకు నాలుగు వేల రూపాయలు, రైతు బంధు రైతు రుణమాఫీ ఇప్పటికి ప్రజలకు చేరలేదని అన్నారు. శ్రీరాముడి కళ్యాణ పట్టాభిషేకానికి వస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి శ్రీరాముడు మంచి బుద్ధిని ప్రసాదించి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేలా దీవించాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

# జేజమ్మకు జేజేలు పలికిన బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి

**5/4/2025 మహబూబ్ నగర్** :వక్ఫ్ సవరణబిల్లు ఆమోదంలో కీలకపాత్ర పోషించిన శ్రీమతి డీకే అరుణమ్మ గారికి అభినందనలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి దేశ రాజకీయ చరిత్రలో కీలక ఘట్టం
సుమారు 4నెలల పాటు తెలంగాణ రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి జేపీసీకి రిపోర్ట్ ని అందచేసి,వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం వెనుక జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యురాలు మహబూబ్ నగర్ ఎంపీ శ్రీమతి డీకే అరుణమ్మ, కీలకపాత్ర పోషించారు.జేపీసీ సభ్యురాలిగా తెలంగాణ నుంచి మొత్తం 200 నుంచి 300 రిప్రజెంటేషన్స్ ఇప్పించిన ఏకైక నాయకురాలు అరుణమ్మ,దేశంలోనే వక్ఫ్ భూములున్న తెలంగాణ రాష్ట్రంలో వక్ఫ్ భూబాధితుల గోడును జేపీసీ కమిటీ దృష్టికి తీసుకెళ్లడంలో ఎంపీ డీకే అరుణమ్మ గారు తనదైన ముద్ర వేశారుముఖ్యంగా జహీరాబాద్, బోడుప్పల్, కొందుర్గ్, మహబూబ్ నగర్, ఖమ్మం, ఉప్పల్, రంగారెడ్డి, మేడ్చల్, కీసర, కొందుర్గ్, షాద్ నగర్



తోపాటు ఉమ్మడి మెదక్ జిల్లాలో వక్ఫ్ భూముల పేరుతో జరుగుతున్న మోసాలను బయటకు తీసుకురావడంలో అరుణమ్మ తనదైన మార్క్ చూపించారు.వక్ఫ్ బాధితుల వ్యథలు వినేందుకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యురాలిగా పలు జిల్లాలలో క్షేత్రస్థాయి పర్యటనలు, సమావేశాలు పెట్టారు జహీరాబాద్ లో సుమారు 2వేల మంది బాధిత రైతులతో సమావేశంబోడుప్పల్ లో సుమారు 1000మంది బాధితులతో సమావేశం క్షేత్రస్థాయిలో వక్ఫ్ సవరణపై తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు ఖండిస్తూ.. వక్ఫ్ చట్ట సవరణలపై ప్రజలకు అవగాహన పెంచడంలో డీకే అరుణమ్మ గ్రాండ్ సక్సెస్ అయ్యారు
తెలంగాణలోని వక్ఫ్ బాధితులకు నేనున్నానంటూ అండగా నిలిచిన ఎంపీ డీకే అరుణమ్మ గారికి మక్తల్ నియోజకవర్గ ప్రభారీగా పనిచేసిన శ్రీ బొక్క బాల్ రెడ్డి గారితో కలిసి అభినందనలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి,అనంతరం గద్వాల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ డీకే భరత్ సింహా రెడ్డి గారితో, ఎంపీ అరుణమ్మగారితో మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల గురించి సమగ్ర రిపోర్ట్ ని అందచేసి వాటిపైన ప్రత్యేక దృష్టిపెట్టాలని,ముఖ్యంగా విద్య, వైద్యం,రోడ్లు,వ్యవసాయం మెరుగు పడే విధంగా చూడాలని,చిన్న, మధ్య తరహా పరిశ్రమలు వచ్చేవిదంగా పెట్టుబడి దారులతో మాట్లాడాలని ఈ సందర్భముగా వారితో కోరారు.

# అణగారిన వర్గాల కోసం సంబరం సాగించిన విప్లవ రాజకీయ యోధుడు బాబు జగ్జీవన్ రామ్

**ఐటీడీఏ పి ఓ, బి. రాహుల్**

**భద్రాచలం** :దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం, అలు పెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు, భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా ఐటిడిఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ 05 ఏప్రిల్ 1908 వ సంవత్సరంలో బీహార్ లోని వెనుకబడిన కులంలో పేద కుటుంబంలో జన్మించారు. పేరొందిన స్వాతంత్ర సమర యోధుడు, సంఘసంస్కర్త,



రాజకీయవేత్త, బీహార్ లోని వెనుకబడిన కులంలో పుట్టిన బాపూజీగా ఆయన ప్రసిద్ధి చెందారు. భారత పార్లమెంట్లో40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించాడు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమై ఆల్ ఇండియా డిప్రెషన్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించడానికి వెనకాడేదే లేదని పట్టుబట్టారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారు. తరువాత గ్రామీణ, కార్మిక ఉద్యమాన్ని నిర్వహించి ప్రజలలో చైతన్యం తీసుకువచ్చి వారిలో ఉద్యమ స్ఫూర్తిని నింపారు. అటువంటి మహనీయుని మననం చేసుకొని మనమందరం మంచిగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమములో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ ర్ చంద్రశేఖర్, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఏవో సున్నం రాంబాబు, ఎస్ ఓ ఉదయభాస్కర్, హెచ్ ఎన్ టి సి ఉదయ్ కుమార్,మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, వివిద విభాగలకు చెందిన పర్యవెక్షకులు, సిబ్బంది తది తరులు పాల్గొన్నారు

# కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ విద్యాలయం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం**
**మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ గా అప్ గ్రేడ్**
**అభివృద్ధి దిశగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**ఫలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మహర్దశ**
**దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ**
**జాతీయస్థాయిలో భద్రాద్రి కొత్తగూడెనికి ఖ్యాతి**
**సీఎం రేవంత్ కు తుమ్మల ధన్యవాదాలు**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు. మైనింగ్ కళాశాలను అప్ గ్రేడ్ చేస్తూ యూనివర్సిటీగా మారుస్తున్నట్లు ప్రకటించారు. సీఎం ప్రకటనతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు శ్రమ ఫలించింది. అన్ని సహజ వనరులు మెరుగైన అవకాశాలు ఉన్న మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా అప్ గ్రేడ్ చేయాలని మంత్రి తుమ్మల పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రాలు అందచేసిన విషయం తెలిసిందే. మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించి యూనివర్సిటీని మంజూరు చేస్తూ ప్రకటన జారీ చేశారు. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. సహజ వనరులు, మినరల్స్ ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటుతో అంతర్జాతీయ ఖ్యాతి లభించనుంది. దేశం లోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని కొత్తగూడం జిల్లాలో మంజూరు చేయడం ఉమ్మడి జిల్లాకు లభించిన గొప్ప గౌరవంగా చెప్పవచ్చు.

300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం...
సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా 300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం రూపుదిద్దుకోనుంది. అత్యున్నత ప్రమాణాలతో



వేలాదిమందికి విద్య ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారనుంది. మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా మార్చడం ద్వారా వేలాదిమంది యువ శాస్త్రవేత్తల ఇక్కడి నుంచే దేశ భవిష్యత్తుకు బాటలు వేయనున్నారు. నాగరికతతో పాటు పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చడంలో సహజ వనరులు కీలక పాత్ర పోషిస్తాయి. ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సుల అమలుతో జాతీయ స్థాయిలో కార్యకలాపాలు విస్తరించే అవకాశం ఉంది. ఫలించిన మంత్రి తుమ్మల కృషి....అపర చాణిక్యుడిగా...అభివృద్ధి ప్రదాతగా విజన్ కలిగిన నేతగా మంత్రి తుమ్మలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అభివృద్ధిలో పట్టు వదలని విక్రమార్కుడిలా పనిచేయడం ఆయన నైజం. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు. ప్రత్యేక వ్యవహార శైలి కలిగిన మంత్రి తుమ్మల అభివృద్ధికి తొలి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి ప్రదాతగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం మైనింగ్ కళాశాలను అప్గ్రేడ్ చేసి ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా మార్చాలని పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి వినతి పత్రాలు లేఖలు అందించి తన పంతం నెగ్గించుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటేలా దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. తన అభ్యర్థనను పరిగణలోకి తీసుకుని ప్రతి అంశాన్ని ప్రతి పనిలో సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

భద్రాద్రికి మహర్దశ...యువతకు ఉద్యోగం...
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మహర్దశ పట్టనుంది. మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా మార్చి మంజూరు చేయడంతో ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. వేలాదిమంది విద్యార్థులు ఉన్నత చదువులకు అవకాశాలు లభించడంతో పాటు శాస్త్రవేత్తలుగా తయారయ్యే అవకాశాలు ఉన్నాయి. ఎర్త్ సైన్సెస్ వర్సిటీతో జియో కెమిస్ట్రీ, జియో ఫిజిక్స్, ప్లానెట్రీ జియాలజీ, జియో మేరపాలజీ, స్ట్రక్చర్ జియాలజీ, ఖనిజ శాస్త్రం, పర్యావరణ భూగర్భ శాస్త్రం వంటి విభిన్న కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్రస్థాయిలో ప్రవేశాలు కల్పించే అరుదైన అవకాశం లభించనుంది. దేశంలోని అన్ని రాష్ట్రాల నలుమూలల నుంచి విద్యార్థులకు చదువుతోపాటు ఉపాధి అవకాశాలు లభించాయి. ప్రత్యేక వనరులు... దేశ స్థాయిలో ఖ్యాతి.భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విద్యాలయానికి దేశస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించనుంది. ఇక్కడ బొగ్గుతోపాటు అన్ని ఖనిజాలు సహజ వనరులున్నాయి. దక్షిణ భారతదేశంలో ఖనిజనిధిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పేరుంది. ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అన్ని అనుకూల వసతులు ఉన్నాయి. నేషనల్ హైవేకి సమీపంలో 300 ఎకరాల్లో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నారు. విశ్వవిద్యాలయానికి సమీపంలో మినీ స్టీల్ ప్లాంట్, నావా లిమిటెడ్, ఫెరో ఎల్లాయి, ఫెర్రో మెగ్నీషియం, విద్యుత్ ప్లాంట్ ఉన్నాయి. విద్యుత్ ప్లాంట్లు కూడా మరో 300 మెగావాట్ల సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ ప్రాంతానికి సమీపంలో ఐటీసీ పేపర్ బోర్డ్, హెవీ వాటర్ ప్లాంట్ ఉన్నాయి. ఈ ప్రాంతానికి 20 కిలోమీటర్ల దూరంలో విమానాశ్రయాన్ని ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. త్వరలో ఈ కల నెరవేరనుంది. రోడ్డు రైలు రవాణా మార్గాలు ఈ ప్రాంతానికి అతి సమీపంలో ఉన్నాయి. 35 కిలోమీటర్ల దూరంలో గోదావరి నది ప్రవహిస్తుంది. దీనివల్ల భవిష్యత్తులో నీటి ఇబ్బందులు ఉండవు. అన్ని అవకాశాలు ఉన్న దృష్ట్యా ఇక్కడ ఎర్త్ సైన్సెస్ విద్యాలయం ఏర్పాటుకు అనుకూల అంశాలుగా ప్రభుత్వం గుర్తించింది. ఏది ఏమైనప్పటికీ ఎర్త్ సైన్స్ విద్యాలయం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ లభించడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# లొంగిపొండి ప్రశాంతమైన జీవితాన్ని గడపండి

**హింస వద్దు అభివృద్ధికి సహకారం అందిద్దాం**
**మల్టీ జోన్-1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి**
**86 మంది మావోయిస్టు లొంగుబాటు**
**వారికి తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహాయం**

**/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**
నక్సలిజం పేరుతో హింసకు పాల్పడకుండా లొంగిపోయి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని మల్టీ జోన్-1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఎదుట 86 మంది మావోయిస్టులు లొంగిపోయిన సందర్భంగా శనివారం హేమచంద్రపురంలో ఉన్న పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి లొంగిపోయిన సభ్యుల వివరాలను ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి వివరించడం జరిగింది. ఆపరేషన్ చేయూత కార్యక్రమంలో భాగంగా 86 మంది మావోయిస్టు దళ సభ్యులు లొంగిపోయినట్లు తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహాయం సైతం అందించిందన్నారు.
పోలీసులు స్పెషల్ ఆపరేషన్ తలపెట్టడం మూలంగా గత నాలుగు నెలల్లో భారీ ఎత్తున మావోయిస్టు సభ్యులు




లొంగిపోయారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో 20 మంది మహిళలు, 66 మంది పురుషులు ఉన్నారని తెలిపారు. గత నాలుగు నెలల్లో జిల్లా వ్యాప్తంగా 66 మంది మావో యిస్టులు అరెస్ట్ అయ్యారని 203 మంది లొంగిపోయారని లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు 25 వేల రూపాయల చెక్కును అందించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో
ఐజీపి చంద్ర శేఖర్ రెడ్డితో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తడ్కల్ లో సన్న బియ్యం పంపిణి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై మల్లారెడ్డి



**సంగారెడ్డి,కంగ్టి,ఏప్రిల్ 05**

:సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ లో శనివారం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై మల్లారెడ్డి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం ద్వారా లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పు అందజేస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై మల్లారెడ్డి,ఉపాధ్యక్షులు బ్రహ్మానందరెడ్డి,మాట్లాడుతు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్న బియ్యంని నూతన సంవత్సరం ఉగాది కానుకగా ఇవ్వడం సంతోషం అని నెటీ నుంచి ప్రతి ఒక్కరికి పేద ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ సన్న బియ్యం అన్నాన్ని భూజించాలనే ఉద్దేశంతో సన్న బియ్యన్ని పంపిణి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని,ప్రతి ఒక్కరికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,మహిళ మణులకు బస్ ప్రి, రెండు లక్షల రూపాయల రుణమాఫీ,అలాగే రైతు బందు,రైతు భరోసాను, కొనసాగిస్తు న్నావ ున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలో రాగానే, ఉద్యోగలు భర్తీ,ఎస్సిరిజర్వేషన్ కు మద్దత్తు గా అసెంబ్లీలో బిల్లు పాస్ చేసుకోవడం, బీసీల రిజర్వే షన్ పెంపుకు మద్దత్తు తెలపడం జరిగింది.అని ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ పొగాకుల శ్రీకాంత్, కోటగిరి మనోహర్,తోప్రే బాలప్ప,తట్టి వీరేశం, గుర్రపు సత్యనారాయణ,ఆకుల రాములు,పెద్ద మల్లారెడ్డి,కృష్ణ ముదిరాజ్,చాకలి అంబయ్య, కోటా సంగమేష్,ముల్తానీ బాబు సబ్,హమిద్ డాక్టర్,కోటగిరి సాయిలు,డీలర్ నగేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞన్ వికాస్ పాఠశాల వార్షికోత్సవం మంత్రముగ్ధులను చేసిన చిన్నారుల నాట్య ప్రదర్శన

**జ్ఞన్ వికాస్ యాజమాన్యం**




**సంగారెడ్డి,కంగ్టి, ఏప్రిల్ 05 :**

:సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలోని జ్ఞన్ వికాస్ పాఠశాల వార్షికోత్సవాన్ని శుక్రవారం బసవ ప్రదీప్ ఫంక్షన్ హాల్ లో చదువుల తల్లి సరస్వతి మాత ప్రతిమాను పూజించి,దీపారాధనతో చిన్నారుల నృత్య నాట్య ప్రదర్శనతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐ చంద్రశేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం జీవిస్తున్న ఈ ప్రపంచంలో అన్నిటికీ మూలం,చదువే అని అన్నారు.చదువుకునే పిల్లలు నేటి సమాజంలో స్మార్ట్ ఫోన్ వాడకుండా ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.విద్యను అభ్యసించే విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి అని అన్నారు. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిథిదేవోభవ, సర్వసభ్య సమాజంలో ప్రతి ఒక్కరికి ప్రథమంగా తల్లి దైవంగా, ద్వితీయంగా తండ్రి దైవంగా,తృతీయంగా విద్యాబుద్ధులను బోధించే పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులే దైవమని అన్నారు. పాఠశాలలో బోధించిన బోధనలను శ్రద్ధ బుద్ధులతో అభ్యసించినట్లయితే సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు ఉంటాయని అన్నారు. చదువుతోనే సర్వసభ్య సమాజంలో గౌరవ మర్యాదలతో పాటు, ఉన్నతమైన పదవులను, ఉన్నత మైన ఉద్యోగాలను,పొంది ఉన్నతంగా బ్రతికే అవకాశం ఉంటుందని అన్నారు.పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి వీక్షించడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి చిన్నారుల నృత్య నాట్య ప్రదర్శనలతో, మంత్రముగ్ధులను చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పుర ప్రముఖులు, విద్యార్థుల సంరక్షకులు, విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు. తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆర్ ఐ రాజేశ్వర్ కాంగ్రెస్ నా యకులు

**కాంగ్రెస్ పార్టీ కమ్మర్గం కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో**



**పెంచికల్ పేట్:ఏప్రిల్ 05,**

:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా,పెంచికల్ పేట్ మండలం కమ్మర్గం,రేషన్ షాపులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబి య్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆర్ ఐ, రాజేశ్వేర్, కాంగ్రెస్ నాయకులు ప్రారం భించారు.ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ.. ఈ పథకం నిరుపేదలకు ఒక వరమని, బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ నిరంతరం బుక్కెడు బువ్వ తినడానికి,అహర్నిశలు కష్టపడుతున్నారు.అలాంటి పేదలందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని, తెలంగాణలో ఉన్న పేదలందరికీ సన్నబియ్యం అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెంచికల్ పేట్ మండలం ఏం ఆర్ ఓ కార్యాలయ ఆర్ ఐ రాజేశ్వర్,జీపీ కార్యదర్శి గణేష్, డీలర్ ఆత్రం సత్తయ్య, బాపు నగేష్,కాంగ్రెస్ నాయకులుగ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి : రాజ్ కుమార్ రెడ్డి

**బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ కు నివాళులర్పించిన రాజ్ కుమార్ రెడ్డి**



**ఎల్బీనగర్: ఏప్రిల్ 05,** భారత మాజీ ఉప ప్రధానమంత్రి దివంగత బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం ఎల్బీనగర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయులు చూపిన మార్గంలో యువత పయనించి వారి ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. నివాళులు అర్పించినఆదిరాల రమేష్, మహేష్ యాదవ్, శివ పాల్గొన్నారు.

# 'నేను చచ్చిపోయినా బాగుండేది'.. అమీన్‌పూర్ ముగ్గురు పిల్లల తండ్రి ఆవేదన

**అమీన్ పూర్ : ఏప్రిల్ 5,**ప్రియుడి కోసం ముగ్గురుపిల్లల్ని హతమార్చిన రజితభర్త ఎమోషనల్ వ్యాఖ్యలు చేశారు. 'నాతో ఉండటం ఇష్టం లేకపోతే ఇష్టమున్న వాడితో వెళ్ళిపోవాల్సింది. పిల్లలు పదేపదే గుర్తొస్తున్నారు. నేను చనిపోయినా బాగుండేది. బతికుండి క్షణక్షణం చస్తున్నాను' అంటూ ఆవేదన వ్యక్తంచేశాడు.ప్రియుడితో అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నారని ఓ మహిళ తన కన్న బిడ్డలకు విషం ఇచ్చి హతమార్చిన ఘటన ఇటీవల అమీన్‌పూర్‌లో కలకలం రేపింది. ఈ ఘటనపై ఆ ముగ్గురు పిల్లల తండ్రి గుండెలు పగిలేలా ఆవేదన చెందుతున్నాడు. తనను నమ్మించి.. తన భార్య గొంతు కోసిందని.. తన ప్రాణానికి ప్రాణమైన పిల్లల్ని అతి కిరాతకంగా హత్య చేసిందని అంటున్నాడు. తాజాగా తన బాధను మీడియాతో పంచుకున్నాడు. ఏడుద్దామంటే కంట్లో నుంచి నీళ్లు రావడం లేదని చెప్పాడు.నేను చచ్చిపోయినా బాగుండేదితనతో ఉండటం ఇష్టం లేకపోతే.. తనకు చెప్పకుండా ఇష్టం ఉన్న వాడితో వెళ్ళిపోవాల్సిందని బాధను బయటపెట్టాడు. పిల్లలకి విషమిచ్చి ఊపిరి ఆడకుండా చంపేసి.. తాను యాక్టింగ్ చేసిందని.. ఆ విధంగా తప్పించుకోవాలని చూసిందని అన్నాడు. తన ఆస్తి కోసమే ఆమె ఇదంతా చేసిందని అన్నాడు. అందువల్లనే ఇంత క్రూరత్వానికి పాల్పడిన తన భార్యను, దీనికి కారణమైన శివను బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేశాడు. తాను చనిపోయినా బాగుండేదని.. బతికుండి క్షణక్షణం చస్తున్నానని గుండె పగిలే మాటలు మాట్లాడాడు. క్షణక్షణం తనకు తన పిల్లలే గుర్తొస్తున్నారంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడుసీన్ టు సీన్



జరిగిందిదేఅక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నారని ఓ తల్లి తన కన్న బిడ్డలను చంపిన ఘటన అమీన్?పూర్ లో చోటుచేసుకున్న ఘటనలో సంచలన విషయాలు బయటకువచ్చాయి. బుధవారం సంగారెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయంలో కేసు వివరాలను ఎస్పీ పరితోష్ పంకజ్ మీడియాకు వెల్లడించారు. మీన్పూర్ మున్సిపాలిటీ రాఘవేంద్ర కాలనీలో అవురిజింతల చెన్నయ్య.. భార్య రజిత అలియాస్లావణ్య కాపురం ఉంటున్నారు. చెన్నయ్య వాటర్ ట్యాంకర్ డ్రైవర్ గా పనిచేస్తుండగా.. రజిత ప్రైవేట్ టీచర్ గా పనిచేస్తుంది. వీరికి సాయికృష్ణ (12), మధుప్రియ (10), గౌతమ్(8) ముగ్గురు పిల్లలున్నారు. చెన్నయ్య మొదటి భార్య చనిపోవడంతో లావణ్యను రెండో పెండ్లి చేసుకున్నాడు. రజితకు, చెన్నయ్యకు 20ఏళ్ల ఏజ్ గ్యాప్ ఉంది.గెట్ టు గెదర్ పార్టీలో శివతో పరిచయంఅయితే ఆరు నెలల క్రితం జరిగిన పదవ తరగతి గెట్ టు గెదర్ పార్టీలో రజితకు తన క్లాస్మేట్ అయిన శివతో పరిచయం మరింతగా పెరిగింది. నెంబర్స్ మార్చుకుని మాట్లాడుకోవడం మొదలుపెట్టారు. దీంతో ఇది వివాహేతర సంబంధానికి దారి తీసింది. చాలా సార్లు శారీరకంగా కూడా కలిశారు. భర్తతో ఏజ్ గ్యాప్ ఉండటం,ప్రియుడి మోజులో బాగా మునిగి తేలిన రజితకు భర్త, పిల్లలపై ప్రేమ పూర్తిగా తగ్గిపోయింది. శివకు ఇంకా పెళ్లి కాకపోవడంతో, ఎలాగైనా అతన్ని పెళ్లి చేసుకొని జీవితాంతం సుఖంగా ఉండాలని రజిత భావించింది. ఇందుకోసం తననుపెళ్లి చేసుకోవాలంటూ శివ ముందు ప్రపోజల్ పెట్టింది. ఒకవేళ నీకుపెళ్లి కాకపోయి, పిల్లలు లేకుండా ఉంటే.. కచ్చి తంగా తానుపెళ్లి చేసుకుంటానని శివ చెప్పాడు. దీంతో భర్త, పిల్లల అడ్డు తొలిగించుకుని ప్రియుడితో సుఖంగా ఉండాలని రజిత స్కెచ్ వేసింది. 2025 మార్చి 27న సాయంత్రం 6 గంటలకు పిల్లలను చంపేస్తానని శివకు చెప్పింది రజిత. ఆ పని త్వరగా పూర్తి చేయాలన్నాడు శివప్లాన్ లో భాగంగా పెరుగులో విషంప్లాన్ లో భాగంగా రజిత పెరుగులో విషం కలిపింది. పిల్లలకు పెరుగుతో అన్నం పెట్టింది. భర్త చెన్నయ్య మాత్రం పప్పుతో మాత్రమే అన్న తిని ఫోన్ రావడంతో పనికోసం బయటకు వెళ్లాడు. రాత్రి 11 గంటలకు వచ్చి చూసే సరికి పిల్లలు ముగ్గురు విగత జీవులుగా పడి ఉన్నారు. రజిత మాత్రం కడుపు నొప్పిగాఉందంటూ నాటకం ఆడింది. వెంటనే ఆమెను ఆసుపత్రిలో చేర్చారు చెన్నయ్య .ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు మొద లుపెట్టారు.ముందుగా మహిళ భర్త చెన్నయ్యను అనుమానించిన పోలీసులు చివరికి తల్లే హంతకురాలిని తేల్చారు. రజిత ఆమె ప్రియుడు శివను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# జగ్జీవన్ రామ్ కు భారతరత్న ప్రకటించాలి నేటి యువత జగ్జీవన్ రామ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలి

**ఎస్సీ,ఎస్టీ కేసులలో స్టేషన్ బెయిల్ ఇవ్వొద్దు**
**దళితుల భూములకు పట్టాలు ఇవ్వాలి**
**భూ కబ్జాదారుల పై కఠిన చర్యలు తీసుకోవాలి**
**జగ్జీవన్ జయంతిలో డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్**

**హనుమకొండ : ఏప్రిల్ 05,** :దేశ స్వాతంత్రం కోసం,సాంఘిక సమానత్వం కోసం,దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడిన మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న అవార్డును ప్రకటించాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.శనివారం హనుమకొండ అంబేద్కర్ భవన్ లో షెడ్యూల్డ్



కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత బాబు జగ్జీవన్ రామ్ ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాలన్నారు. దళితులపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వీటిని అరికట్టడంలో పోలీసులు విఫలమవుతున్నారని,ఎస్సీ ఎస్టీ కేసులలో స్టేషన్ బెయిల్ ఇస్తూ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని,అట్రాసిటీ కేసులలో నిందితులకు స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను ఆయన కోరారు.జిల్లా వ్యాప్తంగా దళితులకు చెందిన అసైన్డ్ మరియు పట్టా భూములను ఇతర కులస్తులు కబ్జాలు చేస్తున్నారని,వారిపై కఠిన చర్యలు తీసుకొని దళితుల భూములకు పట్టాలు మంజూరు చేయాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశా రు.ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజా ప్రతిని ధులు ,దళిత ,ప్రజా సంఘాల నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం త్రాగు నీటికై రూ.5,00,000/- (ఐదు లక్షలతో) మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు భూమి పూజ



**ఊర్కొండ : ఏప్రిల్ 05,** ఉర్కొండ పేట ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నఐక్యత ఫౌండేషన్ చైర్మన్‌టాస్క్ -సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.స్వామివారి దర్శనం అనంతరం,దేవాలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం రక్షిత త్రాగు నీటికోసమై దేవాలయకమిటీ కోరికమేరకు,సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ సహకారంతో, రూ.5,00,000/-(ఐదు లక్షలతో)(బోర్ మోటర్ తో సహా)మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు శనివారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ..తన ఇష్టదైవం శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని,అలాగే దేవాలయ కమిటీ విజ్ఞప్తిమేరకు భక్తుల సౌకర్యార్థం ఐక్యత ఫౌండేషన్ సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు శనివారం భూమి పూజ చేయడం జరిగిందని,ఎంతో ప్రాముఖ్యత కలిగిన పబ్బతి ఆంజనేయస్వామి వారికి తన వంతు సేవ చేసుకొనే భాగ్యం దక్కడం సంతోషంగా ఉందని,దేవాలయానికి సంబంధించి ఎలాంటి సహకారానికైన ముందుటామని తెలియజేశారు.దేవాలయ కమిటీ చైర్మన్, పాలక వర్గం సభ్యులు మాట్లాడుతూ..అడగగానే గొప్ప మనసుతో స్పందించి మినరల్ వాటర్ ప్లాంట్, బోర్ మోటర్ ఏర్పాటు చేస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఆంజనేయస్వామి వారి ఆశీస్సులతో ఇంకా ఉన్నత స్థానాలకు చేరుకొని ముందుకు సాగాలని కోరుకుంటున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ పాలకమండలి చైర్మన్ సత్య నారాయణ రెడ్డి, ఈ.వో సత్య చంద్రారెడ్డి,ఊరుకొండ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి,పిఏసిఎస్ మాజీ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి,అయూబ్ పాషా,రమేష్నాయక్,అబ్దుల్ సమీ,గోపి,శ్రీనివాసులు,యూత్ ప్రెసిడెంట్ ఆదినారాయణ, వహీదోద్దీన్,మనోహర్ రెడ్డి, ఆరిఫ్,పాలకమండలి సభ్యులు ఆలయ అర్చకులు దత్తాత్రేయ శర్మ ,మహేష్, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హ్యూమన్ రైట్స్, లోకాయుక్త, రాష్ట్ర సమాచార కమిషన్ లనువెంటనే నియమించండి

## సమాచార హక్కు రక్షణ చట్టం 2005 రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాకర్

**కొమరం బీమ్ ఆసిఫాబాద్:ఏప్రిల్ 05,**

:కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్పట్టణం లో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్, హ్యూమన్ రైట్స్ కమిషన్, లోకయుక్త కమిషన్ లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నియమించాలని కోరారు.రాష్ట్ర సమాచార కమిషన్ పదవి కాలం ఫిబ్రవరి 2023 లో ముగిసిందని, రెండు సంవత్సరాలు అవుతుందని, అప్పటి నుండి సమాచార కమిషన్ ఏర్పాటు చేయక పోవడంతో సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న వేలాది దరఖాస్తులు(అప్పీల్ లు, ఫిర్యాదులు) పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. సమాచార కమిషన్ లేకపోవడంతో ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పిలెట్ అధికారులు సమాచారం అందించడంలో నిర్లక్ష్యం వహించే అవకాశం ఉందని అన్నారు. ప్రజలు కోరే సమాచారం సకాలంలో అందకపోవడం వల్లన చట్టం పైన ప్రజలకు విశ్వాసం పోయే అవకాశం ఉందని అన్నారు. సమాచార హక్కు చట్టం పకడ్బందీగా, పారదర్శకంగా అమలు కావడం కొరకు గతంలో రాష్ట్ర హైకోర్ట్ సూచించిన విధంగా రాష్ట్ర సమాచార కమిషన్



త్వరగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కమిషన్ లేకపోవడంతో డ్రైవర్ లేని బస్సుల ఉందని అన్నారు. ఇప్పటికైనా త్వర గా రాష్ట్ర సమాచార కమిషన్ ను ఏర్పాటు చేసి సమాచార హక్కు చట్టం బలోపేతం గా అమల కొరకు కృషి చేయాలని, రాష్ట్ర ప్రజలకు సహ చట్టంపై నమ్మకం కలిగేలా ప్రభుత్వం చర్య లు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగారి ప్రవీణ్, జిల్లా ము ఖ్య సలహాదారులు ఆర్ కృష్ణ, సిర్పూర్ డివిజన్ అధ్యక్షులు నాగేష్, కాగజ్నగర్ మండల కార్యదర్శి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**–బీఆర్ఎస్ పార్టీ నెక్కొండ నాయకుల డిమాండ్**



**నెక్కొండ: 5 ఏప్రిల్**

వరంగల్ జిల్లా, నెక్కొండ మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి మండల వ్యాప్తంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నెక్కొండ నాయకుల డిమాండ్ చేశారు. శనివారం నెక్కొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో తడిసిన మొక్కలను పరిశీలించి మాట్లాడుతూ: అకాల వర్షం కారణంగా తడిసిన మొక్కలను ప్రభుత్వమే గిట్టుబాటు ధరకు కొని రైతులను ఆదుకోవాలని, తడిసిన వడ్లకు సైతం బోనస్ అందించాలని కోరారు.అలాగే స్థానిక ఎమ్మెల్యే, అధికార యంత్రాంగం స్పందించి నెక్కొండ మండల వ్యాప్తంగా అధికారులతో సర్వే చేయించి నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి నష్టపోయినా ప్రతి రైతును కూడా ఆదుకోవాలని లేని పక్షంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో రైతుల తరుపున పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మారం రాము, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, మండల నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివ కుమార్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొణిజెటి బిక్షపతి, బొల్లెబోయిన విరస్వామి, మాజీ సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి, దాసరి శ్రీనివాస్, ఈదునూరి యాకయ్య, కారింగుల సురేష్ గౌడ్, పొడిశెట్టి సత్యం, గరికపాటి కృష్ణారావు, గరికపాటి శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి రాజు, డోలి రవి, మాతంగి రాజు, గుంటుక నర్సయ్య, ఈదునూరి శ్రీనాథ్, కందిమల్ల కర్ణాకర్, రేగుల అశోక్, ఆకులపెల్లి నరేష్, ఒగ్గు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

## పెంచికల్ పేట్ ఎస్సై కొమురయ్యపోలీస్ శాఖ ఆధ్వర్యంలో

**పెంచికల్ పేట్:ఏప్రిల్ 05**



:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం పెంచికల్ పేట్ మండల కేంద్రంలో..సైబర్ నేరాల పై అవగాహన సదస్సు నిర్వహిం చారు. సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కొమురయ్య అన్నారు. శుక్రవారం రాత్రి ఎర్రగుంట గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాజాత బృందం తో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 డయల్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా చదువు, క్రీడలపై దృష్టి సారించాలని ఆయన అన్నారు. గుడుంబా మద్యం గ్రామాల్లో విక్రయిస్తే కఠినంగా వ్యవహరిస్తామని ఆయన అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. మూఢనమ్మకాలు, మారకద్రవ్యల వినియోగం వలన వల్ల జరిగే నష్టాలు, ఫోక్సో కేసుల పర్యవసానాలు, సీసీ కెమెరాల ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృందం సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కమ్యూనిస్టు కృషి చేయాలి

**-ఎంసిపిఐయు ఇన్చార్జి కామ్రేడ్ కన్నం వెంకన్న**



**నెక్కొండ: 5 ఏప్రిల్**

వరంగల్ జిల్లా,నెక్కొండ మండలం,రెడ్లవాడ గ్రామంలో ఎంసిపి ఐయు పార్టీ మండల కమిటీ సమావేశం కామ్రేడ్ మేకల యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి కామ్రేడ్ కన్నం వెంకన్న మాట్లాడుతూ: పార్టీ నిర్మాణం ముందుకు తీసుకెళ్లాలని అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి ఉత్సవాల కార్యక్రమాలను విజయ వంతం చేయాలని అదేవిధంగా రెడ్లవాడలో అమరజీవి పోలేపల్లి లచ్చుమయ్య మొదటి వర్ధంతి సభను జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గాజుల వెంకటయ్య, ఎండి అల్లి సాహెబ్, గడ్డం సాంబయ్య, కాయితోజు రాంబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**ఓదెల: ఏప్రిల్ 5** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ వద్ద భారత దేశ మాజి ఉప ప్రధాని బాబు జగ్జివన్ రామ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ,పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి ఛైర్మెన్ గుండేటి ఐలయ్య యాదవ్ స్థానిక నాయకులతో కలిసి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న పీడిత దళిత దీనజనుల కోసం శ్రమించిన సంస్కరణల యో ధుడు జగ్జీవన్ రామ్ మరి ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని, భారతదేశంలో వలసవాదానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న స్వాతంత్రోద్యమ పోరాటంతో పాటు కుల నిర్మూలన, సామాజిక సంస్కరణ ఉద్యమాల్లో కీలకంగా పని చేశారు అని అన్నారు.భారత దేశ స్వరాజ్య ఉద్యమంతో పాటు తదనంతరం జరిగిన దేశ పునర్ని ర్మాణంతో ముడిపడిన ఆయన జీవితం రాజకీయ, సామాజిక, చారిత్రక ప్రాధాన్యత కలిగి ఉన్నది అని ఆయన అన్నారు.స్థానిక నాయకులతో కలిసి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాసారపు శ్రీనివాస్, అల్ల%శీ% సతీష్, గాజుల శివశంకర్, జంగం కొంరయ్య, కందుల అశోక్ , మాటూరి ఎల్లయ్య, తోట గట్టయ్య, మేర శంకరయ్య, బోయిని కుమార్, అసరి వెంకటేష్, పేరం కొమురయ్య, దొంగల రవి, బండారి చెంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 15 నుంచి సీఎం రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటన



**హైదరాబాద్ : ఏప్రిల్ 5,** :8 రోజుల పాటు జపాన్‌లో పర్యటించనున్న రేవంత్‌తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యంగా సీఎం పర్యటన జపాన్‌లో కొత్త సాంకేతిక పరిజ్ఞానం..
ఏఐ ఆధారిత అభివృద్ధిపై అధ్యయనం చేయనున్న రేవంత్‌స్కిల్ వర్సిటీ కోసం సాంకేతిక అభివృద్ధిపై అధ్యయనం అభివద్ధిలో భాగస్వామ్యంకావాలని జపాన్‌ను కోరే అవకాశం.

# ఉత్సహాం గా సన్నబియ్యం పంపిణి

**పేదల ఆకలి తీర్చే ప్రభుత్వం మంత్రి కొండా సురేఖ**

**వరంగల్ జిల్లా: ఏప్రిల్ 05.** కరీమాబాద్ ఎస్ఆర్ఆర్ తోట 32 వ డివిజన్ లోని ఉత్సహంగా సన్న బియ్యం పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తూర్పు శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మేయర్, కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లతో పాటు స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మా - రవి .డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కొండా అభిమానులు, ప్రజలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

# సీసాలో ఆకట్టుకున్న శ్రీ రాములవారి విగ్రహాలు

**సూర్యాపేట : ఏప్రిల్ 5,**:సీసాలో శ్రీరాముల విగ్రహాలు ఆకట్టుకుం టున్నాయి. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 25 వ వార్డుకు చెందిన కూరేళ్ల పోతులూరాచారి వృత్తి రీత్యా కార్పెంటర్ పనిచేస్తూ జీవనం సాగిస్తూ వివిధ రకాల కళాఖండాలను సీసాలలో బంధించడం ఆయన అలవాటు. గతంలో అనేక రకాల రాజకీయ నాయకుల,జాతీయ నాయకుల బొమ్మలను సీసాలో తన ప్రతిభతో బంధించాడు. ఈనెల 6న జరిగే శ్రీరామ నవమి సందర్భంగా బాల రాముడు, శ్రీరాములవారు ,లక్ష్మణుడు, సీతాదేవి, ఆంజనేయస్వామి విగ్రహాల బొమ్మలను సీసాలో పెట్టి ప్రదర్శిస్తున్నాడు. ఒక్కొక్క బొమ్మను 20 రోజులు చొప్పున సుమారు 80రోజులు పాటు శ్రమించి ఈ బొమ్మలను తయారు చేయగా ఆయన ప్రతిభను అందరూ ఆసక్తిగా తిలకిస్తున్నారు.

## నేటి మధ్యాహ్నం 12 గంటలకు అయోధ్యలో అద్భుత ఆవిష్కృతం



**భద్రాచలం : ఏప్రిల్ 5,** : ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు అయోధ్యలోని బాలరాముడి ఆలయంలో అద్భు తం ఆవిష్కృతం కానుంది. చైత్రశుద్ధ నవమి రోజున శ్రీరాముడు జన్మించాడు. అందుకే శ్రీరామనవమిని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిం దువులు పెద్ద పండుగలా జరుపుకుంటారు.అదే రోజున సీతారాముల కల్యాణాన్ని నిర్వహిస్తారు. ఇప్పటికే శ్రీరామనవమి ముందస్తు వేడుకలు దేశవ్యాప్తంగా ప్రారంభం అయినట్లు తెలుస్తోంది.రేపు బాలరాముడికి సూర్యభగవానుడు సూర్య తిలకం దిద్దే దృశ్యాలు భక్తులు వీక్షించేందుకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఈ అద్భుత దృశ్యం కనువిందు చేయనుంది. గతేడాది శ్రీరామనవమికి తొలిసారి ఆదిత్య భగవానుడు బాలరాముడిని తాకిన విషయం తెలిసిందే.ప్రతి ఏడాది శ్రీరామనవమికి బాలరాముడి నుదిటి పైకి భానుడి కిరణాలు ప్రసరించేలా ఆలయాన్ని నిర్మించారు. కాంతి గుడి శిఖరాన్ని తాకే మూడో అంతస్తు నుంచి గర్భగుడిలోని విగ్రహాన్ని చేరేలా కుంభాకార, పుటాకార కటకాలను నిర్మాణ సమయంలో అమర్చిన విషయం తెలిసిందే.

# కుటుంబ సమేతంగా భద్రాద్రి రామయ్య పెళ్లికి సీఎం రేవంత్ రెడ్డి



**భద్రాద్రి : ఏప్రిల్ 5,**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పవిత్ర గోదావరి నది ఒడ్డున కొలువైన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం లో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించు కొని ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నారు.గత నెల 30 వ తేదీన ప్రారంభమైన శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవాలు ఏప్రిల్ 12వ తేదీ వరకు కొనసాగునున్నాయి.ఈ నేపథ్యంలోతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భద్రాచలం పర్యటన ఖరారు అయింది. రేపు ఉదయం భద్రాచలా నికి తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,పయ నం కానున్నారు.కుటుంబ సమేతంగా భద్రాద్రి రామయ్య ను దర్శించుకోబోతున్నారు ఇక ఈ సందర్భంగా కుటుంబ సమేతంగా భద్రాద్రి రాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించబోతున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఇక సీఎం రేవంత్ రెడ్డి వెంట తెలంగాణ పలువురు మంత్రులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నేతలు అలాగే అధికారులు కూడా రానున్నారని తెలుస్తోంది.ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటన నేపథ్యంలో పోలీసులు కూడా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా చూస్తున్నారు.

# భద్రాది కొత్తగూడెం జిల్లాలో 86 మంది మావోయిస్టు లొంగుబాటు



**భద్రాది జిల్లా: ఏప్రిల్ 05,** :భద్రాద్రి కొత్తగూడెం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆపరేషన్ చేయూత కార్యక్రమంలో భాగంగా మల్టీ జోన్-1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి ఎదుట 86 మంది మావోయిస్టు దళ సభ్యులు ఈరోజు లొంగిపోయారు.లొంగిపోయిన మావోయిస్టు లు బీజాపూర్ జిల్లా, సుఖ్మ జిల్లా సభ్యులుగా తెలిసింది, మావోయిస్టు పార్టీ పేరుతో బలవంతపు వసూళ్లు అపాలని పోలీసు లు నిర్ణయించారు.. ఆది వాసీ ప్రాంతాల అభివృద్ధికి అడ్డంకిగా మారారు.దీంతో పోలీసులు స్పెషల్ ఆపరేషన్ తలపెట్టారు. ఈ నేపథ్యంలో గత నాలుగు నెలల్లో భారీ ఎత్తున మావోయిస్టు సభ్యులు లొంగిపోయారు.లొంగిపోయిన మావోయిస్టుల్లో 20 మంది మహిళలు, 66 మంది,పురుషులు ఉన్నారు.గత నాలుగు నెలల్లో జిల్లా వ్యాప్తంగా 66 మంది మావో యిస్టులు అరెస్ట్ అయ్యారు. 203 మంది లొంగిపోయా రు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు 25 వేల రూపాయల చెక్కును ఐజీ అందజేశారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ములుగు జిల్లా ఎస్పీ శబరీష్, పలు వురు పోలీస్ అధికారులు ఉన్నారు. అజ్ఞాతాన్ని వీడం డి.. జనజీవన స్రవంతిలో కలవండి.

# శ్రీరామనవమి వేడుకలకు అయోధ్య ముస్తాబు

**న్యూఢిల్లీ,ఏప్రిల్5:** శ్రీరామ నవమి వేడుకలకు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య ముస్తాబవుతోంది. అక్కడ నూతనంగా నిర్మించిన రామ మందిరాన్ని ఆలయ అధికారులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆదివారం నవమి సందర్భంగా ఆలయంలో బాల రాముడికి ప్రత్యేకంగా అభిషేకాలు, పూజలు నిర్వహించనున్నారు. అంతేకాదు మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో సూర్య తిలకం దిద్దనున్నారు. సూర్య కిరణాలు దాదాపు నాలుగు నిమిషాల పాటు బాల రామయ్య నుదుటిపై పడనున్నాయి. ప్రత్యక్ష దైవంగా భావించే సూర్యనారాయణుడు తన కిరణాలతో బాలరామయ్యకు తిలకం దిద్దనున్నాడు. ఈ వేడుకను తిలకించేందుకు ట్రస్ట్ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఇక నవమి రోజు ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు అభిషేకం, ఉదయం 10.40 గంటల నుంచి 11.45గంటల మధ్య ఆరాధన కార్యక్రమాలు జరగనున్నట్లు ఆలయ ట్రస్ట్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా, ఏటా శ్రీరామనవమి రోజున రాముడి విగ్రహం నుదుటన సూర్య కిరణాలు ప్రసరించేలా అధికారులు ఆలయ నిర్మాణంలో ప్రత్యేక వ్యవస్థను రూపొందించారు. ఆలయం మూడో అంస్తు నుంచి గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్య కిరణాలు పడేలా ఏర్పాట్లు చేశారు. ఇందు కోసం పరిమిత సంఖ్యలో పైపులు, కుంభాకార, పుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు.

# ప్రతి రేషన్ షాప్ పై మానిటరింగ్ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**ప్రతీ 500 రేషన్ కార్డులకు ఒక రేషన్ షాపు ఏర్పాటుకు కృషి**
**త్వరలో గోధుమలు కూడా పంపిణీ చేస్తామని హామీ**
**ఇబ్రహీంపట్నం మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి**

**ఇబ్రహీంపట్నం : ఏప్రిల్ 6,** :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఉదయం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని అబ్దుల్లాపూర్ మెట్,ఇబ్రహీంపట్నం మండ లాలలో మున్సిపల్ కేంద్రంలో రేషన్ షాప్ లవద్ద ఏర్పాటు చేసిన సన్న బియ్యంపంపిణీ లోఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొని, లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ 23వ చేనమోని యాదగిరి వార్డులో సన్న బియ్యం పంపిణీదారులు కుటుంబ సభ్యులను పలకరించి వారికి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యం అన్న భోజనం నాయకులతో కలిసి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ..ప్రతి పేదవాడు సంతోషంగా ఉండాలనేది ప్రజా ప్రభుత్వం ఉద్దేశంఅనిఅర్హులైన ప్రతిఒక్కరు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమప థకాలను, సద్వినియో గంచేసుకోవాలనిఅన్నారు.మహిళలను ఆర్థికంగాఅభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభు త్వం కృషి చేస్తుందని మహాలక్ష్మి,గృహజ్యోతి,ఇందిరమ్మ ఇల్లు,ఇందిరమ్మ ఆత్మీయ బరోసా వంటిపథకాలనుఅందిస్తున్నామన్నారు.దేశంలో ఏ రాష్ట్రం చేయలేని విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేద ప్రజలు సంతోషంగా ఉండాలని సన్న బియ్యంప ంపిణీచేస్తున్నారని తెలిపారు. నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసంద్వారా 3లక్షలవర కుస్వయం ఉపాధికల్పించడం కోసం రుణాలను అందిస్తున్నా మనితెలిపారు. ఈకార్యక్ర మంలో ఇబ్రహీంపట్నంఆర్డీఓఅనంతరెడ్డి,జిల్లాపౌరసరపాలఅధికారిశ్రీనివాసరావు,ఎంఆర్వో లు సుదర్శన్ రెడ్డి,సునీత రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్లు చిలుక మధుసూదన్ రెడ్డి,కంబాలపల్లి గురునాథ్ రెడ్డి,సింగల్ విండో చైర్మన్లు, మాజీప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ మండల, మున్సిపల్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,రేషన్ డీలర్లు, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నేడు పాంబన్ వంతెనను ప్రారంభించనున్న ప్రధాని



**తమిళనాడు : మార్చి 5** :దేశంలో మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సీ బ్రిడ్జి ప్రారంభానికి ముస్తాబైంది. తమిళనాడు లోని రామనాథపురం జిల్లాలో రూ.535 కోట్లతో నూతనంగా నిర్మించిన పాంబన్ వంతెనను ప్రధాని మోదీ ఆదివారం జాతికి అంకితం చేయనున్నట్లు దక్షిణ రైల్వే తెలిపింది. ఈ కార్యక్రమాన్ని శ్రీరామనవమి రోజున మధ్యాహ్నం 12.45 గంటల సమయంలో ప్రధాని పాంబన్ నుంచి రిమోట్ పద్ధతిలో వంతెన వర్టికల్ లిఫ్ట్ మెకానిజాన్ని ప్రారంభిస్తారు.

# అంబేద్కర్ జాతర కమిటీ ఎన్నిక



**/మద్దూరు, (ఏప్రిల్ 5) :** మద్దూరు పట్టణ కేంద్రంలోని ఐబి దగ్గర 3వ అంబేద్కర్ జాతర మద్దూరు మండల నూతన కమిటీని శనివారం నారాయణపేట జిల్లా అధ్యక్షులు మహేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అద్యక్షు లుగా టీ దాసు,అధ్యక్షుడిగా దుబాయ్ కృష్ణ,ఉపాధ్యక్షులుగా ప్రవీణ్ కుమార్, మణికంఠ,సంజీవ్,ప్రధాన కార్యదర్శిగా కృష్ణ, వర్కింగ్ ప్రసిడెంట్ గా పొన్న య్య,కోశాధికారిగా బాలరాజ్ ,విజయ్ కుమార్,సహాయ కార్యదర్శిగా చెన్నప్ప,భీంరాజ్,ప్రచార కార్యదర్శిగా మోహన్ శేఖర్,ఇంగేష్,,కేశవులు సలహాదారులుగా నాగరాజ్,కె. సాయిలు,ఎ ^న్మంతు,సోషల్ మీడియా విభాగం సభ్యులుగా కృష్ణ,వంశీ, నరేష్,చింటూను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో చిన్నయ్య, హనుమంతు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాధవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాతరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వనవసుల వికాసమే భారత దేశ వికాసం



**ములుగు తేది 05 05 2025** :శనివారం4.4.2025 రోజున గిరిజన విద్యార్థుల విధ్య అబివృద్ధి కోసం శ్రీరామ విద్యార్థి నిలయము ప్రవేశ పరీక్షకు 2025 -2026 గాను వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో వివిధ విద్యార్థినిలయాలలో ప్రత్యేక తర్ఫీదును అందిస్తూ అనావాసుల జీవితాలు వెలుగులు నింపేందుకు హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ఇప్పుడు పదవ తరగతి రాసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. శ్రీరామ విద్యార్థినిలయ ప్రత్యేకతలు ఇంటర్ డిగ్రీ ఐఐటి బీఫార్మసీ, ఫార్మసీ డి, ఇంజనీరింగ్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ డిప్లమా మొదలైన కోర్సులకు ప్రోత్సాహమును అందించబడును. కంప్యూటర్ విద్య నందు ప్రత్యేక శిక్షణ అందించబడును. ప్రభుత్వ ఉద్యోగుల పోటీ పరీక్షలకు శిక్షణను ఇవ్వబడును. ఆంగ్ల భాష బోధనపై ప్రత్యేక శిక్షణను అందించబడును. ఇప్పుడు ఉన్న పోటీ ప్రపంచంలోఅందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం సాధ్యం కాదు కాబట్టి కళాశాల విద్యతో పాటు, వృత్తి విద్య కోర్సులకు ప్రత్యక్ష శిక్షణ ఉంటుంది. వనవాసి యొక్క సంస్కృతి ఆటల యందు ప్రోత్సాహము అందించబడును. ఈ యొక్క సమాచారాన్ని తెలుసుకొనుటకు మీ పరిధిలో గల వివిధ వనవాసి పరిషత్ విద్యాలయాలలో తగు సమాచారాన్ని పొందవచ్చు. సమ్మక్క సార్లమ్మ విద్యార్థి నిలయం తాడ్వాయి నందు పొందవచ్చును, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొమరం భీమ్ విద్యార్థి నిలయం చర్ల నందు పొందవచ్చును. రాంజీ గోండు విద్యార్థి నిలయం బెల్లంపల్లి, శ్రీ నాగోబా విద్యార్థి నిలయం ఇంద్రవెల్లి, అదిలాబాద్. శ్రీ మల్లికార్జున విద్యార్థి నిలయం అచ్చంపేట మరియు శ్ శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ నిలయం కొత్తగూడెం తెలంగాణ వ్యాప్తంగా అవకాశాన్ని వనవాసి పిల్లలందరూ అందుకునేలా సహకరించవలసిందిగా వేడుకుంటున్నాం. వనవసి కళ్యాణ పరిషత్తు ములుగు జిల్ల కార్యదర్శి మైపాతి సంతోష్ కుమార్

# నేడు సత్య హరిశ్చంద్ర నాటక ప్రదర్శన



**మద్దూరు, (ఏప్రిల్ 5) :** మద్దూరు మండలం చింతల్ దిన్నె గ్రామంలోని రామలక్ష్మణబండ రామాల యం దగ్గర రాత్రి 8 గంటల నుండి శ్రీ సత్య హరిశ్చంద్ర పౌరాణిక పూర్తి నాటకం ఉచిత ప్రదర్శన ఉంటుందని నాటక నిర్వాహకులు దానం బాలప్ప తెలిపారు. ఈ నాటకంలో వాగ్గేయ కళాకారుడు గోరేటి వెంకన్నతో పాటు ప్రముఖ కళాకారులు నటిస్తున్నారని అన్నారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రామో విగ్రహవాన్ ధర్మః





రామో విగ్రహవాన్ ధర్మః అన్నారు. అంటే మూర్తీభవించిన ధర్మస్వరూపుడు శ్రీరామచంద్రుడు. మానవుడు ఎలా నడుచుకోవాలో..ఎలా ఉండాలో చెప్పిన మార్గమే రామాయణం. వాల్మీకి మహర్షి రామాయణం కావ్యాన్ని అందించి ప్రపంచానికి మార్గం చూపిన మహానుభావుడు. రాముడు ఎంతగొప్పవాడో... రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి కూడా అంతే గొప్పవడాని చెప్పాలి. భూమ్మీద రాముడు మానవుడిగా నడయాడి ధర్మాన్ని ఆచరించి చూపిన మహానుభావుడు. అందుకే మహాత్ముడైన రాముడి నడక నేటికీ అనుసరణీయంగా మారిందని చెప్పుకుంటుంటాం. అవతార పురుషుడుగా, మానవాళికి మంచి మార్గాన్ని చూపేందుకు మనిషి రూపంలో భూమి మీద జన్మించిన మహావిష్ణువు ఎందరికో ఇలువేల్పుగా నిత్యం నీరాజనాలందుకుంటున్న వాడు శ్రీరామ చంద్రప్రభువు. సాక్షాత్తు శ్రీమహావిష్ణువు మానవుడిగా అవతరించిన అవతారం రామావతారం. రామాయణ కాలాన్ని త్రేతాయుగంగా చెప్పుకుంటున్నా అది ఎప్పుడు జరిగిందన్నది ఇప్పటికీ లెక్క కట్టలేకున్నా, ఆ సీతారాములు మాత్రం నిత్యం మన ఇళ్లలో కొలువై ఉంటున్నారు. వాల్మీకి మహర్షి విరచిత రామాయణ మహాకావ్యానికి అంతటి ఉత్కృష్టత ఉంది. శ్రీమహావిష్ణువు పరిపూర్ణ మానవుడిగా దాల్చిన అవతారం శ్రీరామావతారం. మానవ రూపంలో భూమిపై అడుగుపెట్టిన ఆ దివ్యమూర్తి పురుషోత్తముడిగా ఎలా ఉండాలో ఆచరణలో చూపించాడు. చైత్ర మాసం నవమినాడు జన్మించిన శ్రీరాముడు ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా రామరాజ్యాన్ని నెలకొల్పాడు. రామాయణం సకల ధర్మాలకు నిధి. రామాయణ కథానాయకుడు ధర్మాలన్నీ మూర్తీభవించినట్టున్న శ్రీరామచంద్రుడు. ఇంతటి సకల ధర్మసారం కనుకనే రామాయణం నేటికీ ధర్మాలన్నిటికీ ప్రామాణిక మైంది.వాల్మీకి శోకంతో చెప్పిన శ్లోకం ఛందోబద్ధ మైనదని, దాన్ని అనుసరించి రామాయణ మహాకావ్యాన్ని రచించమని బ్రహ్మ అన్నాడు. లోకంలో పర్వతాలు, నదులు,సముద్రాలు ఉన్నంత కాలం రామాయణం విరాజిల్లుతూ శాశ్వత కీర్తిని సంపాదించుకొని ఉంటుందని చెప్పాడు. మహర్షి వాల్మీకి ఆదికవే కాక వేదాంతి, దార్శనికుడు, తపస్వి, ప్రజలకు మార్గదర్శకుడు కూడా. అలాంటి వాల్మీకి రామాయణ రచన కోసం బ్రహ్మ నుంచి ప్రేరణ పొందాడు. ఓ రోజున ఆయన శిష్యులతో కలిసి తమాసా నదీ తీరానికి స్నానం కోసం వెళ్లినప్పుడు క్రౌంచపక్షుల జంటలోని మగపక్షిని ఓ వేటగాడు బాణంతో కొట్టాడు. ఆ దెబ్బకు ఆ పక్షి కిందపడి ప్రాణాలను విడిచింది. ఆ దృశ్యాన్ని చూసిన మహర్షి హృదయం కరుణ రసంతో ద్రవించింది. కళ్లు చెమ్మగిల్లాయి. కంఠం గద్గదమైంది. వెంటనే 'మానిషాద' అనే శ్లోకం ఆయన నోటివెంట అప్రయత్నంగా వచ్చింది. మనసు ఎంతో కల్లోలమైంది. ఆ పరి÷–థసితులలో మరోసారి బ్రహ్మదేవుడు వాల్మీకికి ధైర్యం చెప్పి ఆశీర్వదించాడు. బ్రహ్మదేవుడి ఆ మాటలు వాల్మీకికి మరింత ప్రేరణనిచ్చాయి. ఆ వెంటనే ఆయన యోగాసీనుడై రామచరితంలోని ఘట్టాలను, దృశ్యాలను తన మనోనేత్రంతో చూడగలిగాడు. ఆ వెంటనే రామాయణ రచనకు అంకురార్పణ జరిగింది. ఆయనకు సంబంధించిన ప్రధానమైన పండుగ శ్రీరామనవమి. చైత్రశుద్ధ నవమినాడు పునర్వసు నక్షత్రంలో కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం పన్నెండు గంటలకు అభిజిత్ ముహూర్తంలో శ్రీరామచంద్రుడు జన్మించాడు. అందుకే ఈ పుణ్యదినాన్ని తరతరాలుగా శ్రీరామనవమి పండుగగా అందరూ నిర్వహించు కుంటున్నారు. అలాగే శ్రీరాముడి కళ్యాణం, రాముడు రావణుడిని జయించి అయోధ్యకు తిరిగి వచ్చింది కూడా నవమి నాడేనని పెద్దలు చెబుతారు. అందుకే నవమికి ప్రాధాన్యం ఏర్పడింది. విశ్వామిత్రుడితో అరణ్యానికి వెళ్లిన రాముడు స్వయంవరంలో శివధనస్సును విరిచి సీతను పరిణయమాడాడు. శ్రీరాముడి వివాహం ఆహ్వానాన్ని తెలుసుకున్న దధరథుడు మిథిలకు ప్రయాణమయ్యాడు. చతురంగ బల సమేతుడై వశిష్ఠ వామ దేవ తదితర మహర్షులను వెంటపెట్టుకుని మిథిలానగరానికి చేరాడు. దశరథ మహారాజు ఆగమన వార్తను తెలుసుకుని జనక మహారాజు తన పురోహితుడైన శతానందుడిని వెంటపెట్టుకుని ఎదురు వెళ్లి సాదరంగా స్వాగతం పలికి ఆహ్వానించాడు. తన కుమార్తెను శ్రీరామచంద్రుడికి భార్యగా స్వీకరించమని అభ్యర్థించాడు. దశరథ మహారాజు ఎంతో సంతోషంతో తన సమ్మతిని చెప్పడంతో జనకుడి ఆనందానికి అవధులు లేవు. వెంటనే తన తమ్ముడైన కుశధ్వజుడిని పిలిపించి కల్యాణానికి కావాల్సిన ఏర్పాట్లన్నీ త్వరితగతిన చేశాడు. దశరథ మహారాజు పురోహితుడైన వశిష్ఠ మహర్షి విశ్వామిత్రుడు అంగీకారాన్ని తీసుకుని దశరథ మహారాజు వంశ వృక్షాన్ని వివరించి చెప్పాడు. దశరథుడి వంశంలో బ్రహ్మ, మరిచీ, కశ్యపుడు, సూర్యుడు, మనువు, ఇక్ష్వాకుడు, దిలీపుడు, రఘువు లాంటి ఉత్తములు జన్మించారని, కనుక దశరథుడి వంశవృక్షం మహోన్నత మైందని వశిష్టుడు వివరించాడు. ఈ సందర్భంలో జనక మహారాజు వధువు పక్షం వారు వివాహ సమయంలో ఎంత వినమ్రంగా ఉంటారనటానికి చక్కని ఉదాహరణగా ప్రవర్తించాడు. తన వంశవృక్షాన్ని తానే స్వయంగా వివరించి చెప్పటంలో ఈ వినమ్రత కనుపిస్తుంది. తన వంశంలో నిమిచక్రవర్తి, మిధిచక్రవర్తి, జనకుడు, ఉదావసుడు, నంది వర్ధనుడు, హ్రస్వరోముడు, జనకుడు ఇలా వివరించారు. ఇలా తనవంశ వృక్షాన్ని స్వయంగా దశరథ మహారాజుకు వివరించాడు జనకుడు. ఈ విధంగా పరస్పరం వంశ వృక్షాల వివరణ అయిన తరువాత కల్యాణానికి అంతా సిద్ధమయ్యారు. శ్రీరామ చంద్రప్రభువుకు సీతమ్మను, లక్ష్మణుడికి ఊర్మిళను భరతుడికి మాండవిని, శత్రుఘ్నుడికి శ్రుతకీర్తినిచ్చి వివాహం ఎంతో వైభవంగా జరిపించారు. ఆ తరవాత సీతాకళ్యాణం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అంతా సీతారాముల లాగా వైభవంగా వివాహ మహోత్సవం జరుపుకోవాలని, అంత నిరాడంబరంగా జీవించాలని కోరుకుంటారు. అందుకే రాముడు, సీత ఆదర్శ పురుషులయ్యారు. నిత్యం వారు మనకు ఆరాధ్యులు అయ్యారు.

# సమిష్టి డిమాండ్ తగ్గిపోతోంది



సాధారణంగా సమష్టి డిమాండ్ (మొత్తం డిమాండ్) అంటే ఒక నిర్దిష్ట ధర వద్ద, ఒక నిర్దిష్ట కాలంలో వస్తువులు, సేవలకు మార్పిడి చేయబడిన మొత్తం ద్రవ్యంగా వ్యక్తీకరించబడుతుంది. మొత్తం డిమాండ్‌ను సాధారణంగా వినియోగం, పెట్టుబడి, ప్రభుత్వ వ్యయం, నికర ఎగుమతులు వంటి నాలుగు వనరుల మొత్తంగా వర్ణిస్తారు. ప్రపంచ సమష్టి డిమాండ్ తగ్గడానికి దోహదపడే ప్రధాన అంశాలుగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం, జీవన వ్యయం వంటి వి ఉన్నాయి. ప్రపంచ ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, జీవన వ్యయ సంక్షోభం, ఇంధన ధరలు, వడ్డీ రేటు పెంపుదల, ప్రపంచ పరపతి కఠినత్వం, కొవిడ్ మహమ్మారి పరిణామాలు, లాజిస్టిక్స్ సవాళ్లు, ముడి పదార్థాల కొరత, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, వాణిజ్య అనిశ్చితి మొదలైనవి మొత్తం డిమాండ్ తగ్గడానికి కారణమవుతున్నాయి.సమష్టి డిమాండ్ తగ్గడం వల్ల వాస్తవ స్థూల దేశీయోత్పత్తి, ఆర్థిక ఉత్పత్తి తగ్గే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) ప్రకారం 2025, 2026 సంవత్సరాల్లో ప్రపంచ వృద్ధి 3.3 శాతంగా అంచనా వేయబడింది, ఇది చారిత్రక (2000-19) సగటు 3.7 శాతం కంటే తక్కువ. అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో మందగమనం ప్రపంచ డిమాండ్ బలహీనపడటానికి దోహదం చేస్తుంది. అమెరికా, యూరోపియన్ దేశాల నుండి చైనా, భారతదేశం, బ్రెజిల్ వరకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు ద్రవ్యోల్బణం, వడ్డీరేటు పెంపుదల, ప్రపంచ సరఫరా గొలుసు అంతరాయాలు, భౌగోళిక రాజకీయ అనిశ్చితుల మిశ్రమం కారణంగా తగ్గుతున్న సమష్టి డిమాండ్ సమస్యను ఎదుర్కొంటున్నాయి.అనేక ఇతర ఆర్థిక వ్యవస్థల మాదిరిగానే భారతదేశం కూడా తగ్గుతున్న మొత్తం డిమాండ్ (%గూస్త్రస్త్రతీవస్త్రుఖ్ళవ ణవమ్ఖఅఎ%) ద్వారా గణనీయంగా ప్రభావితమవుతుంది. భారతదేశంలోమొత్తం డిమాండ్‌లో తగ్గుదల ప్రధానంగా తగ్గిన వినియోగం, తగ్గిన పెట్టుబడి, తగ్గుతున్న ప్రభుత్వ వ్యయం, బలహీనమైన నికర ఎగుమతుల నుండి వస్తుంది. ఏదేశమైనా దేశీయ వినియోగంపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. ఇది దాని స్థూల దేశీయోత్పత్తిలో గణనీయమైన భాగాన్ని కలిగి ఉంటుంది. అందువల్ల, డిమాండ్‌లో ఏదైనా మందగమనం ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాలలో భిన్న పరిణామాలను కలిగిస్తుంది. ఆర్థిక మాంద్యం, పేదరికం, అసమానత, రాజకీయ అస్థిరత, ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంపై ప్రభావం, నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎలు) వంటి విస్తృత ఆర్థిక పరిణామాల కారణంగా భారతదేశం తగ్గుతున్న మొత్తం డిమాండ్ ద్వారా తీవ్రంగా ప్రభావితమవుతుంది.ఈ ప్రభావాలు ఉపాధి నుండి వ్యాపార పెట్టుబడి, ఎగుమతులు, ఆర్థిక ఆరోగ్యం వరకు వివిధ రంగాలలో అలలు రేపుతాయి. భారతదేశంలో మొత్తం డిమాండ్‌ను ప్రభావితం చేసే కీలక అంశాలు చూసినపుడు ద్రవ్యోల్బణ ఒత్తిడి ఫిబ్రవరి 2025లో 3.6%. ఇది కొనుగోలు శక్తిని తగ్గిస్తుంది, వినియోగాన్ని ప్రభావితం చేస్తుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ద్రవ్యోల్బణ ఒత్తిళ్లకు ప్రతిస్పందనగా వడ్డీ రేట్లను పెంచింది, ఇది ప్రైవేట్ పెట్టుబడి, వినియోగాన్ని తగ్గించవచ్చు, ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో అమెరికా, చైనా మందగమనం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కోవిడ్ మహమ్మారి వంటి ప్రపంచ అంశాలు భారతదేశ ఎగుమతులు, పెట్టుబడి రాకపోకలు ద్రవ్యోల్బణంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి.ప్రభుత్వ సంస్కరణలు వస్తువులు, సేవల పన్ను (జిఎస్‌టి), మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి నిర్మాణాత్మక సంస్కరణలు దేశీయ తయారీ, పెట్టుబడి ఎగుమతులను పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయితే, వాటి పూర్తి ప్రభావాలు కార్యరూపం దాల్చడానికి సమయం పట్టవచ్చు. డిసెంబర్ 2024లో, భారత దేశంలో ప్రైవేట్ వినియోగం స్థూల దేశీయోత్పత్తిలో 64.8% వాటాను కలిగి ఉంది. కొవిడ్ మహమ్మారి తర్వాత గ్రామీణ భారతదేశం గణనీయమైన కోలుకుంది. అయినప్పటికీ పట్టణ ప్రాంతాలు ఇప్పటికీ మొత్తం వినియోగంలో ఎక్కువ వాటాను కలిగి ఉన్నాయి. అయితే, వ్యవసాయ ఇబ్బందులు, ఆదాయ అసమానత ఇతర నిర్మాణాత్మక సవాళ్ల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో వినియోగ వృద్ధి కొద్దిగా నెమ్మదిగా ఉంది. భారతదేశ రిటైల్ రంగం దేశ స్థూల దేశీయోత్పత్తికి దాదాపు 10% దోహదపడుతుంది.వచ్చే దశాబ్దంలో దాదాపు 9- 10% కాంపౌండ్ వార్షిక వృద్ధి రేటు (సిఎజిఆర్) వద్ద వృద్ధి చెందుతుందని అంచనా వేయబడింది, 2032 నాటికి దాదాపు %వి%2 ట్రిలియన్ల విలువను చేరుకుంటుంది. భారతదేశ వినియోగదారుల విశ్వాసం హెచ్చుతగ్గులకు లోనవుతోంది. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, అధిక ఇంధన ధరలు ఉపాధి ఆందోళనల కారణంగా 2024లో వినియోగదారుల ఆశావాదం తగ్గినట్లు నీల్సన్ ఐక్యూ వినియోగదారుల విశ్వాస సూచిక చూపించింది.సాంకేతికత, ఇ- కామర్స్, తయారీ వంటి రంగాలలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ప్రవాహాలు బలంగా ఉన్నాయి. 2024లో, ఏప్రిల్- డిసెంబర్ కాలంలో భారతదేశ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ) 27% పెరిగాయి. అయితే, అధిక నిష్క్రమణల కారణంగా నికర ఎఫ్‌డిఐ తగ్గింది. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో, భారతదేశ ప్రభుత్వ వ్యయం 48.21 లక్షల కోట్లుగా అంచనా వేయబడింది, ఇది స్థూల దేశీయోత్పత్తి లో 19.4%.ఈ భాగాలలో ఏదైనా తగ్గుదల సమిష్టి డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది.మెరుగుపరచడానికి చర్యలు ఒక దేశం కేంద్రబ్యాంకు నియంత్రణలో ఉన్న ద్రవ్యవిధానం, రుణ వ్యయాలు, పెట్టుబడి, వినియోగదారుల ఖర్చులను ప్రభావితం చేయడం ద్వారా మొత్తం డిమాండ్‌ను నేరుగా ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు అమెరికాలోని ఫెడరల్ రిజర్వ్, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ (ఇసిబి) ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరిచేందుకు వారి బెంచ్‌మార్క్ వడ్డీ రేట్లను తగ్గించవచ్చు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ జపాన్ గతంలో ప్రతికూల వడ్డీ రేట్లతో ప్రయోగాలు చేశాయి.

## బుద్ధగయపై ఎందుకీ రాద్ధాంతం?

బౌద్ధ సాంప్రదాయంలో బుద్ధ గయకు విశిష్టమైన స్థానమున్నది. ప్రపంచాన్ని ఆయుధాలతో కాకుండా ఆశయాలతో సమత, మమత, కరుణలతో జయించిన మతం బౌద్ధం. అటువంటి మహెూన్నత మతానికి బుద్ధ గయ తో విడదీయరాని బంధమున్నది. గౌతమ బుద్ధుడు సత్యాన్వేషణ కోసం తిరిగి తిరిగి ఈ నేలన చేరి తన మార్గాన్ని కనుగొన్నది ఇక్కడే. ఇది



అందరికీ తెలిసిందే. సామ్రాట్ అశోకుడు తాను బౌద్ధాన్ని స్వీకరించిన తర్వాత బౌద్ధం విస్తరించిన నేలలో అనేక చోట్లలో తన స్థూపాలను నిర్మించాడు. అందులో బుద్ధుడు జన్మించిన లుంబిని మొదలుకొని మహాపరి నిర్వాణం పొందిన కుషినారా (నేటి కుషి నగర్) వరకు 84 వేల స్థూపాలను స్థూపాలను నిర్మించినట్టు శిలా శాసనం ద్వారా తెలుస్తున్నది.నిజానికి బౌద్ధం మరొకసారి ప్రపంచమంతా విస్తరిస్తున్నదంటే ఈ స్థూపాల ఆధారమే ప్రధానం. ఒకవేళ అశోకుడు ఆ రోజు స్థూపాల నిర్మాణం జరిపి ఉండకపోతే బౌద్ధాన్ని కట్టుకథలని తేల్చి వేసేవారు. అటువంటి స్థూపాలు, శిలా శాసనాలలో భాగమే బుద్ధ గయ స్థూపం. అందుకే కట్టుకథ కాదు. కల్పితం కాదు. బుద్ధ గయ గౌతమ బుద్ధుడు నిరంజన నది ఒడ్డున ఉన్న బోధి వృక్షం కింద ఎన్నో రోజులు దీర్ఘ చింతనలో ఉండి, తాను అన్వేషిస్తున్నసత్యాన్ని కనుగొన్నట్టు మనకు చరిత్ర ఆధారాలున్నాయి. అప్పటి వరకు అక్కడ ఎటువంటి మతాలు, దేవుళ్లు ఉన్నట్టు ఎటువంటి పురాతత్వ, చారిత్రక ఆధారాలు లేవు. అంటే బుద్ధ గయ బౌద్ధుల ఆరాధన స్థలం.ఇందులో ఎటువంటి వివాదం లేదు. అయితే బుద్ధ గయ ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా గొప్ప దర్శనీయ స్థలం. ఏటా కొన్ని లక్షల మంది బుద్ధ గయను సందర్శిస్తుంటారు. అయితే ఈ రోజు బుద్ధ గయ మరొక సారి చర్చలోకి వచ్చింది. గత రెండు నెలలకు పైగా బౌద్ధ సంఘాలు, బౌద్ధ బిక్కులు బుద్ధ గయ బౌద్ధులదే అంటూ, ఇది ఇతరుల పాలనలలో అంటే ఇతరుల జోక్యంతో కొనసాగకూడదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

# ఐపీఎల్‌కు ఎదురు కట్నం చదివించుకుంటున్నావేంట్రా




ఐపీఎల్ 2025 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ రెండో విజయాన్ని అందుకుంది. ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచ్‌లల్లో రెండింట్లో గెలిచింది. మొత్తం నాలుగు పాయింట్లను తన ఖాతాలో వేసుకుంది. పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో నిలిచింది. 8వ తేదీన నెక్స్ట్ మ్యాచ్ ఆడబోతోంది. కోల్‌కత నైట్‌రైడర్స్‌ను ఢీ కొట్టనుంది.ఈ సీజన్‌లో ఆడిన తొలి మ్యాచ్‌లో ఢిల్లీ కేపిటల్స్ చేతిలో ఓడింది లక్నో సూపర్ జెయింట్స్. రెండో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై ఘన విజయం సాధించింది. ఆ తరువాత పంజాబ్ కింగ్స్ చేతిలో చతికిలపడింది. ఇప్పుడు తన సొంత గడ్డపై ముంబై ఇండియన్స్‌ను మట్టికరిపించింది.తొలుత బ్యాటింగ్‌కు దిగిన లోకల్ టీమ్ లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లల్లో ఎనిమిది వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. ఓపెనర్ మిఛెల్ మార్ష్ టాప్ స్కోరర్. 60 పరుగులతో అదరగొట్టాడు. మరో ఓపెనర్ ఎయిడెన్ మార్క్‌రమ్- 53, మిడిలార్డర్‌లో ఆయుష్ బదోనీ- 30, డేవిడ్ మిల్లర్ 27 పరుగులు చేయడంతో స్కోర్ 200 దాటింది.అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్ ఈ స్కోర్‌ను అందుకోలేకపోయింది. అయిదు వికెట్ల నష్టానికి 191 పరుగులే చేయగలిగింది. రోహిత్ శర్మ గైర్హాజర్ అయిన గేమ్ ఇది. ఓపెనర్లు విల్ జాక్స్, రియాన్ రికెల్టన్ విఫలం అయ్యారు. టాప్ ఆర్డర్ బ్యాటర్లు నమన్ ధీర్- 46, సూర్యకుమార్ యాదవ్- 67 మాత్రమే దుమ్ము దులిపారు.డెత్ ఓవర్లల్లో హార్దిక్ పాండ్యా దూకుడుగా ఆడినా అప్పటికే మ్యాచ్ చేజారింది. 16 బంతుల్లో రెండు ఫోర్లు, ఒక భారీ సిక్స్‌తో 28 పరుగులు చేశాడు హార్దిక్ పాండ్యా. నాటౌట్‌గా నిలిచాడు. అతని మెరుపు ఇన్నింగ్.. ఓటమి అంతర్యాన్ని తగ్గించగలిగిందే గానీ.. ఓటమి నుంచి జట్టును కాపాడలేకపోయింది.కాగా- ఈ మ్యాచ్‌లో నమన్ ధీర్ వికెట్‌ను తీసిన లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్ దిగ్వేష్ రాఠీ మరోసారి వార్తల్లోకెక్కాడు. అతనిపై భారీ జరిమానా పడంది. వికెట్ తీసిన తరువాత అతన్ని కించపరిచేలా ప్రవర్తించాడు. వికెట్ పడ్డ అనంతరం రైటింగ్ ఇన్ పై నోట్ బుక్ సంకేతాలు ఇచ్చాడు. ఇది అతనిపై జరిమానా పడటానికి కారణమైంది.అతనికి చెల్లించాల్సిన మ్యాచ్ ఫీజులో మొత్తం 25 శాతం మేర కోత పెట్టింది బీసీసీఐ. అంతకుముందు మ్యాచ్‌లో కూడా ఇలాగే వ్యవహరించిన విషయం తెలిసిందే. పంజాబ్ కింగ్స్‌పై జరిగిన మ్యాచ్‌లో ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్యా అవుట్ అయిన తరువాత ఇలాగే- చేత్తో ఏదో రాస్తున్నట్లు ఫోజు ఇచ్చాడు.నిజానికి- ఐపీఎల్ 2025 మెగా వేలం పాటలో 30 లక్షల రూపాయల బేస్ ప్రైజ్ కింద అతన్ని జట్టులోకి తీసుకుంది లక్నో సూపర్ జెయింట్స్. ఇప్పుడు వరుసగా రెండు మ్యాచ్‌లల్లో 25 శాతం చొప్పున అంటే 50 శాతం జరిమానా పడటం వల్ల అతని చేతికి వచ్చేదేమీ ఉండకపోవచ్చు. పైగా ఎదురు కట్నం చెల్లించుకోవాల్సి రావొచ్చు. ఇదే మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా కేప్టెన్ రిషభ్ పంత్‌పైనా ఫైన్ పడింది.

# తిలక్ వర్మ షాకింగ్ డెసిషన్ రిటైర్డ్ అవుట్ వెనుక ఎవరి ప్రమేయం



ఐపీఎల్ 2025 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ రెండో విజయాన్ని అందుకుంది. ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచ్‌లల్లో రెండింట్లో గెలిచింది. మొత్తం నాలుగు పాయింట్లను తన ఖాతాలో వేసుకుంది. పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో నిలిచింది. 8వ తేదీన నెక్స్ట్ మ్యాచ్ ఆడబోతోంది. కోల్‌కత నైట్‌రైడర్స్‌ను ఢీ కొట్టనుంది.ఈ సీజన్‌లో ఆడిన తొలి మ్యాచ్‌లో ఢిల్లీ కేపిటల్స్ చేతిలో ఓడింది లక్నో సూపర్ జెయింట్స్. రెండో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై ఘన విజయం సాధించింది. ఆ తరువాత పంజాబ్ కింగ్స్ చేతిలో చతికిలపడింది. ఇప్పుడు తన సొంత గడ్డపై ముంబై ఇండియన్స్‌ను మట్టికరిపించింది.తొలుత బ్యాటింగ్‌కు దిగిన లోకల్ టీమ్ లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లల్లో ఎనిమిది వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. ఓపెనర్ మిఛెల్ మార్ష్ టాప్ స్కోరర్. 60 పరుగులతో అదరగొట్టాడు. మరో ఓపెనర్ ఎయిడెన్ మార్క్‌రమ్- 53, మిడిలార్డర్‌లో ఆయుష్ బదోనీ- 30, డేవిడ్ మిల్లర్ 27 పరుగులు చేయడంతో స్కోర్ 200 దాటింది.

అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్ ఈ స్కోర్‌ను అందుకోలేకపోయింది. అయిదు వికెట్ల నష్టానికి 191 పరుగులే చేయగలిగింది. రోహిత్ శర్మ గైర్హాజర్ అయిన గేమ్ ఇది. ఓపెనర్లు విల్ జాక్స్, రియాన్ రికెల్టన్ విఫలం అయ్యారు. టాప్ ఆర్డర్ బ్యాటర్లు నమన్ ధీర్- 46, సూర్యకుమార్ యాదవ్- 67 మాత్రమే దుమ్ము దులిపారు.డెత్ ఓవర్లల్లో హార్దిక్ పాండ్యా దూకుడుగా ఆడినా అప్పటికే మ్యాచ్ చేజారింది. 16 బంతుల్లో రెండు ఫోర్లు, ఒక భారీ సిక్స్‌తో 28 పరుగులు చేశాడు హార్దిక్ పాండ్యా. నాటౌట్‌గా నిలిచాడు. అతని మెరుపు ఇన్నింగ్.. ఓటమి అంతర్యాన్ని తగ్గించగలిగిందే గానీ.. ఓటమి నుంచి జట్టును కాపాడలేకపోయింది.కాగా- ఈ మ్యాచ్‌లో తిలక్ వర్మ రిటైర్డ్ అవుట్ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. 18.5 ఓవర్లకు జట్టు స్కోర్ 180 పరుగుల వద్ద ఉన్నప్పుడు క్రీజ్‌ను వీడాడీ హైదరాబాదీ. అతను చేసింది.. 23 బంతుల్లో 25 పరుగులు. ఇందులో రెండే ఫోర్లు ఉన్నాయి. అప్పటికి ముంబై ఇండియన్స్ గెలవడానికి 11 బంతుల్లో 24 పరుగులు అవసరం అయ్యాయి.ఆ దశలో రిటైర్డ్ అవుట్ అయ్యాడు. అతని స్థానంలో మిఛెల్ శాంట్నర్ క్రీజ్‌లోకి వచ్చాడు. అయినప్పటికీ- జట్టు ఓటమి కోరల నుంచి తప్పించుకోలేకపోయింది. శాంట్నర్‌కు హిట్టింగ్ అవకాశమే రాలేదు. రెండు బంతులను మాత్రమే ఎదుర్కొన్నాడు. చివరి ఓవర్‌లో హార్దిక్ పాండ్యా స్ట్రైక్‌ను రొటేట్ చేయలేకపోయాడు. సింగిల్స్ తీసి, శాంట్నర్‌కు బ్యాటింగ్ అవకాశం ఇవ్వలేదు.తిలక్ వర్మ రిటైర్డ్ అవుట్ కావడానికి గల కారణాలను హెడ్ కోచ్ మహేల జయవర్ధనె వెల్లడించాడు. సూర్యకుమార్ యాదవ్‌తో తిలక్ వర్మ మంచి భాగస్వామ్యాన్ని అందించాడని, అతను అవుట్ అయిన తరువాత అంచనాలకు తగ్గట్టుగా ఇన్నింగ్ ముందుకు సాగలేదని చెప్పాడు. తిలక్ వర్మ రిథమ్ అందుకుంటాడని ఆశించినప్పటికీ అలా జరగలేదని పేర్కొన్నాడు.భారీగా పరుగులు సాధించాల్సిన డెత్ ఓవర్లల్లో తిలక్ వర్మ క్రీజ్‌లో ఇబ్బంది పడ్డాడని, తడబడ్డాడని వ్యాఖ్యానించాడు. ఆ సమయంలో కొత్త బ్యాటర్ ఎవరైనా క్రీజ్‌లో ఉంటే బాగుంటుందని భావించినట్లు జయవర్ధనె చెప్పాడు. అంతకుమించి- మరే ఉద్దేశం లేదని వివరణ ఇచ్చాడు.

ఓ బ్యాటర్‌ను రిటైర్డ్ అవుట్ చేయడం మంచిది కాదని, అయినప్పటికీ- అప్పటి పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాత్మక నిర్ణయాన్ని తీసుకోవాల్సి వచ్చిందని వివరించాడు. ఇది పూర్తిగా వ్యూహాత్మమేనని, గేమ్‌ను దృష్టిలో పెట్టుకుని ఆ నిర్ణయం తీసుకున్నామని అన్నాడు.

# రూ. 27 కోట్లకు 19 రన్స్ నువ్వయిపోయావ్ రోయ్



ఐపీఎల్ 2025 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ రెండో విజయాన్ని అందుకుంది. ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచ్‌లల్లో రెండింట్లో గెలిచింది. మొత్తం నాలుగు పాయింట్లను తన ఖాతాలో వేసుకుంది. పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో నిలిచింది. 8వ తేదీన నెక్స్ట్ మ్యాచ్ ఆడబోతోంది. కోల్‌కత నైట్‌రైడర్స్‌ను ఢీ కొట్టనుంది.ఈ సీజన్‌లో ఆడిన తొలి మ్యాచ్‌లో ఢిల్లీ కేపిటల్స్ చేతిలో ఓడింది లక్నో సూపర్ జెయింట్స్. రెండో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై ఘన విజయం సాధించింది. ఆ తరువాత పంజాబ్ కింగ్స్ చేతిలో చతికిలపడింది. ఇప్పుడు తన సొంత గడ్డపై ముంబై ఇండియన్స్‌ను మట్టికరిపించింది.తొలుత బ్యాటింగ్‌కు దిగిన లోకల్ టీమ్ లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లల్లో ఎనిమిది వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. ఓపెనర్ మిఛెల్ మార్ష్ టాప్ స్కోరర్. 60 పరుగులతో అదరగొట్టాడు. మరో ఓపెనర్ ఎయిడెన్ మార్క్‌రమ్- 53, మిడిలార్డర్‌లో ఆయుష్ బదోనీ- 30, డేవిడ్ మిల్లర్ 27 పరుగులు చేయడంతో స్కోర్ 200 దాటింది.

అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్ ఈ స్కోర్‌ను అందుకోలేకపోయింది. అయిదు వికెట్ల నష్టానికి 191 పరుగులే చేయగలిగింది. రోహిత్ శర్మ గైర్హాజర్ అయిన గేమ్ ఇది. ఓపెనర్లు విల్ జాక్స్, రియాన్ రికెల్టన్ విఫలం అయ్యారు. టాప్ ఆర్డర్ బ్యాటర్లు నమన్ ధీర్- 46, సూర్యకుమార్ యాదవ్- 67 మాత్రమే దుమ్ము దులిపారు. డెత్ ఓవర్లల్లో హార్దిక్ పాండ్యా దూకుడుగా ఆడినా అప్పటికే మ్యాచ్ చేజారింది.ఈ మ్యాచ్‌లో కూడా విఫలం అయ్యాడు కేప్టెన్ రిషభ్ పంత్. ఎక్కువ సేపు క్రీజ్‌లో నిలవలేకపోయాడు. అయిదే బంతులను ఎదుర్కొన్నాడీ వికెట్ కీపర్ బ్యాటర్. రెండు పరుగులే చేశాడు. గ్లెన్ మ్యాక్స్‌వెల్ బౌలింగ్‌లో యుజ్వేంద్ర చాహల్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అంతకుముందు ఢిల్లీ కేపిటల్స్‌పై డకౌట్. ఆ తరువాత సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో 15 పరుగులకే పరిమితం అయ్యాడు.ఇప్పుడు ముంబై ఇండియన్స్‌పైనా ఘోరంగా విఫలం అయ్యాడు. ఆరు బంతుల్లో రెండు పరుగులే చేసి అవుట్ అయ్యాడు. హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో సబ్‌స్టిట్యూట్ ప్లేయర్ బోష్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో ఓ వరస్ట్ షాట్ ఆడి పెవిలియన్ చేరాడు రిషభ్ పంత్.122 కిలోమీటర్ల వేగంతో దూసుకొచ్చిన ఆఫ్ కట్టర్‌ను అంచనా వేయలేకపోయాడు. బంతి రాకముందే బ్యాట్‌ను అడ్డంగా ఊపాడు. ఎడ్జ్ తీసుకుని అక్కడికక్కడే గాల్లోకి ఎగిరిన ఈ బంతిని మిడాఫ్‌లో అద్భుతంగా అందుకున్నాడు బోష్. ఫుల్ డైవ్ కొట్టాడు. పంత్ రూపంలో 107 పరుగుల వద్ద మూడో వికెట్ కోల్పోయింది లక్నో.

ఇది- అతనిపై విమర్శల దాడికి దారి తీసింది. ట్రోల్స్‌కు తెర తీసింది. ఇంటర్నేషనల్ మ్యాచ్‌లల్లో ఫామ్‌లో ఉన్న రిషభ్ పంత్‌ను కొనుగోలు చేయడానికి 27 కోట్ల రూపాయలు ఇచ్చింది లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంఛైజీ. ఐపీఎల్ 2025 మెగా ఆక్షన్‌లో అందరికంటే ఎక్కువ రేటు పలికింది అతనే. ఇప్పటివరకు ఆ స్థాయిలో మాత్రం అతని ఆటతీరు ఉండట్లేదు.

# ధోనీ రిటైర్ అవుతున్నాడా.. చెపాక్ స్టేడియంకు వచ్చిన ధోనీ తల్లిదండ్రులు




మహేంద్ర సింగ్ ధోనీ ఐపీఎల్ నుంచి కూడా రిటైర్ అవుతున్నాడా? ప్రస్తుతం చెన్నైలో ఢిల్లీతో జరుగుతున్న మ్యాచ్ ధోనీకి చివరిదా? ఈ మ్యాచ్ తన కెరీర్‌లో చివరిదని ధోనీ భావిస్తున్నాడా? కొన్ని ఇండికేషన్స్ చూస్తే అవుననే సమాధానమే వస్తోంది. ఐపీఎల్ ప్రారంభం నుంచి ధోనీ చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తరఫున ఆడుతున్నాడు. మధ్యలో రెండు సీజన్లు మినహాయించి మొత్తం ఐపీఎల్ అంతా చెన్నై తరుపున బరిలోకి దిగాడు. చెన్నై అభిమానులు ధోనీని ఎంతోగానో అభిమానిస్తారుప్రస్తుతం చెన్నైలోని చెపాక్ స్టేడియం ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్ కోసం ధోనీ తల్లిదండ్రులు చెపాక్ స్టేడియంకు వచ్చారు. ఈ నేపథ్యంలో ధోనీకి ఇదే చివరి మ్యాచ్ అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అలాగే చెపాక్ స్టేడియంలోనే తన చివరి ఐపీఎల్ మ్యాచ్ ఆడతానని గతంలోనే ధోనీ ప్రకటించాడు. అలాగే ధోనీ రిటైర్ అయితే అతడిని రీప్లేస్ చేసేందుకు యంగ్ క్రికెటర్ అయిన ఆయుష్ మాత్రేను చెన్నై ప్రత్యేకంగా పిలిపించినట్టు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీతో మ్యాచ్‌నే ధోనికి చివరిదని చాలా మంది భావిస్తున్నారు.తాజా సీజన్‌లో ధోనీ పూర్తి స్థాయిలో ఆడలేకపోతున్నాడు. గత ఏడాది మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న ధోనీ పరిగెత్తడానికి ఇబ్బంది పడుతున్నాడు. కీపింగ్ చేయగలుగుతున్నా బ్యాటర్‌గా పూర్తి స్థాయిలో ప్రదర్శన చేయలేకపోతున్నాడు. 9వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగుతున్నాడు. కేవలం బౌండరీలు కొట్టేందుకే ఆసక్తి చూపుతున్నాడు. కేవలం చెన్నై అభిమానుల కోసమే ధోనీని చెన్నై టీమ్ ఆడిస్తోంది.

# మళ్లీ విఫలమైన పంత్.. లఖ్‌నవూ ఓనర్ సంజీవ్ గోయెంకా రియాక్షన్ చూడండి




లఖ్‌నవూ యజమాని సంజీవ్ గోయెంకా రూ. 27 కోట్లకు పంత్‌ను దక్కించుకుని కెప్టెన్సీ బాధ్యతలు కూడా అతడికే అప్పగించారు. అయితే ఈ ఐపీఎల్‌లో పంత్ ప్రదర్శన నిరాశాపూరితంగా ఉంది. మొదటి మూడు మ్యాచ్‌ల్లోనూ స్వల్ప స్కోర్లకే పరిమితమైన పంత్ తాజాగా ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా స్వల్ప స్కోరుకే పెవిలియన్ బాట పట్టాడు.ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక భారీ ధర పలికిన ఆటగాడు రిషభ్ పంత్ లఖ్‌నవూ యజమాని సంజీవ్ గోయెంకా రూ. 27 కోట్లకు పంత్‌ను దక్కించుకుని కెప్టెన్సీ బాధ్యతలు కూడా అతడికే అప్పగించారు. అయితే ఈ ఐపీఎల్ పంత్ ప్రదర్శన నిరాశాపూరితంగా ఉంది. మొదటి మూడు మ్యాచ్‌ల్లోనూ స్వల్ప స్కోర్లకే పరిమితమైన పంత్ తాజాగా ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా స్వల్ప స్కోరుకే పెవిలియన్ బాట పట్టాడు. పరుగులు చేయాలనే ఒత్తిడి పంత్‌పై చాలా ఎక్కువగా ఉంది.ఓపెనర్లు ఇచ్చిన అద్భుతమైన ఆరంభం తర్వాత క్రీజులోకి వచ్చిన పంత్ రెండు పరుగులే చేసి హార్దిక్ వేసిన పదో ఓవర్ నాలుగో బంతికి క్యాచ్ అవుట్ అయ్యాడు. పంత్ అవుట్ అవగానే స్టేడియంలో ఉన్న లఖ్‌నవూ ఓనర్ సంజీవ్ గోయెంకా చాలా నిరాశగా ఫేస్ పెట్టారు. ఆయన రియాక్షన్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. పంత్‌కు మళ్లీ క్లాస్ తప్పదంటూ సోషల్ మీడియా జనాలు కామెంట్లు చేస్తున్నారు. అయితే ఈ మ్యాచ్‌లో లఖ్‌నవూ టీమ్ గెలవడం పంత్‌కు కాస్త ఊరట కలిగించే అంశం.ఈ మ్యాచ్‌లో లఖ్‌నవూ ఓపెనర్లు మార్క్రమ్, మిచెల్ మార్ష్ అర్ధశతకాలు సాధించారు. మిడిలార్డర్ విఫలమైనా చివర్లో డేవిడ్ మిల్లర్ బౌండరీలతో విరుచుకుపడడంతో లఖ్‌నవూ 203 పరుగులు చేయగలిగింది. అయితే ఛేజింగ్‌కు దిగిన ముంబై సూర్యకుమార్ (67), నమన్ ధీర్ (46) రాణించినప్పటికీ మిగిలన వారు విఫలం కావడంతో ఈ భారీ ఛేదనలో వెనుకబడింది. ఫలితంగా 12 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.

# తీరు మార్చుకోని దిగ్వేష్.. బీసీసీఐ భారీ జరిమానా.. పంత్‌కు కూడా ఫైన్




శుక్రవారం లఖ్‌నవూలోని అటల్ బిహారీ వాజ్‌పేయి ఏకనా స్టేడియంలో ముంబై ఇండియన్స్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌ను పంత్ సారథ్యంలో లఖ్‌నవూ చిత్తు చేసింది. ఆ జట్టు కెప్టెన్ రిషభ్ పంత్, ఆటగాడు దిగ్వేష్ సింగ్‌లకు బీసీసీఐ భారీ జరిమానా విధించింది.శుక్రవారం ముంబై ఇండియన్స్ జరిగిన మ్యాచ్‌లో విజయం సాధించిన లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌కు ఊహించని షాక్ తగిలింది. ఆ జట్టు కెప్టెన్ రిషభ్ పంత్ ఆటగాడు దిగ్వేష్ సింగ్‌లకుబీసీసీఐ భారీ జరిమానా విధించింది. శుక్రవారం లఖ్‌నవూలోని అటల్ బిహారీ వాజ్‌పేయి ఏకనా స్టేడియంలో ముంబై ఇండియన్స్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌ను పంత్ సారథ్యంలో లఖ్‌నవూ చిత్తు చేసింది.ఈ మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా పంత్ జరిమానాను ఎదుర్కొన్నట్టు బీసీసీఐ వెల్లడించింది. ఆర్టికల్ 2.22 ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం పంత్‌కు బీసీసీఐ రూ.12 లక్షల జరిమానా విధించింది. ఈ సీజన్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా ఫైన్ ఎదుర్కొన్న మూడో ఆటగాడు పంత్. పంత్ కంటే ముందు ఈ సీజన్‌లో ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్యా, రాజస్తాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ కూడా జరిమానాలను ఎదుర్కొన్నారు. మరోసారి పంత్ ఇదే తప్పిదం చేస్తే ఒక మ్యాచ్ నిషేధాన్ని ఎదుర్కొనే ప్రమాదం ఉంది.

ఇక, తన తీరు మార్చుకోని లఖ్‌నవూ బౌలర్ దిగ్వేష్ సింగ్‌పై బీసీసీఐ కొరడా ఝుళిపించింది. ఈ మ్యాచ్‌లో నమన్ ధీర్‌ను అవుట్ చేసిన తర్వాత దిగ్వేష్ సంతకం పెడుతున్నట్టుగా సెలబ్రేట్ చేసుకున్నాడు. ఈ తీరుపై మ్యాచ్ రిఫరీ ఫిర్యాదు మేరకు ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ నిర్ణయం తీసుకుంది. ఆర్టికల్ 2.5 కోడ్ ఆఫ్ కండక్ట్ లెవల్ 1 ప్రకారం దిగ్వేష్ మ్యాచ్ ఫీజ్‌లో 50 శాతం జరిమానా విధించింది. ఇంతకు ముందు పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా దిగ్వేష్ ఇలాగే వ్యవహరించాడు. అప్పుడు బీసీసీఐ అతడి మ్యాచ్ ఫీజ్‌లో 25 శాతం జరిమానా విధించింది. అయినా తీరు మార్చుకోకపోవడంతో తాజాగా 50 శాతం జరిమానా విధించింది.

# బ్రిటిష్ అమ్మాయితో యువ క్రికెటర్ సంసారం.. ఆ ఫోటో అర్థం అదేనా

ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ ఆటగాడు యశస్వి జైశ్వాల్ తన ఇన్‌స్టాగ్రామ్ పోస్టు ద్వారా మరోసారి వార్తల్లో నిలిచాడు. ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చంతా జైశ్వాల్ ఫోటోపైనే. ఇంగ్లాండ్ దేశస్తురాలు మాడ్డీ హామిల్టన్‌తో కలిసి దిగిన సెల్ఫీని జైశ్వాల్ తన ఇన్‌స్టా అకౌంట్‌లో పోస్టు చేశాడు. ఈ పోస్టు చేయగానే హామిల్టన్‌తో జైశ్వాల్ డేటింగ్ పుకార్లకు మరింత బలం చేకూర్చినట్లైంది. జైశ్వాల్ మాడ్డీ హామిల్టన్‌తో పాటు ఆమె సోదరుడు హెన్రీ హామిల్టన్‌తో కలిసి ఉన్న ఫోటోను పోస్టు చేశాడు. ఈ ఫోటోలో ముగ్గురూ ఆనందంగా ఉన్న దృశ్యం కనిపిస్తోంది. ఈ ఫోటోకు స్పెషల్ మూమెంట్స్ అంటూ క్యాప్షన్ ఇవ్వడంతో ఈ ఫోటో క్షణాల్లో వైరల్‌గా మారింది. ఈ ఫోటోలో మాడ్డీ తన సోదరుడితో కలిసి సాధారణ దుస్తుల్లో ఉండగా జైశ్వాల్




క్రికెట్ జెర్సీలో కనిపించాడు. ఈ ఫోటో ప్రస్తుతం ఐపీఎల్ సీజన్‌లో తీసిన ఫోటోగా ఉంది. ఈ ఫోటోతో యశస్వి జైశ్వాల్ మాడ్డీతో డేటింగ్‌లో ఉన్నారంటూ విస్తృత ప్రచారం జరుగుతోంది. బ్రిటిష్ జాతీయురాలైన మాడ్డీ గురించి పూర్తి వివరాలు అందు బాటులో లేకపోయినప్పటికీ ఆమె ఒక స్టూడెంట్‌గా తెలుస్తోంది. గత కొంతకాలంగా యశస్వి జైశ్వాల్ మ్యాచ్‌లు ఆడే క్రీడా మైదానాల్లో ఆమె కనిపిస్తోంది. 2024లో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరిస్‌లో ఆమె భారత జెర్సీ ధరించి జైశ్వాల్‌ను సపోర్ట్ చేస్తున్నట్లు కనిపించింది. అప్పటినుంచి వీరి మధ్య ఏదో సంబంధం ఉందంటూ పుకార్లు సోషల్ మీడియాలో వ్యాపించాయి. వీటిపై అధికారికంగా ఎవరూ స్పందించపోయినప్పటికీ తాజా ఫోటోతో ఈ పుకార్లు నిజమేనన్న అనుమానాన్ని కలిగిస్తున్నాయి. యశస్వి జైశ్వాల్, మాడ్డీ డేటింగ్‌లో ఉన్నారనే విషయాన్ని అఫీషియల్‌గా ధృవీకరించలేదు. కానీ సోషల్ మీడియా పోస్టులు వీరి మధ్య ఏదో బంధం ఉందనే అనుమానాలకు ఆజ్యం పోసింది. అలాగే మాడ్డీ సోదరుడు హెన్రీ తన సోషల్ మీడియా ఖాతాల్లో యశస్వి జైశ్వాల్‌తో కలిసి ఉన్న ఫన్నీ వీడియోలను పోస్టు చేయడం ద్వారా వీరి మధ్య సన్నిహిత సంబంధాన్ని తెలియజేస్తోంది. తాజాగా ఇన్‌స్టాలో పోస్టు చేసిన ఫోటోతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారా అనే అనుమానాలు మరింత బలపడ్డాయి.ఇటీవల మ్యాచ్‌లలోఐపీఎల్ 18వ సీజన్‌లో రాజస్థన్ తరపున ఆడుతున్న యశస్వి జైశ్వాల్ ఈ సీజన్‌లో ఫామ్‌లో కనిపించలేదు. మూడు మ్యాచుల్లో అతడి స్కోర్ 15, 7, 22 గా ఉన్నాయి. ఈ క్రమంలో ఈ ఫోటో బయటకు రావడంపై అతడి ఫ్యాన్స్‌తో పాటు నెటిజన్లు వివిధ రకాలుగా స్పందిస్తున్నారు. ఈ ఫోటోను చూసి జైశ్వాల్ వ్యక్తిగత జీవితంలో సంతోషకరమైన క్షణమని భావిస్తుండగా కొందరు మాత్రం ఇలాంటి సంఘటనలు అతడి ఫామ్‌పై ప్రభావం చూపిస్తుందేమోననే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# 'కళా'కృష్ణ బంధం



అరవై ఏళ్ళకు పై మాటే! ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వంలో 'తేనె మనసులు' రూపొందుతున్న సమయమది. ఆ సినిమాతోనే కృష్ణ రామ్మోహన్ హీరోలుగా పరిచయం అయ్యారు. సంధ్యారాణి, సుకన్య నాయికలుగా తెరపై తొలిసారి తళుక్కుమన్నారు. ఆ చిత్రానికి కళాతపస్విగా పేరొందిన కె.విశ్వనాథ్ కూడా కథాచర్చల్లో పాల్గొన్నారు. ఆదుర్తి అంతకు ముందు తెరకెక్కించిన 'చదువుకున్న అమ్మాయిలు, మూగమనసులు' వంటి చిత్రాలకు విశ్వనాథ్ అసోసియేట్ గా పనిచేశారు. అందువల్ల కొత్తవారితో ఆదుర్తి రూపొందిస్తోన్న 'తేనెమనసులు' షూటింగ్ సమయంలోనూ విశ్వనాథ్ పాల్గొంటూ ఉండేవారు. అలా మెరీనా బీచ్ లో ఓ రోజు 'తేనె మనసులు'లోని తమ ఫోటో ఆల్బమ్ ను తిలకిస్తున్న కృష్ణ, సుకన్య వెనకాల నుంచుని విశ్వనాథ్ సైతం వారి ఫోటోలనూ చూస్తున్న దృశ్యమిది.తరువాతి రోజుల్లో కె.విశ్వనాథ్ తన రెండో చిత్రం 'ప్రైవేట్ మాస్టారు' లో ఆదుర్తి పరిచయం చేసిన కృష్ణ, రామ్మోహన్ కు ప్రధాన పాత్రలు ఇచ్చారు. విశేషమేంటంటే 'ప్రైవేటు మాష్టారు'లో కథానాయకుడు రామ్మోహన్ కాగా, ప్రతినాయకుని పాత్రలో కృష్ణ కనిపించారు. కృష్ణ కెరీర్ లో అలా నెగటివ్ షేడ్స్ ఉన్న రోల్ లో కనిపించడం అదే మొదటిసారి. ఆ పై 'ఉండమ్మా బొట్టు పెడతా'లో నటింప చేశారు .

# పృథ్వీరాజ్ కూ ఐటీ నోటీసులు

ప్రముఖ నటుడు, దర్శక నిర్మాత పృథ్వీరాజ్ సుకుమార్ కొచ్చి లోని ఐటీ అధికారులు నోటీసులు జారీ చేసినట్టు సమాచారం. పృథ్వీరాజ్ సుకుమారన్ తెరకెక్కించిన 'ఎంపురాన్' మూవీ మార్చి 27న విడుదల కాగా... ఆ తర్వాత రెండు రోజులకే ఐటీ అధికారులు ఈ నోటీసులు జారీ చేసినట్టు తెలుస్తోంది. అయితే... 'ఎంపురాన్' సినిమాలో గుజరాత్ అల్లర్లలను హైలైట్ చేయడం వల్లే ఇలా జరిగిందని కొందరు వాదిస్తుండగా, ఇది రెగ్యులర్ గా ఐటీ అధికారులు వృత్తిలో భాగంగా చేసే పనే అని మరికొందరు అంటున్నారు. పృథ్వీరాజ్ సుకుమార్ కేవలం నటుడు మాత్రమే కాదు. 'లూసిఫర్, బ్రో డాడీ, ఎల్ 2: ఎంపురాన్' సినిమాలకు ఆయన దర్శకత్వం వహించారు. అలానే కొన్ని సినిమాలకు సహ



నిర్మాతగా వ్యవహరించారు. 2022లో పృథ్వీరాజ్ నటించిన "జన గణ మణ గోల్డ్ కడువ చిత్రాలు విడుదలై మంచి విజయాలను సాధించాయి. వాటి ద్వారా అందుకున్న పారితోషికం తాలుకూ లెక్కలను కూడా ఐడీ శాఖ అధి కారులు అడిగినట్టు తెలుస్తోంది. గత కొంత కాలంగా ఐటీ అధికారులు మలయాళ చిత్ర నిర్మాతలపై కన్నేసి ఉంచారు. అక్కడి పలువురు నిర్మాతలు పన్నులు ఎగ్గొట్టిన కారణంగా వారిపై చర్యలకు సిద్ధపడుతున్నారు. తాజాగా 'ఎంపురాన్' నిర్మాత గోకులం గోపాలన్ ఆఫీస్ లనూ ఈడీ అధికారులు సోదాలు చేశారు. అందులో భాగంగానే పృథ్వీరాజ్ సుకుమారన్ దగ్గరకూ వారు వెళ్ళినట్టు తెలుస్తోంది.

తాజాగా ఐటీ అధికారులు పృథ్వీరాజ్ సుకుమార్ కు జారీ చేసిన నోటీసులకు ఏప్రిల్ 29లోగా వివరణ ఇవ్వమన్నారట.

# ఎస్.పి.చరణ్ రీ ఎంట్రీ సినిమా ఎలా ఉందంటే


ప్రముఖ సింగర్ ఎస్.పి.చరణ్ చాలా గ్యాప్ తర్వాత రీ-ఎంట్రీ ఇచ్చిన చిత్రం 'ఎల్.వై.ఎఫ్'. (లవ్ యువర్ ఫాదర్). శ్రీ హర్ష హీరోగా పరిచయం అయ్యాడు. తండ్రీకొడుకుల మధ్య అనుబంధం నేపథ్యంలో సాగే కథ ఇది. పవన్ కేతరాజు దర్శకత్వం వహించారు. మనీషా ఫిల్మ్స్ కిశోర్ రాఠీ. ఏ సామ్రాజ్యం, ఏ. చేతన్‌రెడ్డి, మహేశ్ రాఠీ నిర్మాతలు. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం ఎలా ఉందో చూద్దాం. కిషోర్ (ఎస్.పి.చరణ్) ఓ సూపర్ మార్కెట్ నడుపుతూ తన కొడుకు సిద్ధు(శ్రీ హర్ష)ని ఎంతో ప్రేమగా పెంచుకుంటుంటాడు. ఇద్దరూ తండ్రీ కొడుకుల్లా కాకుండా మంచి స్నేహితుల్లా ఉంటారు. పతి మనిషి జీవితంలో పుట్టుక తర్వాత అంత్యంత కీలకమైనది చావు. ఆ చావుకి గౌరవం ఇవ్వాలి అనేది బాధ్యతగా భావించే వ్యక్తి కిషోర్. అనాథ శవాలకు అన్నీ తానై దహన సంస్కారాలు చేస్తుంటాడు. తన కాలేజీలో చదువుకునే స్వీటీ(కషిక కపూర్)ని ప్రేమిస్తాడు సిద్ధు. అయితే కొన్ని ఊహించని ఘటన కారణంగా కిషోర్, సిద్ధు ఓ కేసులో ఇరుక్కుంటారు. దీంతో వారు గోవాకు పారిపోతారు. ఇంతకీ వారు ఎలాంటి కేసులో ఇరుక్కున్నారు? వారిని టార్గెట్ చేసింది ఎవరు..? కిషోర్‌కి సంబంధించి సిద్ధుకి ఎలాంటి షాకింగ్ విషయాలు తెలిశాయి అన్నది కథ.తండ్రీ కొడుకుల మధ్య అనుబంధం, స్నేహం ఇతివృత్తంగా సాగే కథ ఇది. సాఫీగా సాగుతున్న జీవితంలో ఒక్కసారిగా ఎలాంటి కుదుపు ఎదురైంది, దాని నుంచి ఆ తండ్రీ కొడుకులు బయట పడ్డారా లేదా అన్నది మరో ఆసక్తికర అంశం. తండ్రీ కొడుకుల నేపథ్యంలో కథ మొదలు పెట్టిన తీరు ఆసక్తికరంగా సాగింది. కథ మంచి ఫ్లోలో నడుస్తుంది అనగా ఒక్కసారిగా ట్రాక్ తప్పింది. మళ్లీ కథ కనెక్ట్ కావడానికి ఇంటర్వెల్‌కు చేరుకోవలసి వచ్చింది. సెకండాఫ్ ఇరికించిన కామెడీతో మళ్లీ గాడి తప్పింది. ఆ కామెడీ లేకుండా తండ్రీ కొడుకుల మధ్య భావోద్వేగాలతోనే



కాస్త పెంచి కథను నడిపించి ఉంటే ప్రేక్షకులు కథ నుంచి డ్రైవర్ట్ కావడానికి అవకాశం ఉంటేది కాదు. తండ్రీకొడుకుల మధ్య ఎమోషన్‌ను మనసుకు హత్తుకునేలా తెరకెక్కించాడు. అయితే కథలో విలన్ క్యారెక్టర్‌ను ఇరికించిన విధానం ఏమాత్రం సూట్ కాలేదు. కీలక సన్నివేశాల్లో సహజత్వం లోపించింది. ప్రవీణ్, భద్రం, షకలక శంకర్ కాంబినేషన్ కామెడీ సీన్స్ ఒక సెక్షన్ ఆఫ్ ఆడియన్స్‌ను మాత్రమే ఆకట్టుకునే అవకాశం ఉంది. హీరోయిన్, కామెడీ, స్క్రీన్ ప్లే సినిమాకు మైనస్‌గా నిలిచాయి.తండ్రిగా ఎస్పీ చరణ్ నటన బావుంది. రెగ్యులర్ ఆర్టిస్ట్స్ చేసినట్టు కాకుండా కొత్తగా ట్రై చేశారు. హీరోగా ఫస్ట్ సినిమాకు శ్రీహర్ష డీసెంట్ పెర్ఫార్మన్స్ ఇచ్చారు. డ్యాన్స్ బాగా చేశారు ఛత్రపతి శేఖర్ నటన ఓకే. అతడు పోషించిన అఘోరా పాత్ర, వాయిస్ మాడ్యులేషన్‌తో, స్క్రీన్ ప్రెజన్స్‌తో ఆకట్టుకున్నారు. కషికా కపూర్ సినిమాకు మైనస్. నవాబ్ షా విలన్ అలరించే ప్రయత్నించాడు. కానీ అతని పాత్రకు రాసిన డైలాగ్స్ మైనస్‌గా మారాయి. మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం 'లవ్ యువర్ ఫాదర్'కు బలం. శివుని నేపథ్యంలో ఆయన చేసిన పాట, శివ భక్తుల సన్నివేశాలకు ఇచ్చిన నేపథ్య సంగీతం గూస్ బంప్స్ ఇస్తాయి.

# బర్త్ డే జోష్ లో నేషనల్ క్రష్

నేషనల్ క్రష్ రశ్మిక మందణ్ణకు సెకండ్ హ్యాట్రిక్ కు శ్రీకారంగా మారుతుందని భావించిన 'సికందర్' మూవీ నిరాశకు గురిచేసింది. అయితే... ఆ పరాజయానికి మనసులో చోటు దక్కనివ్వకుండా రశ్మిక ఏప్రిల్ 5న తన బర్త్ డే ను గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకుంటోంది. 'యానిమల్, పుష్ప-2, ఛావా' చిత్రాలు జాతీయ స్థాయిలో ఆమెకు తెచ్చిపెట్టిన పేరుకు 'సికందర్' పరాజయం ఓ దిష్టిచుక్కలా మారిపోయిందని అనుకోవచ్చు. ఇదిలా ఉంటే... 29వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన రశ్మిక బర్త్ డేను ఓమన్ లోని సలాలా ప్రాంతంలో జరుపు కుంటోంది. ఒక రోజు ముందే అక్కడి రెస్టారెంట్స్ లో విందు ఆరగిస్తూ... ఆ ఫోటోస్ ను ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేసింది. స్విమ్మింగ్ పూల్ పక్కనే బ్లాక్ అవుట్ ఫిట్ తో స్టైలిష్ గా కనిపిస్తూ, తాను ఇలా ఇష్టం వచ్చినట్టు తినడం ట్రైనర్స్ కు కోపం తెప్పిస్తుందంటూ ప్రకటించింది. మొన్నటి వరకూ కాలి గాయంతో చాలా ఇబ్బంది పడిన రశ్మిక మందణ్ణ ఇప్పుడు ఇలా హాయిగా బర్త్ డే ను సెలబ్రేట్ చేసుకోవడంతో అభిమానులు ఆనందిస్తున్నారు.ఇదిలా ఉంటే... రశ్మిక మందణ్ణ బర్త్ డే సందర్భంగా పలు నిర్మాణ సంస్థలు ఆమెకు సోషల్ మీడియా వేదికగా బర్త్ డే విషెస్ తెలిపాయి. ఇక రశ్మిక నటిస్తున్న 'ది గర్ల్ ఫ్రెండ్' మూవీ నుండి మేకర్స్ 'రేయి లోలోతుల సితార' అనే టీజర్ సాంగ్ ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ ఇప్పటి వరకూ వచ్చిన వాటికి పూర్తి భిన్నంగా ఉంది. రశ్మిక వారియర్ లుక్ లో గన్, కత్తి పట్టుకుని పవర్ ఫుల్ గా కనిపిస్తోంది. ఈ చిత్రానికి హేషమ్ అబ్దుల్ వాహబ్ సంగీతం అందిస్తున్నారు. దీనిని రాకేందు మౌళి రాశారు.



# జూనియర్ ఎన్టీఆర్‌కి ఏమైంది?... ఇలా మారిపోయాడు



యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం వార్ 2 చేస్తున్నారు. ఈ చిత్రం ఆగస్టు 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతోంది. ఇందులో హృతిక్ రోషన్ కూడా మరో హీరోగా నటిస్తున్నారు. యాక్షన్, స్పై అడ్వెంచర్ గా రానున్న ఈ చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. దీని తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో డ్రాగన్ సినిమా చేయనున్నాడు. ఈ సినిమా తర్వాత నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో ఓ సినిమా ఉంటుంది. ఆ తర్వాత దేవర2 ఉండే అవకాశం ఉంది. తాజాగా మ్యాడ్2 చిత్రం విజయోత్సవ వేడుక జరిగింది. దీనికి ఎన్టీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.లుక్ మొత్తం మారిపోయిందివేడుకకు హాజరైన ఎన్టీఆర్ ను చూసి అందరూ ఆశ్చర్యపోయారు. చాలా సన్నబడ్డాడు. ఇంతకుముందు మంచి దేహ దారుఢ్యంతో, కండలు తిరిగిన శరీరంతో మనిషి చాలా దృఢంగా ఉండేవాడు. మరీ సన్నగా కాకుండా, మరీ లావుగా కాకుండా మీడియంగా ఉండేవాడు. ఆ రూపం అందరికీ నచ్చింది. అయితే అకస్మాత్తుగా ఇంత సన్నబడిపోవడంతో ఎవరికీ నచ్చడంలేదు. అప్పుడే అందంగా ఉండేవారని, ఇప్పుడు హీరో లుక్ లేదంటున్నాయి. అయితే మరికొందరు మాత్రం ప్రశాంత్ నీల్ సినిమా కోసం ఇలా మారిపోయాడని, అప్పటికన్నా ఇప్పుడే బాగున్నాడని మరికొందరు అంటున్నారు.

ప్రశాంత్ నీల్ సినిమా స్క్రిప్ట్ ప్రకారం అలా మారిపోయాడా? లేదంటే తనంతట తాను అలా సన్నబడ్డాడా? అనే విషయం మాత్రం తెలియదు. మ్యాడ్ 2 ఫంక్షన్ లో తారక్ మాట్లాడుతూ అభిమానులు కాలర్ ఎగరేసుకునేలా దేవర2 చిత్రం ఉంటుందని, ఆ విషయంలో తనది హామీ అన్నారు. సూర్యదేవర నాగవంశీ మీకు త్వరలోనే ఓ వార్త చెబుతాడని, తనతో సినిమా తీస్తున్నాడని, అతను ఆ వివరాలు చెప్పిన తర్వాతే తాను స్పందిస్తానన్నారు. బహుశా దిలీప్ కుమార్ దర్శకత్వంలో తారక్ నటించబోయే సినిమాకు నాగవంశీ నిర్మాతగా వ్యవహరిస్తున్నాడేమోనని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు.

# కేతిక విజయకేతనం ఎగరేసేది ఎప్పుడు



హీరోయిన్లలో రెండు రకాల వాళ్ళుంటారు. కెరీర్ ప్రారంభంలో విపరీతంగా ఎక్స్ పోజింగ్ చేసేసి... ఆ తర్వాత మంచి పాత్రలు రాగానే ఎక్స్ పోజింగ్ కు నై అంటారు. అక్కడ నుండి హీరోయిన్ ఓరియెంటెడ్ మూవీస్ మీదుగా నిదానంగా స్టార్ డమ్ పెంచుకుంటారు. మరికొందరు హీరోయిన్లు కెరీర్ ప్రారంభంలో మడికట్టుకున్నట్టుగా ప్రవర్తిస్తారు. అందాల విందుకు ససేమిరా అంటారు. అందుకు తగ్గ పాత్రలనే చేస్తుంటారు. అయితే... కెరీర్ నాలుగైదేళ్ళు సాగిన తర్వాత అవకాశాలు తగ్గిపోతుంటే... నిదానంగా అందాల ప్రదర్శనకు, అంగాగ ప్రదర్శనకు సిద్ధపడతారు. అక్కడ నుండి కొంతకాలం పాటు ఎలాగో కెరీర్ నెట్టుకెళ్తారు.అందాల భామ కేతిక శర్మ మొదటి కోవకు చెందిన హీరోయిన్. పూరి జగన్నాథ్ ఛార్మి నిర్మించిన 'రొమాంటిక్' మూవీతో పూరి కొడుకు ఆకాశ్ సరసన కేతిక హీరోయిన్ గా చేసింది. తెలుగులో ఆమెకు అదే మొదటి సినిమా. అయితే... డెబ్యూ మూవీనే కేతికా శర్మకు ఘోర పరాజయాన్ని కట్టబెట్టింది. దాంతో ఇక అమ్మడు తట్టాబుట్టా సర్దేసుకోవాల్సిందేనని అంతా అనుకున్నారు. కానీ ఊహించని విధంగా నాగశౌర్య 'లక్ష్య'లో చోటు దక్కించుకుంది. ఈ సినిమా కూడా ఫ్లాప్ అయ్యింది. ఆ తర్వాత కూడా అమ్మడికి వైష్ణవ్ తేజ్ సరసన 'రంగరంగ వైభవంగా' సినిమాలో చోటు దక్కింది. ఈ మూవీతో అయినా కేతిక హిట్ ట్రాక్ లోకి వస్తుందని అనుకున్నారు. కానీ ఇదీ పరాజయం బాటే పట్టింది. దాంతో అమ్మడు ఫ్లాప్స్ లో హ్యాట్రిక్ కొట్టింది. ఈ మూడు సినిమాలు ఒక ఎత్తు కాగా... కేతిక శర్మ నటించిన 'బ్రో' మూవీ మరో ఎత్తు. తమ్ముడు వైష్ణవ్ తేజ్ సరసన 'రంగరంగ వైభవంగా'లో నటించిన కేతిక ఆ తర్వాత 'బ్రో' మూవీలో అతని అన్న సాయి దుర్గా తేజ్ పక్కన చోటు దక్కించుకుంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'బ్రో' సినిమాతో మాస్ లోకి తారాజువ్వలా దూసుకుపోగలనని కేతిక ఆశపడింది. కానీ సముతిరఖని తెరకెక్కించిన 'బ్రో' మూవీ మాస్ ఆడియెన్స్ నే కాదు... క్లాస్ ఆడియెన్స్ ను కూడా మెప్పించలేకపోయింది.ఇలాంటి పరిస్థితుల్లో రూట్ మార్చి ఈ మధ్య 'రాబిన్ హుడ్' లో ఐటమ్ సాంగ్ లో నర్తించింది కేతికా శర్మ. 'అది దా సర్ ప్రైజు' అంటూ కేతిక శర్మతో శేఖర్ మాస్టర్ వేయించిన హుక్ స్టెప్ కు సెన్సార్ వాళ్ళు ససేమిరా అన్నారు. కేవలం యూట్యూబ్స్ కే ఆ స్టెప్పు పరిమితమైంది. పాటతో కేతిక కుర్రకారును మెప్పించినా... సినిమా మాత్రం బాక్సాఫీస్ బరిలో ఢమాలంది. అలా తెలుగులో ఇంతవరకూ వచ్చిన ఐదు సినిమాల్లో ఒక్కటీ హిట్ కాలేదు. ఈ నేపథ్యంలో కేతిక శర్మ తన ఆశలన్నీ శ్రీవిష్ణు తో చేయబోతున్న 'హ్యాష్ ట్యాగ్ సింగిల్' మూవీపైనే పెట్టుకుంది.

# జక్కన్న స్కూలుకు సమ్మర్ హాలిడేస్..ఫారిన్ టూర్‌కు సూపర్‌స్టార్



సూపర్ స్టార్ మహేష్ బాబుకి విదేశీ ప్రయాణాలంటే ఎంత ఇష్టమో అందరికీ తెలిసిందే. 'గుంటూరు కారం' సినిమా షూటింగ్ సమయంలో కూడా షూటింగ్ షెడ్యూల్స్ మధ్య దొరికిన చిన్న గ్యాప్ లో కూడా అమెరికా, యూరప్, దుబాయ్ లాంటి ఎన్నో దేశాలు చుట్టేశారు. కాస్త టైమ్ దొరికితే చాలు తుర్రు మని విదేశాలకు మహేష్ బాబు ఎగిరిపోతారు. అయితే ఒక్కడే కాదండోయ్.. మొత్తం ఫ్యామిలీతో ఈ మిల్క్ మ్యాన్ విదేశీ టూర్లకు వెళుతుంటాడు. అక్కడ కుటుంబంతో వెకేషన్‌ను స్పెండ్ చేసి తిరిగి షూటింగులకు హాజరవుతారు.

జక్కన్న స్కూల్లో డిసిప్లిన్‌కథ ఇంతవరకు బాగానే ఉంది. అయితే మహేష్ బాబు రాజమౌళి కాంబోలో ఓ చిత్రం రానున్న సంగతి తెలిసిందే. జక్కన్నతో సినిమా అంటే మామూలుగా ఉండదు. ఆయన స్కూల్లో చేరాలంటే డిసిప్లిన్ లేదా క్రమశిక్షణ తప్పనిసరి. ఎంత స్టార్‌డమ్ ఉన్న హీరో అయినా సరే.. జక్కన్న డిసిప్లిన్‌కు తలొగ్గాల్సిందే. ఇక జక్కన్న మెగాఫోన్ పట్టిన తర్వాత నటీనటులు సరైన కారణం లేకుండా షూటింగ్ డుమ్మా కొట్టడమంటే అది తీవ్రమైన నేరంగా పరిగణిస్తారు.తరచూ ఇలా విదేశాలకు వెళ్లడం వల్ల రాజమౌళితో చేయబోయే భారీ చిత్రం పై మహేష్ బాబు దృష్టి పెట్టగలడా అని అభిమానులు, సినీ విశ్లేషకులు సందేహాలు వ్యక్తం చేశారు. ఎందుకంటే, రాజమౌళి పని విషయంలో చాలా కఠినంగా ఉంటారని, నటుల నుండి పూర్తి అంకితభావం కోరుకుంటారని అందరికీ తెలుసు.ఇక మహేష్ బాబు గురించి పూర్తిగా తెలిసిన రాజమౌళి... ఈ సూపర్ స్టార్ షూటింగ్ మధ్యలో విదేశాలకు వెళ్లకుండా కట్టడి చేయాలని చూశాడు.మహేష్ బాబు పాస్‌పోర్టును లాగేసుకున్న రాజమౌళిఈ సందేహాలను సరదాగా పక్కకు పెట్టేస్తూ, షూటింగ్ ప్రారంభంలో రాజమౌళి ఒక వీడియో పోస్ట్ చేశారు.అందులో,షూటింగ్ గ్యాప్ లో మహేష్ బాబు ఎక్కడికీ వెళ్లకుండా ఉండటానికి ఆయన పాస్‌పోర్ట్ తీసుకున్నట్లు సరదాగా చూపించారు.జస్ట్ పైకలా సరదాగా చూపించినప్పటికీ.. లోలోపల మాత్రం జక్కన్న చాలా సీరియస్‌గానే ఈ విషయాన్ని తీసుకున్నట్లు ఫిలింనగర్ టాక్.

# సంధ్య థియేటర్ ఘటనతో పేరు మార్చుకుంటున్న అల్లు అర్జున్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన పేరు మార్చుకుంటున్నారు. దీనికి కారణం.. పుష్ప2 సినిమా విడుదల సమయంలో ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య థియేటర్ దుర్ఘటన. ఎవరు ఔనన్నా.. ఎవరు కాద న్నా.. ప్రతి మనిషికి కచ్చితంగా కొన్ని సెంటిమెంట్స్ ఉంటారు. అందరూ వాటిని జీవితకాలం అనుసరిస్తుంటారు. కొంతమందికి మధ్యలో సెంటిమెంట్స్ వస్తాయి. ఏవైనా అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు, పండితుల సలహాలు, సూచనల మేరకు కొన్ని కొన్ని మార్పు చేర్పులు తమ జీవితంలో చేసుకుంటుంటారు. అలాగే అల్లు అర్జున్ కూడా చేసుకోబోతున్నారు. తాజాగా ఆయన తన పేరును మార్చుకోబోతున్నాడు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861